TELTEL/2021/81079


తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక

శుక్రవారం మే 3,2024

# 8న రాష్ట్రానికి మోదీ



2




# తెలంగాణకు కాంగ్రెస్ ప్రత్యేక మ్యానిఫెస్టో

## నేడు విడుదల చేయనున్న సీఎం రేవంత్



**అక్షరవిజేత, తెలంగాణస్టేట్ బ్యూరో**

లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో జాతీయ కాంగ్రెస్ పార్టీ తెలంగాణకు ప్రత్యేక మ్యానిఫెస్టో విడుదల చేయనుంది. శుక్రవారం ఉదయం 11 గంటలకు ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దీన్ని ఆవిష్కరిస్తారు. గాంధీభవన్‌లో జరిగే ఈ కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ముఖ్య నాయకులు హాజరవుతారు. కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వస్తే.. రాష్ట్రానికి ఏం చేస్తుందనే విషయాలను ఈ మ్యానిఫెస్టో ద్వారా వివరించనున్నారు. ఇప్పటికే జాతీయస్థాయిలో 'న్యాయ్ పత్ర' పేరుతో కాంగ్రెస్ మ్యానిఫెస్టో విడుదల చేసిన సంగతి తెలిసిందే. పార్టీ వర్గాల సమాచారం మేరకు.. రాష్ట్ర పునర్విభజన హామీలైన రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు పరిశ్రమ ఏర్పాటుతో పాటు పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతలకు జాతీయ హోదా, కనీసం ఒక్క ఐఐఎం, ఐఐటీ, ఎన్ఐడీ విద్యాలయం, 811 టీఎంసీల కృష్ణా జలాల్లో తెలంగాణకు సరైన వాటా, స్మార్ట్ సిటీలుగా వరంగల్, కరీంనగర్, మేడారం సమ్మక్క- సారలమ్మ జాతరకు జాతీయ హోదా హామీలు మ్యానిఫెస్టోలో ఉండనున్నట్లు తెలుస్తోంది. నీతి ఆయోగ్ ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటు హామీలు ఉండనున్నాయి. హైదరాబాద్- వరంగల్, హైదరాబాద్- కరీంనగర్, హైదరాబాద్- బెంగళూరు, హైదరాబాద్- నల్గొండ ఐటీ కారిడార్ల నిర్మాణం, తెలంగాణకు కొత్తగా రెండు విమానాశ్రయాలు మంజూరుతో పాటు ప్రస్తుతం రన్‌వేగా మాత్రమే ఉపయోగపడుతున్న వరంగల్, రామగుండం, తదితర విమానాశ్రయాల విస్తరణ అంశాలు ఇందులో పొందుపరిచినట్లు సమాచారం.

**సీఎం రేవంత్‌ను కలిసిన మాజీ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి**

ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని మాజీ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి కలిశారు. బుధవారం రాత్రి పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి దీపా దాస్‌మున్షీ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన ఇంద్రకరణ్‌రెడ్డి గురువారం ఉదయం సీఎంను జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువా కప్పి సత్కరించారు.బుధవారం రాత్రి పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి దీపా దాస్‌మున్షీ రేవంత్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువా కప్పి సత్కరించారు.బుధవారం రాత్రి పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి దీపా దాస్‌మున్షీ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన ఇంద్రకరణ్‌రెడ్డి గురువారం ఉదయం సీఎంను జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువా కప్పి సత్కరించారు. దీపా దాస్‌మున్షీ, ఏఐసీసీ కార్యదర్శులు రోహిత్ చౌధరి, విష్ణునాథ్, మన్సూర్ అలీఖాన్, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, సీఎం ముఖ్య సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి తదితరులున్నారు.

# నేటి రాత్రి నుంచి మళ్లీ కేసీఆర్ బస్సు యాత్ర

**అక్షరవిజేత, తెలంగాణస్టేట్ బ్యూరో**

భారాస అధినేత కేసీఆర్ ఎన్నికల ప్రచారం శుక్రవారం (3వ తేదీ) రాత్రి నుంచి మళ్లీ కొనసాగనుంది. ఆయన ప్రచారంపై కేంద్ర ఎన్నికల సంఘం విధించిన 48 గంటల నిషేధం నేటి రాత్రి 8 గంటలతో ముగియనుంది.భారాస అధినేత కేసీఆర్ ఎన్నికల ప్రచారం శుక్రవారం (3వ తేదీ) రాత్రి నుంచి మళ్లీ కొనసాగనుంది. ఆయన ప్రచారంపై కేంద్ర ఎన్నికల సంఘం విధించిన 48 గంటల నిషేధం నేటి రాత్రి 8 గంటలతో ముగియనుంది. ఆ వెంటనే రామగుండంలో రోడ్‌షోతో మళ్లీ బస్సు యాత్ర ప్రారంభం కానుంది. 4నమంచిర్యాల, 5న జగిత్యాల, 6న నిజామాబాద్, 7న కామారెడ్డి, మెదక్, 8న నర్సాపూర్, పటాన్‌చెరు, 9న కరీంనగర్ రోడ్‌షోలో పాల్గొంటారు.

# భాజపా కనుసన్నల్లో ఎన్నికల కమిషన్



**అక్షరవిజేత, తెలంగాణస్టేట్ బ్యూరో**

భాజపా కనుసన్నల్లో ఎన్నికల కమిషన్ పనిచేస్తోందని తాము స్పష్టమైన ఆరోపణ చేస్తున్నామని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. ప్రధాని మోదీ, హోంశాఖ మంత్రి అమిత్‌షా దారుణంగా వ్యాఖ్యలు చేసి విద్వేషాలు సృష్టిస్తుంటే.. వారిపై ఈసీ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆయన ధ్వజమెత్తారు. గురువారం కేటీఆర్ తెలంగాణ భవన్‌లో విలేకరుల సమావేశంలో, మూసాపేట, శ్రీరామ్‌నగర్ రోడ్‌షోలలో మాట్లాడారు. భాజపా సామాజిక మాధ్యమ వేదికగా ముస్లింలపై నేరుగా విషం చిమ్ముతూ పోస్టులు పెడుతున్నా, ముస్లింలే ఎక్కువ మంది పిల్లలను కంటారని మోదీ ఇష్టారీతిగా వ్యాఖ్యలు చేసినా ఈసీ పట్టించుకోవడం లేదన్నారు. ఎన్నికల ప్రచారంలో అమిత్‌షా దేవుడి ఫొటో పెట్టుకొని ప్రచారం చేసినా.. భాజపా అధికారిక 'ఎక్స్' ఖాతాలో రాముడి ఫొటో పెట్టుకొని ఓట్లు అడుగుతున్నా.. ఎన్నికల సంఘం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని కేటీఆర్ నిలదీశారు. వీరి వ్యాఖ్యలపై దాదాపు 20 వేల ఫిర్యాదులు వచ్చినా. మిగతా 2పేజీలో

# భువనగిరి కోట ఎవరి పరం..!


## మోదీ, రేవంత్, కేసీఆర్ కరిష్మాపైనే అభ్యర్థుల ఆశలు

**అక్షరవిజేత, తెలంగాణస్టేట్ బ్యూరో**

భువనగిరి లోక్‌సభ స్థానం ఎన్నిక ఆసక్తికరంగా ఉంది. పట్టు బిగించేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తోంది. ప్రస్తుత అభ్యర్థి గత ఎన్నికల్లో ఓటమి పొందడాన్ని సానుభూతిగా మలుచుకునేందుకు భాజపా కసరత్తు చేస్తోంది. ఎమ్మెల్యేల బలం లేకపోయినప్పటికీ భారాస పట్టు నిలుపుకొనేందుకు చూస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా ఉభయ కమ్యూనిస్టు పార్టీలు కాంగ్రెస్‌తో ఎన్నికల మిత్రత్వాన్ని ప్రదర్శిస్తున్నా, భువనగిరిలో మాత్రం సీపీఎం బరిలో నిలిచింది.

**కొత్త... పాతల కలయిక**

ఈ నియోజకవర్గంలో బరిలో కొత్త, పాత అభ్యర్థుల మధ్య ఎన్నికల సమరం సాగుతోంది. భాజపా అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్యగౌడ్ ఈ నియోజకవర్గం నుంచి మూడో సారి పోటీ మిగతా 2పేజీలో



# రాజ్యాంగం ఉండాలా.. వద్దా..?

## సీఎం రేవంత్‌రెడ్డి



**అక్షరవిజేత, తెలంగాణస్టేట్ బ్యూరో**

దేశంలో భాజపాకు వేసే ప్రతి ఓటూ రిజర్వేషన్ల రద్దుకు ఉపయోగపడుతుందని.. రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులు దూరమవుతాయని సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనార్టీ రిజర్వేషన్లు తొలగించాలని, హిందూ రాజ్యంగా మార్చాలన్న ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలు అమలు చేసేందుకు ఆ పార్టీ 400 సీట్లు అడుగుతోందని ఆరోపించారు. పార్లమెంటు ఎన్నికల్లో అభివృద్ధి, సంక్షేమం ప్రధాన ఎజెండా కాదని... రాజ్యాంగాన్ని మార్చాలా? వద్దా? అన్న అంశం చుట్టూ ఈ ఎన్నికలు తిరుగుతున్నాయన్నారు. రాజ్యాంగాన్ని మార్చాలనుకుంటున్న భాజపా వైపు ఉంటారా? దాన్ని సంరక్షించి ఎస్సీ, ఎస్టీ, బీసీల రిజర్వేషన్లు కాపాడుతూ జనాభా ప్రాతిపదికన వాటా పెంచే కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూటమి వైపు నిలబడతారో ప్రజలే నిర్ణయించుకోవాలని సూచించారు. దిల్లీ పోలీసుల బెదిరింపులతో తనను, తెలంగాణ సమాజాన్ని భయపెట్టలేరని.. తనపై దాడి తెలంగాణ ఎస్సీ, ఎస్టీ, బీసీలపై దాడిగా రేవంత్‌రెడ్డి అభివర్ణించారు. రాజ్యాంగాన్ని సాకారం చేసిన కాంగ్రెస్ పార్టీతోనే దాన్ని ముందుకు తీసుకెళ్లడం సాధ్యమని, ఇండియా కూటమితోనే బీసీ రిజర్వేషన్ల కోటా పెరుగుతుందని స్పష్టం చేశారు. భాజపా అబద్ధాల యూనివర్సిటీకి ఉపకులపతిగా ప్రధాని మోదీ, రిజిస్ట్రార్‌గా అమిత్ షా ఉన్నారని ఎద్దేవా చేశారు. బుధవారమిక్కడ తన నివాసంలో సీఎం రేవంత్‌రెడ్డి విలేకరులతో మాట్లాడారు. భాజపా నిర్ణయాలు దేశ ప్రజాస్వామ్య మనుగడకే ప్రమాదమని.. ఇది దేశంలోని 144 కోట్ల మంది కోసం కాంగ్రెస్ పార్టీ పడుతున్న మిగతా 2పేజీలో

# కేజ్రీవాల్ అరెస్టుకు ఓటుతో సమాధానం: సునీత

**అక్షరవిజేత, తెలంగాణస్టేట్ బ్యూరో**

దిల్లీ సీఎం కేజ్రీవాల్ అరెస్టుకు ప్రజలంతా ఓటుతో సమాధానమిస్తారని ఆయన భార్య సునీతా కేజ్రీవాల్ చెప్పారు. ఆప్ తరఫున గుజరాత్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు గురువారం అహ్మదాబాద్‌కు వచ్చిన ఆమె.. విమానాశ్రయంలో విలేకరులతో మాట్లాడారు. కేజ్రీవాల్‌ను బలవంతంగా జైల్లోపెట్టారని, ఎన్నికల్లో ఆయన వాణి ప్రజలకు చేరకుండా చూడాలనేదే దీనివెనుక ఉద్దేశమని చెప్పారు. వివేకవంతులైన ప్రజలు తమ ఓటుతో స్పందిస్తారని పేర్కొన్నారు. ఆప్ ఎంపీ సందీప్ పాఠక్ మాట్లాడుతూ- మతం ప్రాతిపదికన ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించడాన్ని అనుమతించేది లేదని మోదీ ఈ ఎన్నికల సమయంలోనే ఎందుకు చెబుతున్నారని ప్రశ్నించారు. చేసిన పనుల ఆధారంగా ఓట్లు ఎందుకు అడగడం లేదన్నారు. పాకిస్థాన్‌కు అతిపెద్ద స్నేహితుడు మోదీయేనని ఎద్దేవా చేశారు.దిల్లీలో సంతకాల సేకరణ

కేజ్రీవాల్ అరెస్టుకు వ్యతిరేకంగా ఆప్ నాయకులు గురువారం దిల్లీలో సంతకాల సేకరణ ప్రారంభించారు. ప్రజలు సందేశాలు రాసేందుకు వీలుగా లజ్‌పత్‌నగర్‌లో రెండు తెల్లబోర్డులు ఏర్పాటు చేశారు. ప్రజలకు తమ సీఎంపై ఉన్న ప్రేమ గురించి భాజపాకు తెలియజేసేందుకు సంతకాల సేకరణ చేపట్టినట్లు ఆప్ నేతలు చెప్పారు. 'జైలుకు సమాధానం ఓటుతో ఇస్తాం' వంటి నినాదాలను వారు చేశారు.ప్రజలకు తమ సీఎంపై ఉన్న ప్రేమ గురించి భాజపాకు తెలియజేసేందుకు సంతకాల సేకరణ చేపట్టినట్లు ఆప్ నేతలు చెప్పారు. 'జైలుకు సమాధానం ఓటుతో ఇస్తాం'



అక్షర విజేత NEWS
SUBSCRIBE ENABLE NOTIFICATION
ప్రాంతీయం
అక్షర విజేత
శుక్రవారం మే 3,2024
హైదరాబాద్

# 8న రాష్ట్రానికి మోదీ

అక్షర విజేత తెలంగాణ స్టేట్

మొదటిపేజీ తరువాయి

భాజపా అగ్రనేతలు రాష్ట్రంలో ఎన్నికల ప్రచారంలో విస్తృతంగా పాల్గొననున్నారు. ఈ మేరకు పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ప్రేమేందర్‌రెడ్డి ప్రకటన విడుదల చేశారు. ఆ ప్రకారం.. ప్రధాని మోదీ 8న ఉదయం 9 గంటలకు కరీంనగర్ లోక్‌సభ స్థానం పరిధిలోని వేములవాడ, అదే రోజు 10.30కు వరంగల్ స్థానం పరిధిలోని మడికొండ బహిరంగసభలలో ప్రసంగిస్తారు. 10న మధ్యాహ్నం 2 గంటలకు నారాయణపేట.. అదే రోజు సాయంత్రం హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగే బహిరంగ సభల్లో పాల్గొంటారు. అగ్రనేత అమిత్‌షా 5న ఉదయం 11.30 గంటలకు ఆదిలాబాద్ నియోజకవర్గం పరిధిలోని సిర్పూర్ కాగజ్‌నగర్, మధ్యాహ్నం 1.30కు నిజామాబాద్, సాయంత్రం మల్కాజిగిరిలో బహిరంగ సభలకు హాజరవుతారు. భాజపా జాతీయ అధ్యక్షుడు జె.పి.నడ్డా 6న ఉదయం 11 గంటలకు పెద్దపల్లి, మధ్యాహ్నం ఒంటిగంటకు భువనగిరి, 3.30కు నల్గొండ బహిరంగ సభలో పాల్గొంటారు.10న సిరిసిల్లలో రోడ్‌షో అనంతరం సిద్దిపేటలో బహిరంగసభతో బస్సు యాత్ర ముగియనుంది.

## భాజపా కనుసన్నల్లో ఎన్నికల కమిషన్ పనిచేస్తోందని తాము స్పష్టమైన ఆరోపణ చేస్తున్నామని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు.

అక్షర విజేత తెలంగాణ స్టేట్

మొదటిపేజీ తరువాయి

: భాజపా కనుసన్నల్లో ఎన్నికల కమిషన్ పనిచేస్తోందని తాము స్పష్టమైన ఆరోపణ చేస్తున్నామని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. ప్రధాని మోదీ, హోంశాఖ మంత్రి అమిత్‌షా దారుణంగా వ్యాఖ్యలు చేసి విద్వేషాలు సృష్టిస్తుంటే.. వారిపై ఈసీ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆయన ధ్వజమెత్తారు. గురువారం కేటీఆర్ తెలంగాణ భవన్‌లో విలేకరుల సమావేశంలో, మూసాపేట, శ్రీరామ్‌నగర్ రోడ్‌షోలలో మాట్లాడారు. భాజపా సామాజిక మాధ్యమ వేదికగా ముస్లింలపై నేరుగా విషం చిమ్ముతూ పోస్టులు పెడుతున్నా, ముస్లింలే ఎక్కువ మంది పిల్లలను కంటారని మోదీ ఇష్టారీతిగా వ్యాఖ్యలు చేసినా ఈసీ పట్టించుకోవడం లేదన్నారు. ఎన్నికల ప్రచారంలో అమిత్‌షా దేవుడి ఫొటో పెట్టుకొని ప్రచారం చేసినా.. భాజపా అధికారిక 'ఎక్స్' ఖాతాలో రాముడి ఫొటో పెట్టుకొని ఓట్లు అడుగుతున్నా.. ఎన్నికల సంఘం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని కేటీఆర్ నిలదీశారు. వీరి వ్యాఖ్యలపై దాదాపు 20 వేల ఫిర్యాదులు వచ్చినా.. కనీసం మోదీకి నోటీసులు ఇవ్వడానికి కూడా ఎన్నికల కమిషన్ భయపడుతోందని, భాజపా జాతీయ అధ్యక్షుడు నడ్డాకు నోటీసులు ఇచ్చి సరిపెట్టిందని కేటీఆర్ దుయ్యబట్టారు. కానీ, కేసీఆర్ ప్రచారంపై 48 గంటలపాటు నిషేధం విధించేందుకు మాత్రం.. ఈసీ ఆగమేఘాల మీద స్పందించి నోటీసులు ఇచ్చిందని కేటీఆర్ అన్నారు. ఉస్మానియా వర్సిటీలో నీళ్లు, కరెంటు బంద్ అంశంలో తప్పుడు డాక్యుమెంట్ సృష్టించిందే సీఎం రేవంత్ అని ఆరోపించారు. తప్పు చేసిన ముఖ్యమంత్రిని వదిలేసి.. ఆ తప్పును ప్రశ్నించిన క్రిశాంక్‌ను జైలుకు పంపించడం ఎంత వరకు న్యాయమని ఆయన ప్రశ్నించారు.

ఓటు ద్వారానే ప్రజలు సమాధానం చెప్పాలి

'ఇటీవల సిరిసిల్లలో జరిగిన మీడియా సమావేశంలో కేసీఆర్‌ను కలిసిన నేతన్నలు.. తమకు బతుకమ్మ చీరల ఆర్డర్లు ఇవ్వడం లేదని ఆవేదనతో చెబితే దానిపై ఆయన స్పందించారు. నేతన్నలు నిరోధ్‌లు, పాపడాలు అమ్ముకోవాలని ఒక దుర్మార్గుడు అంటే.. దాన్ని ఖండిస్తూ కేసీఆర్ కొంచెం కఠిన పదం వాడారు. దానిపై కాంగ్రెస్ ఫిర్యాదు చేయగానే.. ఎన్నికల కమిషన్ వేగంగా స్పందించి కేసీఆర్‌పై చర్యలు తీసుకుంది. మరి రేవంత్‌రెడ్డి అనేక వేదికలపై దుర్భాషలాడారు. అధ్వానమైన భాష వాడారు. ఆయన మాటలు నీతి సూక్తులు, ప్రవచనాలు, సుభాషితాలా? రేవంత్‌రెడ్డి మీద 8 సహా కాంగ్రెస్ నాయకులపై మొత్తం 27 ఫిర్యాదులు చేశాం. ఒక్క మంత్రి కొండా సురేఖను మందలించారంతే. మిగతా ఎవ్వరిపైనా చర్య తీసుకోలేదు ఎందుకు? రాజ్యాంగం ఇచ్చిన స్వయంప్రతిపత్తిని అపహాస్యం చేసేలా ఈసీ వ్యవహరిస్తోంది. కేసీఆర్ రోడ్‌షోల్లో 'ఛోటే భాయ్.. బడే భాయ్'ల మోసాలను పూసగుచ్చినట్లు వివరిస్తున్నారు. ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తోంది. దీన్నిచూసి కాంగ్రెస్, భాజపాలకు దడ పుట్టింది. ఆ పార్టీలు చేస్తున్న కుట్రలకు ప్రజలు ఓటు ద్వారానే సమాధానం చెప్పాలి' అని కేటీఆర్ అన్నారు.

నేను చెప్పింది తప్పైతే.. జైలుకు వెళ్లడానికి సిద్ధం

'ఉస్మానియా విశ్వవిద్యాలయంలో నీళ్లు, కరెంటు సమస్యలపై విద్యార్థుల ఆందోళన అంశం కేసీఆర్ దృష్టికి రావడంతో.. ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ ఆయన 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. దీనిపై సీఎం రేవంత్ స్పందించి.. 2023 మే నెలలోనూ ఇలాగే చేశారంటూ మరో పోస్ట్ చేశారు. నిజానికి గతేడాది మే నెలలో ఇచ్చిన నోటీసులో నీళ్లు, కరెంటు అంశాలు లేవు. రేవంతే ఆ అంశాలను చేర్చి.. తప్పుడు డాక్యుమెంట్‌ను పోస్ట్ చేశారు. దీనిపై ఉస్మానియా విద్యార్థులు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

## కేజ్రీవాల్ అరెస్టుకు ఓటుతో సమాధానం: సునీత

అక్షర విజేత తెలంగాణ స్టేట్

మొదటిపేజీ తరువాయి

దిల్లీ సీఎం కేజ్రీవాల్ అరెస్టుకు ప్రజలంతా ఓటుతో సమాధానమిస్తారని ఆయన భార్య సునీతా కేజ్రీవాల్ చెప్పారు. ఆప్ తరఫున గుజరాత్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు గురువారం అహ్మదాబాద్‌కు వచ్చిన ఆమె.. విమానాశ్రయంలో విలేకరులతో మాట్లాడారు. కేజ్రీవాల్‌ను బలవంతంగా జైల్లోపెట్టారని, ఎన్నికల్లో ఆయన వాణి ప్రజలకు చేరకుండా చూడాలనేదే దీనివెనుక ఉద్దేశమని చెప్పారు.

# భువనగిరి కోట ఎవరి పరం..!

# మోదీ, రేవంత్, కేసీఆర్ కరిష్మాపైనే అభ్యర్థుల ఆశలు

అక్షర విజేత తెలంగాణ స్టేట్

మొదటిపేజీ తరువాయి

కొత్త... పాతల కలయిక

ఈ నియోజకవర్గంలో బరిలో కొత్త, పాత అభ్యర్థుల మధ్య ఎన్నికల సమరం సాగుతోంది. భాజపా అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్యగౌడ్ ఈ నియోజకవర్గం నుంచి మూడో సారి పోటీ చేస్తూ ఓటర్లకు చిరపరిచితుడిగా ఉన్నారు. ఇతర పార్టీల నుంచి పోటీ చేస్తున్న ముగ్గురు అభ్యర్థుల్లో ఇద్దరు ఎన్నికల బరిలో దిగటం ఇదే తొలిసారి. భారాస నుంచి పోటీ చేస్తున్న క్యామా మల్లేష్ గతంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్‌లో కీలక భూమిక పోషించారు. భారాసలో చేరి ఇబ్రహీంపట్నం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. కాంగ్రెస్ నుంచి పోటీ చేస్తున్న చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఎన్నికల బరిలో దిగటం ఇదే తొలిసారి. సీపీఎం అభ్యర్థి గడిచిన కొన్నేళ్లుగా యాదాద్రి-భువనగిరి జిల్లాలో ఆ పార్టీలో కీలక వ్యక్తిగా ఉన్నారు.

చడీచప్పుడు లేని ప్రచారం

నియోజకవర్గంలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో ప్రచారం అంతగా లేదు. ముఖ్య కేంద్రాల్లో కూడా పార్టీ జెండాలు, ప్రచార వాహనాల సందడి అంతగా కనిపించని పరిస్థితి. అసెంబ్లీ సెగ్మెంట్ కేంద్రాల్లో మాత్రమే అభ్యర్థులు ముఖం చూపించి వెళ్లారని స్థానికులు చెబుతున్నారు. ఇతర పార్టీలతో పోలిస్తే భాజపా అభ్యర్థి పేరు ముందుగా ప్రకటించటంతో ఆయన ప్రధాన నగరాలు, ముఖ్య గ్రామాల్లో పర్యటించిన దాఖలాలున్నాయి.

భాజపా ధీమా...

దేశవ్యాప్తంగా వీస్తున్న మోదీ పవనాలపైనే భాజపా ఆశలు పెట్టుకుంది. పార్టీ నుంచి పోటీకి దిగిన డాక్టర్ బూర నర్సయ్యగౌడ్ భారాసను వీడి భాజపాలో చేరారు. నియోజకవర్గ ప్రజలకు సుపరిచితుడు కావటం పెద్ద బలమని పార్టీ భావిస్తోంది. 2014లో ఇక్కడి నుంచి భారాస(నాటి తెరాస) అభ్యర్థిగా ఆయన గెలుపొందారు. 2019లో అదే పార్టీ నుంచి పోటీ చేసి ఓడిపోయారు. అది కూడా కేవలం 5,219 ఓట్ల తేడాతో. ఆ ఎన్నికల్లో సింగపాక లింగం అనే వ్యక్తి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయగా ఆయనకు రోడ్డు రోలర్ గుర్తు లభించింది. ఆయనకు 27,973 ఓట్లు వచ్చాయి. నర్సయ్యగౌడ్ ఓటమికి అదీ ఒక కారణమని అప్పట్లో ఆ పార్టీ అభిప్రాయపడింది. ఇప్పుడు ఆయన పోటీ చేయడం మూడోసారి. తాజాగా భాజపా తరఫున పోటీ చేస్తున్న ఆయనకు క్షేత్రస్థాయి ఓటర్లతో సంబంధాలు కలిసి వస్తాయని పార్టీ అంచనా. పెద్ద సంఖ్యలో ఉన్న ఆయన సామాజికవర్గ ఓటర్లు ఎంతో బలమని విశ్వసిస్తోంది. భారాసతో ఉన్న సంబంధాలు కొంత ఉపయోగపడతాయన్న అభిప్రాయంలో ఉంది. ఓటర్లను పోలింగ్ కేంద్రాల దాకా రప్పించుకోవడానికి, కమలానికి ఓటు వేయించుకోడానికి కావాల్సిన బలగం లేకపోవటం, పార్టీ సీనియర్ నేతల మధ్య సమన్వయం ఇంకా కుదరకపోవటం సమస్యగా ఉందని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.

భారాస ఆశ...

ఎమ్మెల్యేల బలం లేకపోయినప్పటికీ పార్టీ గుర్తుపైనే భారాస ఆశతో ఉంది. ఈ లోక్‌సభ స్థానం పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో కేవలం జనగామ అసెంబ్లీ స్థానం ఒక్కటే ఆ పార్టీ గెలుచుకుంది. భువనగిరి నుంచి పోటీ చేస్తున్న క్యామా మల్లేశ్ లోక్‌సభకు పోటీ చేయటం ఇదే మొదటిసారి. కేసీఆర్‌కు ఉన్న ఆదరణే బలమైన అస్త్రమని పార్టీ నేతలు చెబుతున్నారు.

అసెంబ్లీ ఎన్నికల నైరాశ్యం నుంచి పార్టీ శ్రేణులు ఇంకా పూర్తిగా కోలుకోకపోవటం పార్టీకి మైనస్‌గా ఉంది. మరోవైపు కాంగ్రెస్‌లోకి శ్రేణుల వలసలు సమస్యగా తయారైంది. అభ్యర్థికి ఓటర్లతో ఇంతకుమునుపు నుంచి పరిచయాలు లేకపోవటంతో క్షేత్రస్థాయిలోకి చొచ్చుకుపోలేని పరిస్థితి. అసెంబ్లీ ఎన్నికల్లో భారాస నుంచి పోటీ చేసి ఓడిపోయినవారు ఇప్పుడు పార్టీ అభ్యర్థి విజయానికి చురుకుగా తెరపైకి రాకపోవటం కూడా సమస్యగానే ఉంది.

పట్టు ఉందని బరిలోకి  సీపీఎం...

ఒకప్పుడు కమ్యూనిస్టులకు ఉమ్మడి నల్గొండ జిల్లా పెట్టని కోటగా ఉండేది. ఆ తరవాత ప్రాబల్యం సన్నగిల్లింది. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీతో ఉభయ కమ్యూనిస్టు పార్టీలు కలిసి పని చేస్తున్నప్పటికీ ఈ నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని సీపీఎం నిర్ణయించుకుని మహ్మద్ జహంగీర్‌ను బరిలోకి దింపింది. అభ్యర్థికి యాదాద్రి భువనగిరి జిల్లాలో పట్టు ఉందని భావించి పోటీ చేయాలని నిర్ణయించింది.

# రాజ్యాంగం ఉండాలా.. వద్దా..?

# సీఎం రేవంత్‌రెడ్డి

అక్షర విజేత తెలంగాణ స్టేట్

మొదటిపేజీ తరువాయి

ఎస్సీ, ఎస్టీ, బీసీల రిజర్వేషన్లు కాపాడుతూ జనాభా ప్రాతిపదికన వాటా పెంచే కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూటమి వైపు నిలబడతారో ప్రజలే నిర్ణయించుకోవాలని సూచించారు. దిల్లీ పోలీసుల బెదిరింపులతో తనను, తెలంగాణ సమాజాన్ని భయపెట్టలేరని.. తనపై దాడి తెలంగాణ ఎస్సీ, ఎస్టీ, బీసీలపై దాడిగా రేవంత్‌రెడ్డి అభివర్ణించారు. రాజ్యాంగాన్ని సాకారం చేసిన కాంగ్రెస్ పార్టీతోనే దాన్ని ముందుకు తీసుకెళ్లడం సాధ్యమని, ఇండియా కూటమితోనే బీసీ రిజర్వేషన్ల కోటా పెరుగుతుందని స్పష్టం చేశారు. భాజపా అబద్ధాల యూనివర్సిటీకి ఉపకులపతిగా ప్రధాని మోదీ, రిజిస్ట్రార్‌గా అమిత్ షా ఉన్నారని ఎద్దేవా చేశారు. బుధవారమిక్కడ తన నివాసంలో సీఎం రేవంత్‌రెడ్డి విలేకరులతో మాట్లాడారు. భాజపా నిర్ణయాలు దేశ ప్రజాస్వామ్య మనుగడకే ప్రమాదమని.. ఇది దేశంలోని 144 కోట్ల మంది కోసం కాంగ్రెస్ పార్టీ పడుతున్న తాపత్రయపడుతోందని అన్నారు.

"రిజర్వేషన్లు రద్దుచేయాలన్నదే ఆర్‌ఎస్‌ఎస్ మూలసిద్ధాంతం. సమయం, సందర్భం వచ్చినప్పుడు రాజ్యాంగాన్ని మార్చివేసి రిజర్వేషన్లు రద్దుచేయాలన్న ఎజెండాతో ఆ సంస్థ భాజపాను నిర్మించింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన రిజర్వేషన్లు తొలగించాలన్న ఆలోచనతో భాజపా అబ్‌కీబార్ చార్ సౌ(400 సీట్లు) అంటోంది. రాజ్యాంగంలో రిజర్వేషన్లు, ఇతర మూలసూత్రాలను సవరించాలంటే పార్లమెంటులో మూడింట రెండొంతుల మెజారిటీతోపాటు 50 శాతం రాష్ట్రాలు ఆమోదించాలి. అందుకే ప్రతిపక్షాలను పడగొట్టి, పార్టీలను చీల్చి ఇప్పటికే ఎనిమిది రాష్ట్రాల్లో భాజపా సొంత ప్రభుత్వాలను ఏర్పాటు చేసుకుంది. ఇప్పుడు పార్లమెంటులో మెజారిటీ కోసం మరిన్ని దుర్మార్గాలకు పాల్పడుతోంది. భాజపా 400 సీట్లు గెలిస్తే అన్నిరకాల దుర్వినియోగాలకు పాల్పడుతుంది. ఈ రోజుల్లో వార్డుమెంబర్ ఎన్నిక కూడా ఏకగ్రీవం కావడం లేదు. అలాంటిది ఇతరులపై ఒత్తిడి తీసుకువచ్చి ఇద్దరు ఎంపీలను ఏకగ్రీవం చేసుకున్నారు.

మిమ్మల్ని చూసి తెలంగాణ సమాజం భయపడటం లేదు.

ఆర్‌ఎస్‌ఎస్ సిద్ధాంతాల మీద బహిరంగంగా ప్రెస్‌మీట్లు, సమావేశాల్లో మాట్లాడటంతో..  ఆ విషయంపై చర్చ జరగనీయకుండా భాజపా కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తోంది. ఇందులో భాగంగా హోంమంత్రిత్వశాఖ ఫిర్యాదుతో నాపై అక్రమకేసులు పెట్టి విచారణకు హాజరుకావాలంటూ హుకుం జారీచేసింది. ప్రతిపక్ష పార్టీలు ఆధారాలతో కూడిన ఆరోపణలు చేస్తున్నప్పుడు అధికారంలో ఉన్న ప్రభుత్వం వివరణలు ఇచ్చి, తమ తప్పుల్ని సవరించుకోవాలి. కానీ, ఎన్నికల్లో గెలిచేందుకు గతంలో సీబీఐ, ఈడీ మాదిరి ఇప్పుడు దిల్లీ పోలీసులను ప్రయోగిస్తున్నారు. మిమ్మల్ని చూసి తెలంగాణ సమాజం భయపడటం లేదు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అండగా నిలబడతానే కానీ.. మీ ముందు ఎన్నటికీ లొంగిపోను. భాజపా కుట్రలను తిప్పికొట్టే బాధ్యతను తీసుకుంటాను. మా పోరాటం ఎలా ఉంటుందో తెలుసుకోవాలంటే.. ఇప్పుడు ఖాళీగా ఒక పెద్దాయన ఉన్నారు. ఆయన్ను అడగండి... కన్సల్టెంటుగా పెట్టుకోండి. ఇప్పటికీ మీకు ఆయనతో స్నేహం ఉంది కదా.. కేసులు పెట్టి జైళ్లలో వేసి భయపెట్టాలని ప్రయత్నిస్తే ఏమవుతుందో ఆయన ద్వారా తెలుసుకోండి.

బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ఆడ్వాణీ రథయాత్ర

మండల్ కమిషన్ నివేదికను 1990లో వీపీ సింగ్ ప్రభుత్వం ఆమోదించింది. దేశంలో 52 శాతం జనాభా ఉన్న బీసీలకు 27 శాతం రిజర్వేషన్లు అమలు చేసింది. అయితే, మండల్ కమిషన్‌కు వ్యతిరేకంగా కమండల్ పేరిట ఎల్‌కే ఆడ్వాణీ రథయాత్ర చేపట్టి.. రిజర్వేషన్ల వ్యతిరేక ఉద్యమం చేశారు. న్యాయస్థానానికి వెళ్తే తొమ్మిది మంది న్యాయమూర్తుల బెంచ్.. రిజర్వేషన్లు కొనసాగించాలని స్పష్టం చేసింది. జనాభా లెక్కించి రిజర్వేషన్లకు 50 శాతం పరిమితి పెట్టారు. ఒకవేళ పరిమితి తొలగించాలంటే బీసీ జనగణన చేపట్టాక అమలు చేయాలని పేర్కొన్నారు. రిజర్వేషన్లు పెంచాలంటూ భారత్ జోడో యాత్రలో రాహుల్‌గాంధీకి బీసీలు విజ్ఞప్తి చేయడంతో ఆ వాదనతో ఏకీభవించి పార్టీ విధానంగా చేర్చాం. రాష్ట్రాల్లో, కేంద్రంలో అధికారంలోకి వస్తే కులగణన చేపట్టి, ఆ మేరకు రిజర్వేషన్లు పెంచుతామని హామీ ఇచ్చాం. ఇందులో భాగంగా తెలంగాణలో బీసీ గణన చేపట్టేందుకు నిధులు ఇచ్చాం.

ఎన్నికల్లో ప్రచారం చేయనీయకుండా కుట్ర..

ఆర్‌ఎస్‌ఎస్ లక్ష్యాలను మోదీ ఒక్కొక్కటిగా అమలు చేశారు. ఆర్‌ఎస్‌ఎస్‌కు వందేళ్లు పూర్తవుతున్న సందర్భంగా 2025లో రిజర్వేషన్లు రద్దు చేయడంతోపాటు హిందూ దేశంగా మార్చే కార్యక్రమాన్ని భాజపా చేపట్టింది. ఇదే విషయాన్ని ప్రస్తావిస్తే కేసులు పెడుతున్నారు. ఎవరో సోషల్ మీడియాలో పోస్టుచేస్తే... హోంశాఖ ఫిర్యాదుచేసి దేశభద్రత, స్వతంత్రతకు ముప్పు అన్నట్లు సీఎంపై నాన్‌బెయిలబుల్ కేసులు పెట్టారు. ఈ కేసుతో సంబంధం లేదని కాంగ్రెస్ పార్టీ లీగల్‌టీం వెళ్తే అక్కడ మహిళా న్యాయవాదిపట్ల దిల్లీ పోలీసులు అసభ్యంగా వ్యవహరించారు. కేంద్ర ప్రభుత్వంలోని దిల్లీ పోలీసుల్ని ప్రయోగించి నా మీద ఒత్తిడి తీసుకువచ్చి ఎన్నికల్లో ప్రచారం చేయకుండా కుట్రలు చేస్తున్నారు.

కార్పొరేట్ల కోసమే..

ఏం మాట్లాడాలో.. ఏం చెప్పాలో తెలియక కిషన్‌రెడ్డి బాధపడుతున్నారు. ఒకప్పుడు బ్రిటిష్‌వారు సూరత్ మీదుగా వచ్చి దేశాన్ని దోచుకున్నారు. ఇప్పుడు అదానీ, ప్రధాని ఇద్దరూ సూరత్ నుంచి బయలుదేరారు. కార్పొరేట్ రంగం కోసమే రిజర్వేషన్లు రద్దుచేయాలని భావిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వంలో 30 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. ఇవి భర్తీచేస్తే 15 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఉద్యోగాలు వచ్చేవి. కానీ, భర్తీ చేయకుండా రిజర్వుడ్ వర్గాలకు అన్యాయం చేశారు. బీఎస్‌ఎన్‌ఎల్, ఎల్‌ఐసీ ఇలా నవరత్న కంపెనీలను అమ్ముతున్నారు. ఇవన్నీ కార్పొరేట్ కంపెనీలకు వెళ్లిన తర్వాత రిజర్వేషన్లు తీసివేస్తారు" అని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యం గా పనిచేయాలి

## పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్ధ.సుధాకర్ రెడ్డి



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమంలో భాగంగా వికారాబాద్ మున్సిపల్ లోని వార్డు నెంబర్ 29 (కన్యాలల్ భాగ్ )లో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్ధ. సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో, వార్డు ఇన్చార్జ్ టి పి సి సి ఓబీసీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ కాపు మధుకర్ తో కలిసి చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి ని భారీ మెజారిటీ తో గడపగడపకు వెళ్లి ప్రచారం నిర్వహించడం జరిగింది.ఈ సందర్బంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ తరపున రంజిత్ రెడ్డికి భారీ మెజారిటీ అందిస్తామని కుల,మతలకు అతీతంగా ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమే లక్ష్యంగా ప్రతిఒక్క కార్యకర్త సైనుకుడిలగా పనిచేయాలని కేంద్రంలో ఇండియా కూటమి విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, కౌన్సిలర్లు వార్డ్ ఇంచార్జ్ లు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బైకు ప్రమాదంలో గాయపడిన రిపోర్టర్ నాగరాజును పరామర్శించిన : కొత్త కళ్యాణ్ రావు



అక్షరవిజేత చిన్నంబావి

చిన్నంబావి మండల పరిధిలోని గూడెం గ్రామానికి చెందిన రిపోర్టర్ నాగరాజు బైకు ప్రమాదంలో ఐదు రోజుల క్రితం బైక్ ప్రమాదంలో గాయపడి కాలు విరిగడం జరిగింది.మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఎస్వీఎస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గూడెం నాగరాజు ను చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కొత్త కళ్యాణ్ రావు పరామర్శించి ఆర్థిక సాయం అందించి గూడెం నాగరాజు గారి కుటుంబానికి ఏ సమస్య వచ్చినా మీకు అండగా నేను ఉన్నా అని వెంటనే నా దృష్టికి తీసుకురావాలని వారి కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని కల్పించారు.ఈ సందర్భంగా కొత్త కళ్యాణ్ రావు తో పాటు చిన్నంబావి మండల అధ్యక్షుడు బి.చంద్రశేఖర్ యాదవ్,మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ధన్వాడలో ఇంటింటి ప్రచారం, నిర్వహించిన బిజెపి మండల నాయకులు...



అక్షర విజేత, మరికల్/ధన్వాడబీ

నారాయణపేట జిల్లా ధన్వాడ మండలం కేంద్రంలో పాలమూరు పార్లమెంట్ బిజెపి అభ్యర్థిని డి. కె అరుణమ్మ గెలుపుకు మద్దతుగా కమలం గుర్తుకు ఓటు వేసి ఎంపీ గా గెలిపించాలని గురువారం మండల కేంద్రమైన ధన్వాడలో 226,227బూతులలో బిజెపి నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ ఈ ప్రచార కార్యక్రమంలో వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా బిజెపి చేసినటువంటి అభివృద్ధి పనులను ప్రజలకు వివరించడం జరిగినది,ఈ కార్యక్రమంలో జిల్లా,మండల నాయకులు పి. రామచంద్రయ్య, సుంకు. ఉమేష్ కుమార్, కె. మల్లయ్య, మాకం.సురేందర్, లంకాల. గోవర్ధన్ గౌడ్, విజయకుమార్, బోయ రాము, జోగు శ్రీను, బోడ రాము, నర్సింహా,లక్ష్మన్న, సూరి, సదానంద్ తదితరులు పాల్గొన్నారు.

# జహీరాబాద్ లో భాజపా జెండా ఎగరడం ఖాయం

## రాజ్యాంగం రద్దు చేస్తారని చేస్తున్న కాంగ్రెస్ ఆరోపణలు ఖండించిన పార్లమెంటరీ కోఆర్డినేటర్ ఎండలా



అక్షర విజేత కామారెడ్డి బ్యూరో .

దేశవ్యాప్తంగా భాజపా సునామి నడుస్తుంది.. ఈ సునామీలో ఇండియా కూటమి కొట్టుకపోవడం ఖాయం అంటూ జహీరాబాద్ పార్లమెంటరీ కోఆర్డినేటర్ భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండల లక్ష్మీనారాయణ వెల్లడించారు. గురువారం మన దినపత్రిక రాష్ట్ర ప్రతినిధితో ప్రత్యేకంగా మాట్లాడారు. భాజపా తెలంగాణ రాష్ట్రంలో పెరుగుతున్న బలాన్ని చూడలేక సీఎం రేవంత్ రెడ్డి నోటికి వచ్చినట్లు మాట్లాడడం ఆయన హుందాతనానికి తగదు అంటూ ఎండేలా చురుకలు వేశారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి దేశ ప్రధానిపై ఇష్టారాజ్యంగా మాట్లాడడం ఎంతవరకు సమంజసం అంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు. ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక సంఘం నిధుల్లో ఒక్కొక్కరికి 116 కేటాయించిందని, కేంద్రంలో నరేంద్ర మోడీ వచ్చిన తర్వాత 14వ ఆర్థిక సంఘం లో నిధులు ద్వారా ఒక్కొక్కరికి 840 రూపాయలు కేటాయిస్తుందని ఈ సందర్భంగా ఎండేలా లక్ష్మీనారాయణ గుర్తు చేశారు. రాజ్యాంగాన్ని రద్దు చేస్తారని ప్రధానమంత్రి నరేంద్ర మోడీపై సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న ఆరోపణలను ఎండ లక్ష్మీనారాయణ తీవ్రంగా ఖండించారు. ప్రధానమంత్రిగా తొలి అడుగు పార్లమెంట్లో వేసే ముందు ముందుగా ప్రధానమంత్రి పార్లమెంటుకు స్పష్టంగా నమస్కారం చేసి అడుగు పెట్టిన విషయం రేవంత్ రెడ్డికి తెలియదేమో... ఒకసారి తెలుసుకుని మాట్లాడండి అంటూ సీఎం రేవంత్ రెడ్డికి హితవు పలికారు. రాజ్యాంగాన్ని ఒక గ్రంథం గా ప్రధానమంత్రి భావిస్తారని, గుజరాత్ ముఖ్యమంత్రిగా నరేంద్ర మోడీ ఉన్న సమయంలో రాజ్యాంగాన్ని ఏనుగుపై కూర్చుని బట్టి పట్టణంలో ఊరేగించిన విషయాన్ని ఎండేలా లక్ష్మీనారాయణ గుర్తు చేశారు. దీనిని బట్టి చూస్తే రాజ్యాంగం పట్ల నరేంద్ర మోడీకి ఎంత అభిమానం, గౌరవం ఉందో తెలుస్తుందని ఎండేలా లక్ష్మీనారాయణ గుర్తు చేశారు. ఏది తెలియకుండా సీఎం రేవంత్ రెడ్డి, నరేంద్ర మోడీపై వ్యాఖ్యలు చేయడం సబబు కాదు అంటూ ఎండల, సీఎంకు సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో జాతీయ రహదారులు నిర్మించిన ఘనత కేవలం నరేంద్ర మోడీకే దక్కిందని ఆయన గుర్తు చేశారు. జహీరాబాద్ పార్లమెంట్ సభ్యుడిగా పనిచేసిన బిబి పాటిల్ కు స్థానిక నియోజకవర్గాల ఎమ్మెల్యేలు సహకరించకపోవడం వల్ల వెనకడుగు వేయకుండా, తన మంచి మనసుతో బారసాలు ఉన్నప్పటికీ ప్రధానమంత్రి త కలిసి ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో జాతీయ రహదారులు తీసుకువచ్చారని ఈ సందర్భంగా బీబీ పాటిల్ చేసిన అభివృద్ధిని ఎండేలా గుర్తు చేశారు. అందుకే బీబీ పాటిల్ చేస్తున్న అభివృద్ధిని చూసి భాజపాలకి పిలిపించి జహీరాబాద్ భాజపా అభ్యర్థిగా బిబి పాటిల్ ను ప్రకటించారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. మూడోసారి నరేంద్ర మోడీ ప్రధానమంత్రి కావాలని చిన్న పిల్లగాడి నుంచి మొదలుకొని వృద్ధుల వరకు మోడీ పాలనపై ఆసక్తి కనబరుస్తున్నారని, రానున్న ఎన్నికల్లో 400 సీట్లు సాధించి ప్రధానమంత్రి మూడవసారి గా నరేంద్ర మోడీ ప్రమాణస్వీకారం చేయడం కాయం అంటూ ఎండేలా గుర్తు చేశారు. బోధన్ -బాన్స్వాడ-బీదర్ రైల్వే మార్గానికి 2000 కోట్ల రూపాయలు నిధులు విడుదల చేయడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం తన వాటా చెల్లించడానికి ముందుకు రాకపోవడంతో పనులు నిలిచిపోయినట్లు ఎండల గుర్తు చేశారు. భాజపా జెండా ఏ జెండా ఒకటేనని ఎండేలా లక్ష్మీనారాయణ గుర్తు చేశారు. ఓబీసీలకు రిజర్వేషన్ కల్పించిన ఘనత నరేంద్ర మోడీది అంటూ ఎండల లక్ష్మీనారాయణ గుర్తు చేశారు, చట్టసభలు 33 శాతం మహిళలకు రిజర్వేషన్ కల్పించిన ఘనత కూడా నరేంద్ర మోడీ ఇది ఏమి తెలియకుండా ఏదో ఒకటి మాట్లాడుతున్నారని ఆయన పేర్కొన్నారు. పాడి రైతులకు లీటర్కు నాలుగు రూపాయలు అదనంగా డబ్బులు చెల్లిస్తామని గత ప్రభుత్వం, కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చినప్పటికీ ఇప్పటికే నెరవేర్చలేదంటూ పార్లమెంటరీ కోఆర్డినేటర్ ఎండేలా ఆరోపించారు. ఉపాధి హామీ పథకం, హరితహారం, రైతు వేదికలు, ఉచితంగా బియ్యం పంపిణీ, కరోనా సమయంలో ప్రజలకు టీకాలు ఇప్పించి ఎంతో మంది ప్రాణాలు కాపాడిన ప్రాణదాత నరేంద్ర మోడీ అంటూ గుర్తు చేశారు. ఇటీవల జరిగిన మెదక్ జిల్లా అల్లాదుర్గ లో జరిగిన బహిరంగ సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రసంగానికి ప్రజల నుంచి కానీ విని ఎరుగని రీతిలో స్పందన వచ్చిందని దీనిని జీర్ణించుకోలేక సీఎం రేవంత్ రెడ్డి, ఇష్ట రాజ్యాంగ మాట్లాడుతున్నారని, రానున్న లోకసభ ఎన్నికల్లో ప్రజలే సరైన ఓటు ద్వారా తీర్పు చెప్తారని మీ సందర్భంగా ఎండ లక్ష్మీనారాయణ గుర్తు చేశారు. భాజపాకు జహీరాబాద్ పార్లమెంటు పరిధిలో గల్లీ నుంచి వరకు ఎక్కడికి వెళ్లినా అపురూప స్పందన కనిపిస్తుందని, ఈ సునామిలో కాంగ్రెస్, బారాస అభ్యర్థులు కొట్టుకపోవడం ఖాయం అంటూ ఎండేలా జోష్యం చెప్పారు.. వాజ్పేయి ప్రధానమంత్రి సమయం లో ఓ మైనార్టీ విద్యావేత్త శాస్త్రవేత్త అయిన అబ్దుల్ కలాం ను రాష్ట్రపతిగా భాజపా దేశానికి నియమించిందని, నరేంద్ర మోడీ ప్రభుత్వం కూడా ఒక ఆదివాసివి బిడ్డను రాష్ట్రపతిగా నియమించడం జరిగిందని, ఇంతటి గొప్ప వ్యక్తి అయిన నరేంద్ర మోడీ పై విమర్శలు చేయడం ఎంతవరకు సమంజసం అంటూ సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. జహీరాబాద్ ఎంపిక భాజపా అభ్యర్థి బీబీ పాటిల్ ఘనవిజయం సాధిస్తారని పార్లమెంటరీ కోఆర్డినేటర్ ఎండల లక్ష్మీనారాయణ జోస్యం చెప్పారు.

# మే డే చంద్రన్న బర్త్ డే

అక్షర విజేత – కల్లూరు

కల్లూరు మండలం – కిష్టయ్య బంజర్ గ్రామంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ రామసహాయం రఘురాం రెడ్డి గారి విజయాన్ని కాంక్షిస్తూ కల్లూరు మండలం మరియు గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తో కలిసి పార్లమెంట్ అభ్యర్థి ని భారీ విజయం తో గెలిపించాలి అని ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ని ప్రజలకు వివరించి హస్తం గుర్తు పై ఓటు వెయ్యాలి అని ప్రజలను కోరిన సత్తుపల్లి నియోజకవర్గం %మీూా% డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గారు.... ఈ కార్యక్రమం లో భాగంగా కల్లూరు మండలం, గ్రామ కాంగ్రెస్ నాయకులు శ్రీ పసుమర్తి చంద్రరావు గారి జన్మదిన సందర్బంగా వీరబ్రహ్మేంద్ర నగర్ వాసులు శ్రీ చంద్రరావు గారి జన్మదిన వేడుక నిర్వహించి కేక్ కట్ చేసినారు. యం. ఎల్. ఏ గారు గ్రామ వాసులు శుభాకాంక్షలు అందచేశారు. కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు...ఈ కార్యక్రమం లో భాగంగా కల్లూరు మండలం, గ్రామ కాంగ్రెస్ నాయకులు శ్రీ పసుమర్తి చంద్రరావు గారి జన్మదిన సందర్బంగా వీరబ్రహ్మేంద్ర నగర్ వాసులు శ్రీ చంద్రరావు గారి జన్మదిన వేడుక నిర్వహించి కేక్ కట్ చేసినారు. యం. ఎల్. ఏ గారు గ్రామ వాసులు శుభాకాంక్షలు అందచేశారు. కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు...యం. ఎల్. ఏ గారు గ్రామ వాసులు శుభాకాంక్షలు అందచేశారు. కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు...

# బీ ఆర్ఎస్ పార్టీలో చేరిన బాన్సువాడ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, సీనియర్ నాయకుడు నార్ల రవీందర్



అక్షర విజేత కామారెడ్డి బ్యూరో

మాజీ శాసనసభ సభాపతి, మాజీ మంత్రి, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి సమక్షంలో బీ ఆర్ఎస్ పార్టీలో చేరిన బాన్సువాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, బాన్సువాడ పట్టణ సీనియర్ నాయకులు నార్ల రవీందర్ .నార్ల రవీందర్ నివాసంలో గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పోచారం నార్ల రవీందర్ అనుచరులకు గులాబీ కండువా కప్పి బీ ఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించిన బిఆర్ ఎస్ పార్టీ బాన్సువాడ నియోజకవర్గ ఇంచార్జీ, మాజీ డిసిసి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, కామారెడ్డి జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు డి అంజిరెడ్డి, సొసైటీ చైర్మన్ ఎర్వల కృష్ణా రెడ్డి, బాన్సువాడ పట్టణ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, రూరల్ మండల అధ్యక్షుడు మోహన్ నాయక్, నాయకులు గురువినయ్, ఎజాజ్, నార్ల ఉదయ్ కార్యకర్తలు ఈ చేరికల కార్యక్రమంలో పాల్గొన్నారు.

# చొప్పదండి ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులుగా ఎంపికైన తాండ్ర వేణుగోపాల్



అక్షర విజేత,చొప్పదండి:

చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం చొప్పదండి మండల ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షునిగా తాండ్ర వేణు గోపాల్ ను నియమించారు ఈ సందర్భంగా తాండ్ర వేణుగోపాల్ మాట్లాడుతూ నన్ను ఎంపిక చేసిన అభిమాన నాయకుడు చొప్పదండి శాసనసభ్యులు నడిపిన సత్యం కు ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు అనిల్ కి , జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటి రెడ్డి పద్మాకర్ రెడ్డి కి మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి కి ప్రతెక్య కృతజ్ఞతలు తెలిపారు చొప్పదండి మండలంలోని వివిధ గ్రామాల విద్యార్థుల మరియు వివిధ వర్గాలకు చెందిన ప్రజలకు నిరంతరం అండగా ఉంటానని .. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 5 గ్యారెంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు..
ఇట్టి కార్యక్రమం లో ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లాల అఖిల్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర్,కౌన్సిలర్ పెరుమాండ్ల గంగన్న, యువజన జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తూరి మహేష్, నిజానపురం చందు,పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గుంటి స్వరూప, తదితరులు పాల్గొన్నారు..

# అభివృద్ధికి ఓటు వేద్దాం, జిల్లా అధికార ప్రతినిధి నర్సన్ గౌడ్...



అక్షర విజేత:, మరికల్/ధన్వాడ

నారాయణపేట జిల్లామరికల్ మండలం అప్పంపల్లి, వెంకటాపూర్ గ్రామాల్లో ఉపాధి హామీ కూలీలతో మహబూబ్నగర్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి డీకే అరుణమ్మ తరపున గెలుపే లక్ష్యంగా ప్రచారం చేసిన నారాయణపేట జిల్లా అధికార ప్రతినిధి నర్సన్ గౌడ్, మాట్లాడుతూ గత పది సంవత్సరాల లో నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు, ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతిరెడ్డి, మండల అధ్యక్షులు భాస్కర్ రెడ్డి , మండల ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ , తదితరులు పాల్గొన్నారు.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
శుక్రవారం మే 3,2024

# వేసవి సెలవుల్లో పిల్లలు జరభద్రం..!

## పిల్లలు జరభద్రం..!

## పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి...

## పిల్లల చేతికి చాలు అందించకండి....

## వేసవి సెలవులను సద్వినియోగం చేసుకోండి...

## పిల్లలకు ప్రేమ, ఆప్యాయతలను, మానవ సంబంధలను నేర్పించండి...







అక్షర విజేత అందోల్ నియోజకవర్గం :-

.కొంచెంఇష్టం... కొంచెం కష్టం అనుకుంటూ కష్టంగా పిల్లలందరూ స్కూల్ సంవత్సరం పాటు టీచర్ల తమ్ముళ్లు కొందరు చాలా కి వెళ్తుంటారు. , హెరాంవర్కుల విసిగిపోయిన భారాలు, స్కూల్ రూల్స్ భరించలేక వారంతా... వేసవి సెలవుల అయిపోతారు. స్వేచ్ఛగా నుంచి 'ఫ్రీ బర్డ్స్" విహరించేందుకు ఎంతగానో ఉవ్విళ్లూరుతుంటారు. కొందరు పయనమయితే, మరికొందరు చేరిపోతారు. ఇంకొందరు చేస్తుంటారు. అయితే ఎవరు ప్రమాదాల తీవ్రత తెలియని బంధువుల ఇళ్లకు సమ్మర్ క్యాంపులో ఇంట్లోనే సందర్ ఎక్కడ ఉన్నా సరే పిల్లలు అపాయం బారిన పడే అవకాశం ఉంటుంది. వారిని ఓ కంట కనిపెట్టుకుంటూ వారికి స్వేచ్ఛను ఇస్తూనే కాస్త అందుకే పెద్దలు ఉండి తీరాల్సిందే. కట్టడి చేయాల్సిందే. లేదంటే ఒక్కోసారి భారీ మూల్యం వస్తుంది. ఆ తర్వాత ఎంత ఉండదు. అందుకే ఈ వేసవి చెల్లించుకోవాల్సి బాధపడినా ప్రయోజనం సెలవులలో ప్రమాదాల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి.

**– చెరువుల్లో, బావుల్లో ఈతకు పంపించవద్దు...**

గ్రామీణ ప్రాంతాలలో, పట్టణ పంపించవద్దు... ప్రాంతాల్లోని పిల్లలకు బావుల్లో, చెరువుల్లో ఈతకు వెళ్లే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఎండ వేడిని తట్టుకోలేక కొందరు పెద్దలు వెళుతుంటే... వారి వెంట పిల్లలు కూడా వెళ్లే అవకాశం ఉంటుంది. పక్కన ఉన్న వాళ్ళు వీరిని చాలా జాగ్రత్తగా చూసుకుంటాడనేది చెప్పలేము. ఒకవేళ చూసుకున్న ఈత రాకుండా బావుల్లోకి చెరువులోకి దిగడం అత్యంత ప్రమాదకరం. కాబట్టి ఈతరాని మీ పిల్లలను వారి వెంట పంపకండి. అవకాశం ఉంటే మీరు తీసుకెళ్లండి. ఈత నేర్పండి. అది అవసరం కూడా, కానీ ఒంటరిగా పంపించవద్దు.

**– పిల్లలకు బైక్ ఇవ్వకండి....**లి

పట్టణాలు, నగరాలలోని పిల్లలు వాహనాలతో ఎక్కువగా అటాచ్మెంట్ కలిగి ఉంటారు. పక్కవారిలా తాము రోడ్లపై మాసుకువెళ్లాలని ఆశ పడుతుంటారు. అందుకే ఈ సెలవుల్లో ఎలాగైనా బైక్ నేర్చుకోవాలని ఆశ పడుతుంటారు. మారం చేస్తుంటారు.అవకాశం ఉంటే మీరే దగ్గర ఉండి నేర్పించండి. లేదా అవకాశం ఉన్నప్పుడు నేర్పిస్తామని ప్రేమగా వాళ్లకు చెప్పండి. అంతేగాని మీరు లేకుండా వాహనాలను వారి చేతికి గుడ్డిగా నమ్మి ఇవ్వకండి.

–వేసవి సెలవులను సద్వినియోగం చేసుకోండి...

వేసవి సెలవుల్లో పాఠశాలలకు సెలవులు రావడంతో పిల్లల పట్ల తల్లిదండ్రులు చాలా జాగ్రత్తగా ఉండాలి, తల్లిదండ్రులు ఎంత పనిలో నిమగ్నమైఉన్న పిల్లలను

**ఓకంట కనిపెట్టాలి...**

పిల్లలను కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులుగా ప్రతి ఒక్కరిపై ఉంది. ప్రతి సంవత్సరం పాఠశాల వేసవి సెలవుల్లో ఇంతకుముందు అమాయక విద్యార్థులు అకారణంగా ఈతలకు వెళ్లి ప్రాణాలు పోగొట్టుకుని కన్నవారికి కడుపుకోత మిగులుస్తున్నారని అనేకమంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎక్కువగా పాఠశాల వేసవి సెలవులు రాగానే పిల్లలు బావులు, కాలువలలోకి స్నేహితులతో కలిసి ఈత రాకుండా సరదాగా ఈతలకు వెళ్లి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. అటువంటి విద్యార్థులపై తల్లిదండ్రులు చాలా అప్రమత్తంగా ఉండాలి. తల్లిదండ్రులకు చెప్పకుండా పిల్లలు ఎక్కడికి పోరాదని బాధ్యతగా పిల్లలకు తల్లిదండ్రులు చెప్పాలి. చెరువుల్లో, బావుల్లో, కుంటల్లో, మడుగులలో పిల్లలకు ఈతకు వెళ్లడానికి ప్రోత్సహించరాదు. ఈ వేసవి సెలవులను విద్యార్థులు సద్వినియోగం చేసుకునే విధంగా వాళ్లకి నచ్చిన రంగంలో శిక్షణను ఇప్పించి ప్రోత్సహించాలి. బైకులు, కార్ల యొక్క తాళాలు వారికి కనపడే విధంగా తల్లిదండ్రులకు పెట్టరాదు. అలాగే పిల్లలకు చరవాణిలను ఎక్కువగా అందించరాదు. మొబైల్ ఫోన్లో లలో ప్రమాదకర హింస ప్రవృత్తిని ప్రేరేపించే పబ్జి లాంటి ఆటలను ఆడకుండా తల్లిదండ్రులే వలు జాగ్రత్తలను తీసుకోవాలి. ముఖ్యంగా వేసవి వడగాలు ఎక్కువగా ఉన్నందువల్ల పిల్లలను రోడ్లపై ఆటలు ఆడకుండా, రోడ్లకు అడ్డంగా పరిగెత్తకుండా. చూసుకోవాలి. అపార్ట్మెంట్లలో ఉండేవారు పిల్లలు మాటిమాటికి లిఫ్ట్ క్యాబిన్లోకి ఒంటరిగా పోయి అందులోని బటన్లను ఇష్టం వచ్చినట్లు నొక్కి అనుకొని ప్రమాదంలో ఇరుక్కుని ప్రాణాలు పోగొట్టుకోకుండా చూడాలి. పిల్లలు ఎక్కువగా తల్లిదండ్రులని అనుకరిస్తారని వారి ముందు ఎవరి గురించి అసభ్యకరపద జలాలను ఉపయోగిస్తూ చెడుగా మాట్లాడరాదు. ఈ నెలరోజుల వేసవి సెలవులలో పిల్లలకు తల్లిదండ్రులు ప్రేమ, ఆప్యాయతనురాగాలను పంచాలి. ఈ వేసవి సెలవులల్లో పిల్లలకు ఆసక్తి ఉన్న రంగంలో శిక్షణ ఇస్తూ.. ఇంటిలో ఉన్నప్పుడు సంస్కృతి, సాంప్రదాయాలు, నైతిక విలువల గురించి తెలియజెప్పండి. ఎలక్ట్రానిక్ వస్తువులను పిల్లలకి అందుబాటులో ఉంచరాదు.

**లిఎక్కడికి వెళ్లినా చెప్పి వెళ్ళమనండి....**లి

ఈరోజుల్లో పరిస్థితిలు వేగంగా మారిపోతున్నాయి. ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియదు. పిల్లలు ఎక్కడికి వెళ్తున్నారు? ఏం చేస్తున్నారు? అనేది నేడు తల్లిదండ్రులకు పెద్దగా ప్రశ్నార్థకంగా మారింది. కాబట్టి ఫ్రెండ్స్ తో వెళ్తామంటే ఎక్కడికి వెళ్తున్నారో కనుక్కోండి. ఎప్పుడు వస్తారో అడగండి. వారిని తల్లిదండ్రులు మానిటర్ చేస్తున్నారని తెలిస్తే కాస్త జాగ్రత్తగా ఉంటారు. అలాగని వారిపై అథారిటీ ఉపయోగించకండి. ఫ్రెండ్లీగా ఉంటూనే విషయాలు తెలుసుకోవాలి.

**పిల్లలను ఎండకు పంపించవద్దు....**

ఎండలో గడపడం అనేది ఎంత ప్రమాదమో పిల్లలకు తెలియదు. వడ వెబ్బ ఏకంగా ప్రాణాలను మింగేస్తుంది. కాబట్టి పిల్లలను మధ్యాహ్నం ఎండలో ఆడనివ్వకండి నీడలోనే అదేలా చూసుకోండి. తప్పకుండా వారు తగినన్ని నీళ్లు తాగేలా చూడవలసిన బాధ్యత పెద్దలదే.

**–మొబైల్ ఫోన్లను ఇవ్వవద్దు...**

తల్లిదండ్రులు ఎలాగో తమని బయటికి బయటకి వెళ్ళనివ్వట్లేదని కొందరు.... ఎటు వెళ్ళేదిలేదని కొందరు పిల్లలు తమ తల్లిదండ్రుల దగ్గర నుంచి గారాభం చేసి ఫోన్లు తీసుకొని అతిగా వాడుతుంటారు. కాబట్టి వాటికి ఎడిక్ట్ కాకుండా చూడండి. ఒకవేళ తీసుకున్న ఫోన్ వాడటానికి టైం పెట్టండి. ఇంతసేపే వాడాలని సూచించండి. తర్వాత బొమ్మలు: వేసుకోవడం ఇండోర్ గేమ్స్ ఆడుకోవడం చేయాలని తెలియజేయండి.

## దేశ అభివృద్ధి కొరకు కాంగ్రెస్ పార్టీని గెలిపించండి.... ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి .....



అక్షర విజేత, మరికల్/ ధన్వాడ:

దేశం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి అన్నారు గురువారం నారాయణపేట జిల్లా ధన్వాడ మండల కేంద్రంలోని ఎంనోన్ పల్లి, కంసాన్పల్లి , గుమ్మకుల, గ్రామాలలో ఎంపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ఎంపీగా చల్లా వంశీ చంద్ రెడ్డిని గెలిపించాలని ఈ సందర్భంగా ప్రజలను కోరారు. ఈ సందర్భంగా పలువురు బిఆర్ఎస్, బీఎస్పీ, బిజెపి నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## వాకర్స్ మెంబర్, సాయి బాలాజి మెటల్ యజమాని చిత్రపు రమణ పుట్టిన రోజు సందర్భంగా ఆర్ వి. కాంప్లెక్స్ వద్ద మజ్జిగ పంపిణీ



అక్షర విజేత, మధిర

కలయిక వాకర్స్ క్లబ్ సభ్యుడు, ఆర్. వి కాంప్లెక్స్ లోని సాయి బాలాజి మెటల్ యజమాని చిత్రపు రమణ పుట్టిన రోజు సందర్భంగా ఆర్ వి. కాంప్లెక్స్ వద్ద మజ్జిగ పంపిణీ చేసారు. చిత్రపు రమణను, ఆర్.వి.కాంప్లెక్స్ అధినేత రంగా వెంకటేశ్వరరావు శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు, అనంతరం ఆయన మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రాంరంభించారు. కలయిక వాకర్స్ క్లబ్ అధ్యక్షులు ఇరుకుళ్ల బాలకోటేశ్వరరావు, గౌరవాధ్యక్షుడు వేమూరి సునీల్, కోశాధికారి కాజా శ్రీనివాసరావులు మాట్లాడుతూ, పుట్టినరోజు సందర్భంగా కేకులు, స్వీట్లు లాంటి ఖర్చులు చేయకుండా వేసవి తాపాన్ని తీర్చేవిధంగా ఇక్కడి వారందరికీ చల్లని మజ్జిగ పంపిణీ చేసే కార్యక్రమాన్ని ఎంచుకున్నందుకు చిత్రపు రమణను అభినందించారు. కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ సభ్యులు నాగుబండి వంశీ, ఇరుకుళ్ల సురేష్, వంగూరి గోపి, మేడిశెట్టి కేశవరావు, మహంకాళి శ్రీనివాసరావు, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.




## కరీంనగర్ ఎంపీగా రాజేందర్ రావు ని గెలిపించండి: ఇందుర్తిలో కాంగ్రెస్ అభ్యర్థి రాజేందర్ రావు సతీమణి రేఖ ప్రచారం

అక్షర విజేత: చిగురుమామిడి

చిగురుమామిడి మండలం లోని ఇందుర్తి గ్రామంలో కరీంనగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు సతీమణి రేఖ, కుటుంబ సభ్యులు మండల కాంగ్రెస్ నాయకులు అందే సురేష్ తో కలిసి ఇందుర్తిలో ప్రచారం చేశారు అంబేద్కర్ చౌరస్తా లో సిపిఐ నాయకులు కాంగ్రెస్ కార్యకర్తల తో రాజేందర్ రావు సతీమణి రేఖ మాట్లాడుతూ ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో రాజేందర్ రావు చేతి గుర్తుపై ఓటేసి కరీంనగర్ ఎంపీగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు ఈ నియోజకవర్గ ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు గత పాలకులు ఈ నియోజకవర్గాన్ని పట్టించుకోలేదనీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను అమలు చేసిందని ఆగస్టు 15 లోపు రైతులందరికీ రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు అన్నారు గత ఎమ్మెల్యే ఎన్నికలో చిగురుమామిడి మండలంలో మంత్రి పొన్నం ప్రభాకర్ కి నియోజవర్గంలోని అత్యధిక మెజార్టీ ఈ మండలంలో ఇచ్చారని ఇప్పుడు కూడా జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో రాజేందర్రావుకు అత్యధిక మెజార్టీ ఈ మండలం నుండి రావాలని సిపిఐ కాంగ్రెస్ నాయకులును కోరారు వారి వెంట కాంగ్రెస్ సీపీఐ



నాయకులు తదితరులున్నారు





## జిల్లా విద్యాధికారి రాధా కిషన్...
### జూన్ 5 లోపు అమ్మ ఆదర్శ పాఠశాలల్లో పనులను పూర్తి చేయాలి..



అక్షరవిజేత, పెద్ద శంకరంపేట్:
పెద్ద శంకరంపేట్. మెదక్ జిల్లాలో అమ్మ ఆదర్శ ప్రభుత్వ పాఠశాలలో జూన్ 5వ తేదీ లోపు అన్ని పనులను వెంటనే పూర్తి చేయాలని మెదక్ జిల్లా విద్యాధికారి రాధా కిషన్ అన్నారు.గురువారం పెద్ద శంకరంపేట మండల పరిధిలోని పెద్ద శంకరంపేట బాలుర ఉన్నత పాఠశాల. మూసాపేట తదితర పాఠశాలను ఆయన పరిశీలించారు.అనంతరం పెద్ద శంకరంపేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మెదక్ జిల్లాలో 562 పాఠశాలలు అమ్మ ఆదర్శ పాఠశాల కింద ఎంపిక అయ్యాయని ఈ పాఠశాలలకు మౌలిక వసతులు కల్పన కోసం 20 కోట్ల 62 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని వివరించారు.. జిల్లా కలెక్టర్ నిధులనుండి డబ్బులను విడుదల చేయడం జరిగిందన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో తాగునీరు మైనర్ రిపైర్స్. నిరుపయోగంగా ఉన్న మరుగుదొడ్లను వినియోగంలోకి తీసుకువచ్చే విధంగా పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. వీటితోపాటు విద్యుత్. బాలికల మరుగుదొడ్లు తదితర పనులను నాణ్యమైన వంతంగా చేపట్టాలన్నారు.ప్రతి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలను గ్రామస్తులే కాపాడుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వెంకటేశం విట్టల్ విజయ్ కుమార్.రామచంద్ర చారి. ఎం ఐ ఎస్ సి సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు..





అక్షర విజేత: మరికల్ /ధన్వాడబీ
నారాయణపేట మండలం జలాల్పూర్ గ్రామానికి చెందిన పలువురు బిజెపి, బీఆర్ఎస్ పార్టీల ముఖ్య నేతలు మరియు కార్యకర్తలు గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు వీరికి నియోజకవర్గ ఇన్చార్జి మాజీ డిసిసి అధ్యక్షుడు కుంభం శివకుమార్ రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు .వీరు ఆరు గ్యారెంటీలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శివ రెడ్డి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



అక్షర విజేత అలంపూర్
జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలం కొండేరు గ్రామం పోతురాజ్ శంకరమ్మ సేవాదళం ట్రస్ట్ చైర్మన్ పోతురాజు సోమనాద్రి కోదండపురం గ్రామంలో బోయపుల్లన్న అనారోగ్యం కారణంగా మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని వారి భౌతిక కాయానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఆ కుటుంబానికి గురువారం 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కాంగ్రెస్ పార్టీ ఎర్రవల్లి మండల అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, బోయ హనుమంతు, ఖాజావలి, ముష్టి రమేష్ తదితరులు మృతుని కుటుంబాన్ని పరామర్శించారు.

## బిజెపి, బీఆర్ఎస్ లను ఓడిద్దాం -కాంగ్రెసును గెలిపిద్దాం- తెలంగాణ జన సమితి



అక్షర విజేత, కొండమల్లేపల్లి.
బిజెపి, బి.ఆర్.ఎస్ లను ఓడించి ప్రజా ఆస్తులను ప్రజాస్వామ్యాన్ని కాపాడుతానని ఉపాధి కల్పనకు చర్యలు తీసుకుంటానని వాగ్దానం చేసిన ఇండియా కూటమికి చెందిన కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చి గెలిపిద్దాం అని తెలంగాణ జన సమితి దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు కర్ణకంటి కిరణ్ ఓటర్లకు విజ్ఞప్తి చేసినారు. ఈ సందర్భంగా "ఇండియా కూటమిని బలపరుద్దాం – కాంగ్రెస్ ను గెలిపిద్దాం" అనే కరపత్రమును ఆవిష్కరించినారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ బి జె పి 2014 ఎన్నికలలో 100 స్మార్ట్ సిటీలు కట్టించి ఆ స్మార్ట్ సిటీలలో 100 ఫ్యాక్టరీలు పెట్టించి సంవత్సరానికి రెండు కోట్ల యువకులకు ఉద్యోగాలు ఇస్తానని మోడీ గారు అన్నారు. 2024 వచ్చేసరికి అవన్నీ పక్కన పెట్టి మన పిల్లల పుస్తకాల 18 శాతం జీఎస్టీ పన్ను వసూలు చేస్తూ చివరికి మనం తినే బియ్యం ,పప్పు ధాన్యాలపై , జీఎస్టీ పన్ను వసూలు చేసి ప్రజలను దివాలా తీసిన మోడీ ఆర్థిక నిర్వహణ వైఫల్యం చెందారు. తాము అధికారులకు వస్తే అవినీతి అంతముందించి విదేశాల్లో ఉన్న అక్రమ దానాన్ని దేశానికి తెచ్చి ప్రతి పౌరుని ఖాతాలో 15 లక్షల రూపాయలు చొప్పున జమచేసి ఆర్థికంగా పరిపుష్టత చేకూరుస్తానని గొప్పగా చెప్పారు కానీ పైసా కూడా జమ కాలేదు అన్నారు.రాష్ట్ర విభజన చట్టంలోని ఏ ఒక్క హామీని బిజెపి అమలు చేయలేదు. కృష్ణ జలాలలో తెలంగాణకు న్యాయంగా దక్కాల్సిన వాటాను దక్కకుండా చేస్తూ తెలంగాణ రైతులకు తీవ్రమైన నష్టం కలగజేశారు. మరోవైపు తెలంగాణ చరిత్రను వక్రీకరించి ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ లబ్ధి పొందాలని చూస్తున్నారు కేసీఆర్ ఎన్నో అడ్డదారులు తొక్కి విచ్చలవిడిగా డబ్బులు కుమ్మరిచ్చి కొన్ని సీట్లు సంపాదించి కేంద్ర ప్రభుత్వంతో బేరాలు ఆడి తమ గత 10 సంవత్సరాల్లో లో చేసిన అక్రమాల నుండి కుంభకోణాల నుండి రక్షణ పొందడానికి ప్రయత్నిస్తున్నారు .బిఆర్ఎస్ గెలుపు తెలంగాణకు ఏ విధంగా ఉపయోగపడలేదు. మోడీ గారి ప్రభుత్వం రైతు రుణమాఫీ చేయలే కానీ కార్పొరేట్ల సంస్థలకు మాత్రం 25 లక్షల కోట్ల రూపాయల రుణం మాఫీ చేశారు. బీసీ ని అని చెప్పుకునే ప్రధాన మంత్రి బీసీ కులగణన ఎందుకు చేపట్టడం లేదు మరియు బీసీ లకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఎందుకు కల్పించటం లేదో సమాధానం చెప్పాలి అని డిమాండ్ చేశారు. 2014లో 5.4% గా ఉన్న నిరుద్యోగం 20 23 డిసెంబర్ నాటికి 8.7% పెరిగింది.కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పది లక్షల ఉద్యోగ ఖాళీలు ఇప్పటివరకు భర్తీ చేయలేదు ప్రభుత్వ సంస్థల ప్రైవేటీకరణతో మరిన్ని ఉద్యోగాలు పోయాయి.దేశంలో డిగ్రీ పీజీ చదివిన ప్రతి ముగ్గురిలో ఒకరు ఉద్యోగం లేక ఖాళీగా ఉన్నారు. భావితరాలకు బ్రతుకు భరోసానిచ్చే భారత రాజ్యాంగ విలువలను కాపాడే ప్రజాస్వామ్యానికి జీవం పోసే రాజకీయాలను తెస్తున్న ఇండియా కూటమి గెలుపు ఇవాళ అందరికీ అవసరం. అందుకే ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం అని విజ్ఞప్తి చేసినారు.ఈ కార్యక్రమంలో జంగిటి సత్యనారాయణ, సిద్దు , వెంకటయ్య, హేము నాయక్ , ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమైంది

**-బిఆర్ఎస్, బిజెపి పార్టీలు రెండవ స్థానం కోసం పోటీ పడుతున్నాయి**

**-కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని నమ్మిన ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారు**

**-చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



అక్షర విజేత,చొప్పదండి:
చొప్పదండి నియోజకవర్గం లోని గంగాధర మధురానగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ర్యాలపల్లి ఎంపిటిసి అట్ల రాజిరెడ్డి తో పాటు 200 మంది కి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే సత్యం ఈ సందర్భంగా శాసనసభ్యులు మేడిపల్లి సత్యం మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమైంది. అని కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని నమ్మకంతో ఉన్న ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్రావును గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారు.బిఆర్ఎస్,బిజెపి పార్టీలు రెండో స్థానం కోసం పోటీ పడవలసిందే.ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేసి తీరుతుంది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో చొప్పదండి నియోజకవర్గాన్ని రోల్ మోడల్ గా తీర్చిదిద్దాము.కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పని చేసే కార్యకర్తలకు సముచిత గౌరవాన్ని కల్పిస్తాం.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామాల్లో గడపగడపకు వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలి.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, వైస్ ఎంపీపీ రాజగోపాల్ రెడ్డి, వెలిచాల తిర్మల్ రావు,పడితపల్లి కిషన్,బుర్గు గంగన్న,అట్లా శేఖర్ రెడ్డి, కర్ణాకర్,కొల ప్రభాకర్ ,సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ పెద్ది శంకర్ కాంగ్రెస్ లో చేరిక





అక్షర విజేత,చొప్పదండి:
కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలంలోని చాకుంట గ్రామ మాజీ సర్పంచ్ పెద్ది శంకర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా పెద్ది శంకర్ మాట్లాడుతూ చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం సూచన మేరకు రాజేందర్ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరాలని పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారని తెలిపారు కాంగ్రెస్ పార్టీలో చేరిన అతను పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని అలాగే కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గెలుపుకు కృషి చేస్తానని పెద్ద శంకర్ తెలిపారు ఈ కార్యక్రమంలో చొప్పదండి పట్టణ అధ్యక్షుడు ముద్దం తిరుపతి గౌడ్ మండల ఉపాధ్యక్షుడు సంబోజి సునీల్ తదితరులు పాల్గొన్నారు

## జమియాత్ ఉలేమా ఎ హింద్ మండల అధ్యక్షుడినీ సన్మానించిన అంబేద్కర్ అవార్డు గ్రహీత పెరుమాళ్ళ వినోద్ కుమార్.



అక్షర విజేత, కొండమల్లేపల్లి.
కొండమల్లేపల్లి మండల కేంద్రానికి చెందిన ముస్లీం మత పెద్ద మౌలానా నజీర్ ఖాస్మి జమియాత్ ఉలేమా ఎ హింద్ మండల అధ్యక్షు డిగా ఐదవ సారి ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్బంగా పెరుమాళ్ళ వినోద్ కుమార్ శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. వినోద్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ముస్లీంలను చైతన్య పరుచుటలో మౌలానా కృషి ఎంతో ఉందని కొనియాడారు. ఇక పైన కూడా ముస్లింలను సామాజిక విద్య, వైద్య, ఆర్థిక, రంగాలలో చైతన్య వంతం చేయడంలో ఎంతో కృషి చేస్తూ ఇంకా సమాజం లో ఎన్నో ఉన్నత పదవులు పొంది సమాజ సేవచేస్తు స్ఫూర్తిదాయకంగా నిలవాలన్నారు

## కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు, ఎంపీ అభ్యర్థి గెలుపే లక్ష్యం....
### కండువా కప్పి పార్టీలోకి స్వాగతించిన పేట ఎమ్మెల్యే...



అక్షర విజేత,:మరికల్/ధన్వాడబీ
నారాయణపేట జిల్లా ధన్వాడ మండల కేంద్రంలోని గున్ముక్ల గ్రామంలో గురువారం ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి సమక్షంలో బి ఎస్ పి పార్టీ యువకులు మహిళలు, సంఘాల నాయకులు భారీ ఎత్తున 100 మందితో బి ఎస్ పి నాయకుడు జి.వెంకట్ రాములు సమక్షంలో, కాంగ్రెస్ పార్టీలోకి చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ విషయమై వారు మాట్లాడుతూ దేశం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీకే తమ అమూల్యమైన ఓటును వేసి గెలిపించాలని వారు ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ విషయమై వారు మాట్లాడుతూ దేశం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీకే తమ అమూల్యమైన ఓటును వేసి గెలిపించాలని వారు ప్రజలను కోరారు.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
శుక్రవారం మే 3,2024

# అభివృద్ధిని చూసి ఓటెయ్యండి

## ఎంపీపీ పాండు గౌడ్, జడ్పీటీసీ మంగమ్మ రామచంద్రం





అక్షర విజేత గజ్వేల్:– (మార్కుక్ ) సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం ఇప్పలగూడెం గ్రామంలో ఉపాధి హామీ పథకం పని వద్ద మెదక్ పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కి మద్దతుగా ఉండాలని కోరుతూ బిఆర్ఎస్ పార్టీ కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించిన ఎంపీపీ పాండు గౌడ్, జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ భారతదేశంలో గజ్వేల్ కి గుర్తింపు తీసుకువచ్చింది ముమ్మాటికి కేసీఆర్ అని అలాంటి కెసిఆర్ ఈ పార్లమెంట్ ఎన్నికలలో మన మెదక్ అభివృద్ధికై ప్రశ్నించే గొంతుకగా ఉన్నత చదువులు చదివిన వెంకట్ రామ్ రెడ్డి ని ఎన్నికల్లో నిలబెట్టడం జరిగిందని,భారీ మెజారిటీతో గెలిపించుకునే నైతిక బాధ్యత మనందరిపై ఉందని ప్రజలను కోరారు. కెసిఆర్ అన్ని విధాలుగా ఆలోచించి విద్య వ్యవస్థ పై ఎంతో అనుభవం కలిగిన వెంకట్ రామ్ రెడ్డి ని మన పార్లమెంట్ అభ్యర్థిగా బిఆర్ఎస్ పార్టీ తరపున నిలబెట్టారని అంతే నమ్మకంతో ఈ ఎన్నికల్లో మనం వెంకట్ రామ్ రెడ్డి నీ గెలిపించుకోవాలని,తన సొంత నిధులతో 100 కోట్లతో పివిఆర్ ట్రస్ట్ ని ఏర్పాటు చేసి బడుగు బలహీన వర్గాలకు, మరియు ఉన్నత చదువులు చదువుకోవాలని పట్టుదల ఉన్నవారికి ఉచిత విద్య,కోచింగ్ సెంటర్లు మరియు ఉచిత వైద్యం అందిస్తానని తెలుపడం అభినందనీయమని అన్నారు. ఇవన్నీ విషయాలు దృష్టిలో పెట్టుకొని ప్రజలందరూ వాస్తవ విషయాలను గ్రహించి వెంకట్ రామ్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ప్రజలకు విన్నపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు మ్యకల కనకయ్య ముదిరాజ్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కృష్ణ యాదవ్,మాజీ వంటిమామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బబ్బురి రాందాస్ గౌడ్, తాజా మాజీ సర్పంచ్ చాడ ప్రసన్న సుధాకర్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ రాజు, మంద నర్సారెడ్డి, సిద్ధారెడ్డి, సంతోష్,బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహలింగాపురం గ్రామంలో పార్లమెంట్ ఎన్నికల గడపగడప ప్రచారం.



అక్షరవిజేత, శంకర్ పల్లి

చేవెళ్ల అసెంబ్లీ ఇన్చార్జ్ పామేనా భీమ్ భరత్ ఆధ్వర్యంలో ప్రచారం, భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించి కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులను, గ్రామ ప్రజలను కార్యకర్తలను నాయకులను ఉద్దేశించి. ఈ సారి ఎన్నికల్లో తెలంగాణా రాష్ట్రం లో మాదిరిగానే దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ విజయ కేతనం ఎగరేస్తున్న నేపథ్యం లో అత్యంత భారీ మెజారిటీ తో చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి నీ పార్లమెంట్ కు పంపాల్సిన బాధ్యత ను ప్రతి కాంగ్రెస్ అభిమాని, కార్యకర్త, నాయకులు తీసుకోవాలని పిలుపు నిచ్చారు.గత పదేళ్లుగా ప్రజలను దోచుకున్న దుష్ట బీజేపీ పాలనను గద్దె దించి ప్రజా శ్రేయస్సు కోరే కాంగ్రెస్ కు ప్రజలు అధికారం కట్ట బెట్టడానికి సిద్ధంగా ఉన్న నేపథ్యం లో ప్రతి కార్యకర్త ప్రజల్లోకి వెళ్లి తెలంగాణ లో అధికారం లోకి వచ్చిన మూడు నెలల నుంచి జరుగుతున్న సంక్షేమ పరిపాలనను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రతి ఒక్కరి విలువైన ఓటును కాంగ్రెస్ వైపు మల్లించే దిశగా కష్టపడి పనిచేయాల్సిన ఆవశ్యకతను ఆయన వివరించారు. గత డెబ్బై ఏళ్ల లో కాంగ్రెస్ చేసిన అభివృద్ది ని సంక్షేమాన్ని నాశనం చేసి దేశాన్ని దివాళా తీయించిన బీజేపీ దుష్ట పాలనను అంత మొందించి, ప్రజా సంక్షేమ అభివృద్ధి కోసం పాటుపడే కాంగ్రెస్ కు అధికారం లోకి తీసుకుని రావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు జనార్దన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు ఉదయ్ మోహన్ రెడ్డి, చేవెళ్ళ నియోజక వర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెంట రెడ్డి, మహిళా అధ్యక్షులు, మహిళా సభ్యులు, గ్రామ అధ్యక్షులు, సర్పంచ్లు, మాజీ సర్పంచ్లు ఎంపిటిసి లు, స్థానిక నాయకులు, జెడ్పిటిసిలు, సీనియర్ నాయకులు కార్యకర్తలు, మహిళా నాయకులు అభిమానులు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చఅధ్యక్షులు, మహిళా సభ్యులు, గ్రామ అధ్యక్షులు, సర్పంచ్లు, మాజీ సర్పంచ్లు ఎంపిటిసి లు, స్థానిక నాయకులు, జెడ్పిటిసిలు, సీనియర్ నాయకులు కార్యకర్తలు, మహిళా నాయకులు అభిమానులు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసారు..

# కేంద్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమె కాంగ్రెస్ పార్టీకి అండగా ఉందాం

**-జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జీ సరిత.**

**-రాజ్యాంగ పరిరక్షణకు సమాజంలోని ప్రతి ఒకరి బాధ్యత.**

**-నాగర్‌కర్నూల్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు రవి**



అక్షర విజేత జోగులాంబ గద్వాల ప్రతినిధి

పది సంవత్సరాలు అవినీతి అక్రమాలకు పాల్పడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించి కాంగ్రెస్ పార్టీని గెలిపించి రాహుల్ గాంధీని ప్రధాని చేయుటకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని నాగర్ కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి మల్లు రవి అన్నారు. గురువారం జోగులాంబ గద్వాల్ జిల్లా గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండలం బిజ్వారం, అమరావాయి,ఎల్కూర్,పాల్వాయి గ్రామాలలో జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత అధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి నిర్వహించిన రోడ్ షో కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి, సినీనటి దివ్య వాణి హాజరై ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పది సంవత్సరాలు ప్రజలను మోసం చేస్తున్న మోడీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం మళ్ళీ వస్తే రాజ్యాంగం మారుస్తుందని, రిజర్వేషన్లు తీసేస్తుందని కాంగ్రెస్ గవర్నమెంట్ వస్తే మీ హక్కులను, రాజ్యాంగన్ని పరిరక్షిస్తుందన్నారు. ఎస్సీ, ఎస్టీ వాటి ఉప కులాలకు ఫైనెన్స్ కార్పొరేషన్ పెట్టి అభివృద్ధి చేస్తామన్నారు. ఆగస్టు 15లోపు రైతు రుణ మాఫీ చేస్తా అని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు, రేవంత్ రెడ్డి మాట ఇచ్చారు అంటే కచ్చితంగా అమలు చేస్తాడన్నారు.

దానికోసం దేశంలో రాహుల్ గాంధీ ప్రధాని కావడానికి ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అధిక మెజార్టీ ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ జెడ్పి చైర్మన్ బండారి భాస్కర్, ఓబిసి జిల్లా అధ్యక్షుడు నల్లారెడ్డి, మధుసూదన్ బాబు, అమరావాయి కృష్ణారెడ్డి, బిజ్వారం శ్రీనివాస్ రెడ్డి, అల్వాల రాజశేఖరరెడ్డి,గోవింద్, గోకారన్న,సత్యరెడ్డి,ఎల్కూర్ తిమ్మప్ప, నర్సింహులు,పాల్వాయి భాస్కర్ రెడ్డి, అయ్యప్ప, ముని,ధోని ఆంజనేయులు, తిమ్మప్ప, గోపాల్ తదితరులు ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.

# హామీల పేరుతో ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ హామీలు నెరవేర్చటంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం



అక్షరవిజేత, వికారాబాద్

హామీల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. గురువారం మాజీ మంత్రివర్యులు, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి చేవెళ్ళ,పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్, వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్" వికారాబాద్ నియోజకవర్గం ఇంచార్జి కార్తీక్ రెడ్డి ధారూర్ మండల కేంద్రంలోని స్టార్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ధరూర్ మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశం లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో భాగంగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్" మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావటానికి ఇష్టం వచ్చినట్లు హామీలు గుప్పించారని అన్నారు.తెలంగాణలో18 ఏళ్లు నిండిన మహిళలకు అందరికి రూ. 2500/–, విద్యార్థులకి స్కూటీ లు ఇస్తామని చెప్పి మోసం చేసిందన్నారు.రైతుల రుణాలు మాఫీ చేస్తామని, రూ.15 వేలతో ఆర్థిక భరోసా కల్పిస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయంకుండా రైతులని మోసం చేస్తుందన్నారు. కల్యాణ లక్ష్మి/షాదీముబారక్ కి అదనంగా తులం బంగారం ఇస్తామని చెప్పిన ప్రభుత్వం దాని ఊసే ఎత్తటం లేదన్నారు.హామీలు నెరవేర్చటం లో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి రోజు కరెంటు కష్టాలతో ప్రజలని, రైతులని ఇబ్బందులకి గురించేస్తుందన్నారు.ఎన్నికల్లో ఓటు అడిగేందుకు వచ్చే కాంగ్రెస్ పార్టీ నాయకుల 6 గ్యారంటీల అమలు ఏమైందని నిలదీయాలన్నారు.ప్రజలని మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పటానికి వచ్చే ఎన్నికల్లో ప్రజల పక్షాన ఉండే బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ని భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి, ధారూర్ మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, పి ఎ సి ఎస్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సంతోష్ కుమార్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాములు, వైస్ చైర్మన్ అంజయ్య నాయకులు వెంకటయ్య, రాజు గుప్తా, కావలి అంజయ్య, రవీందర్ రెడ్డి, బాలు నాయక్ రహమతుళ్ళ ఖాన్, విజయ్ కుమార్ యూత్ ప్రెసిడెంట్ జైపాల్ రెడ్డి, ఎస్ టి సెల్ దేవేందర్, ఎస్సీ సెల్ నర్సిములు, టౌన్ ప్రెసిడెంట్ యాత్ర గౌడ్, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్

# బిఆర్ యస్ అభ్యర్థి ప్రవీణ్ కుమార్ ను భారీ మెజార్టీ తో గెలిపించాలి.

## ఎమ్మెల్యే విజయుడు, ఎమ్మెల్సీ జిల్లా వెంకట్రామిరెడ్డి



అక్షర విజేత అలంపూర్

రాబోవు పార్లమెంటు ఎన్నికల్లో నాగర్ కర్నూల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే విజయుడు ఎమ్మెల్సీ చర్ల వెంకట్రామిరెడ్డి అన్నారు.జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండల కేంద్రంలో రెడ్డి ఫంక్షన్ హాల్లో గురువారం బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఐజ మండల ఇన్చార్జి వావిలాల రంగారెడ్డి అధ్యక్షతన జరిగినటువంటి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే విజయుడు, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలు ఉద్దేశించి వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ తరపున నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కి అధిక మెజారిటీ రావడానికి అలంపూర్ నియోజకవర్గం, గద్వాల్ నియోజకవర్గం నుండి భారీ మెజార్టీ రావడానికి ప్రతీ కార్యకర్త కృషి చేయాలని ఎమ్మెల్యే విజయుడు ఎమ్మెల్సీ చ.ల్లా వెంకటరామిరెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు


# ఇంటింటి ప్రచారాన్ని వేగవంతం చేయండి ఎమ్మెల్యే జిఎంఆర్ అమీన్పూర్ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులతో సమావేశం



అక్షర విజేత పటాన్చెరు

బిఆర్ఎస్ పార్టీ మెదక్ పార్లమెంట్ సభ్యులు శ్రీ వెంకటరామిరెడ్డి గారికి మద్దతుగా ఇంటింటి ప్రచారాన్ని వేగవంతం చేయాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పార్టీ శ్రేణులకు సూచించారు. గురువారం ఉదయం అమీన్పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన మున్సిపల్ పరిధిలోని ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులతో ఎమ్మెల్యే జిఎంఆర్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ పరిధిలో నిర్వహిస్తున్న పార్టీ ప్రచార శైలిని అడిగి తెలుసుకున్నారు. బూత్ స్థాయి సమావేశాల ద్వారా కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ.. ఉదయం సాయంత్రం ఇంటింటి ప్రచారం నిర్వహించాలని కోరారు. గత నాలుగేళ్లలో మున్సిపల్ పరిధిలో చేపట్టిన అభివృద్ధిని ఓటర్లకు వివరించడంతోపాటు.. అధికార కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను వివరించాలని కోరారు. హాజరైన మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి గారు, వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, మున్సిపల్ అధ్యక్షులు బాల్ రెడ్డి, కౌన్సిలర్ కృష్ణ, మంజుల ప్రమోద్ రెడ్డి, కొల్లూరు చంద్రకళ గోపాల్ , నవనీత జగదీష్, బాయిని బాలమణి బాలరాజ్, కో ఆప్షన్ సభ్యులు తల్లారి రాములు,యునుస్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నల్ల రవీందర్ రెడ్డి,కాటా రాజు గౌడ్, తుమ్మల ప్రభాకర్ రెడ్డి, కొల్లూరు యాదగిరి, దాస్ యాదవ్ సత్యనారాయణ గౌడ్, నల్ల మాధవరెడ్డి, మహేందర్ రెడ్డి, ఆంజనేయులు, చౌటకూరి సురేందర్ రెడ్డి, చౌటకూరి మైపాల్ రెడ్డి, సత్యనారాయణ, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఈ నెల మూడున జాబ్ మేళా



అక్షర విజేత కామారెడ్డి బ్యూరో.

కామారెడ్డి జిల్లా కేంద్రంలోఈనెల 3న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఐటిఐ ప్రిన్సిపల్ శ్రీనివాస్ తెలిపారు. పట్టణంలోని శ్రావణి ఐటిఐ కాలేజీలో జాబ్ మేళా ఉంటుందని చెప్పారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ, ఐటిఐ చదివిన నిరుద్యోగులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పలు కంపెనీలకు చెందిన ప్రతినిధుల ఆధ్వర్యంలో జాబ్ మేళా కొనసాగుతుందని, పూర్తి వివరాలకు సెల్ నెంబర్9989982929 ను సంప్రదించాలని ఆయన వెల్లడించారు.

అక్షర విజేత NEWS

నిజం నిర్భయం నిష్పక్షం

SUBSCRIBE ENABLE NOTIFICATION




# ఎన్నికల సన్నాహక సమావేశం ఏర్పాటుకు పరిశీలన



అక్షరవిజేత బయ్యారం

రానున్న పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధం చేసేలా కాంగ్రెస్ అధిష్టానం రంగంలో దిగింది.ఈ మేరకు పార్లమెంటు స్థానాల వారీగా నేతలతో సమావేశాలు నిర్వహిస్తున్నారు.ఈ క్రమంలో మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో గల బయ్యారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశం ఏర్పాట్లు కొరకు వేదికను చేసుకోవడానికి స్థానిక పోలీస్ స్టేషన్ ఎదురుగా గల గ్రౌండ్ ను గురువారం పరిశీలించారు.ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.మే4నా నిర్వహించే సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథులుగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరవుతున్నట్లు వారు తెలిపారు.పార్టీ శ్రేణులు సైనికుల వలె పనిచేసి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలు వంద రోజుల్లో అమలు విషయాన్ని ప్రజలలోకి తీసుకెళ్లాలని మరింత అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ చేతి గుర్తుకు ఓటు వేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కంబాల ముసలయ్య,పిఎసిఎస్ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి,జిల్లా కార్యదర్శి ముల్కురి వీరారెడ్డి,మాజీ ఎంపీపీ అడ్వకేట్ గుగులోత్ కిషన్ నాయక్,మాజీ వైస్ ఎంపీపీ వేల్పుల శ్రీనివాస్ గ్రామ శాఖ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి,జిల్లా ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు బానోత్ రాము నాయక్,రాసమల్ల నాగేశ్వరరావు,పగడాల శ్రీను,వెంకటపతి,చల్ల గోవర్ధన్,అభిరామ్ తదితరులు పాల్గొన్నారు.

## పెరిగిన పోలింగ్ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## రిటర్నింగ్ అధికారి రాజీవ్ గాంధీ హనుమంతు



అక్షర విజేత, నిజామాబాద్

ప్రతినిధి : వేసవి తీవ్రత, పట్టణ ప్రాంతాల్లో ఓటింగ్ తక్కువగా నమోదు కావడం వంటి అంశాలను దృష్టిలో పెట్టుకుని, వివిధ వర్గాల వారి అభ్యర్థన మేరకు ప్రస్తుత పార్లమెంటు ఎన్నికల్లో పోలింగ్ సమయాన్ని ఒక గంట పెంచుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసిందని నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. ఈ నెల 13న జరుగనున్న పోలింగ్ సందర్భంగా పెంచిన సమయం అందుబాటులో ఉంటుందని సూచించారు. వాస్తవానికి సాధారణ ఎన్నికల్లో పోలింగ్ సమయం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉండగా, ఈసారి మాత్రం ప్రస్తుత పార్లమెంటు ఎన్నికల్లో పోలింగ్ సమయాన్ని భారత ఎన్నికల సంఘం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పెంచిందని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ సమయం పెంపు వల్ల ఉద్యోగులు, వ్యాపారస్తులు, కార్మికులు, అన్ని వర్గాల ప్రజలు ఓటింగ్ ప్రక్రియలో అధిక సంఖ్యలో పాల్గొని ఓటు హక్కును వినియోగించుకునేందుకు మరింత వెసులుబాటు లభించిందని అన్నారు. పెంచిన పోలింగ్ సమయాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకుని, ప్రతి ఓటరు ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.

## నాలుగు శాసనసభ నియోజకవర్గాలకు ఈవీఎం యూనిట్ల కేటాయింపు



అక్షర విజేత సిద్దిపేట

లోక్ సభ ఎన్నికల నిర్వహణకు అవసరమైన అదనంగా ఎలక్షన్ కమిషన్ నుంచి జిల్లాకు వచ్చిన 2498 ఈవీఎం బ్యాలెన్సింగ్ యూనిట్లను గురువారం కలెక్టర్ కార్యాలయంలో పొలిటికల్ పార్టీల ప్రతినిధి సమక్షంలో జిల్లా ఎన్నికల అధికారి ఎం.మను చౌదరి సప్లమెంటరీ ర్యాండమేజేషన్ నిర్వహించి జిల్లాలో 4 శాసనసభ నియోజకవర్గాలకు హుస్నాబాద్ కు 380, సిద్దిపేటకు 682, దుబ్బాకకు 632, గజ్వేల్ కు 804 బ్యాలెన్స్ యూనిట్లను కేటాయించారు.

# ప్రజలను మోసం చేసే పార్టీలకు ఓటుతో గుణపాఠం చెప్పాలి. బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు.



అక్షర విజేత అలంపూర్

ప్రజలను మోసం చేసే రాజకీయ పార్టీలకు గుణపాఠం చెప్పాలని బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు అన్నారు.లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఇటిక్యాల మండల పరిధిలోని ఉదండాపురం, సాతర్ల, వావిలాల గ్రామాలలో బీఎస్పీ పార్టీ తరపున ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ముఖ్యమైన బహుజన్ సమాజ్ పార్టీ నాయకులను, కార్యకర్తలను కలిసి ఎన్నికలపై చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇచ్చిన ఓటు హక్కు ద్వారా ప్రజలను మోసం చేసే కాంగ్రెస్, బిజెపి, బీఆర్ఎస్ లాంటి పార్టీలకు గుణపాఠం చెప్పాలన్నారు. ఎన్నికలు ఉన్నప్పుడే ప్రజల ముందుకు వచ్చి శూష్క హామీలను వాగ్దానాలను ఇచ్చే రాజకీయ పార్టీలను ప్రశ్నించాలన్నారు. విద్య, వైద్యం, ఉపాధి ఇవ్వని ప్రభుత్వాలను గద్దెదింపాలన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంటులో బహుజన్ సమాజ్ పార్టీ అభ్యర్థి బీసమొల్లా యేసేపు కు మద్దతునిచ్చి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వావిలాల భాస్కర్, ఉదండాపురం భాస్కర్, ఇసాక్ మరియు ఇతరులు పాల్గొన్నారు.

## దామరకుంటలో బిజెపి కార్నర్ మీటింగ్



అక్షర విజేత గజ్వేల్ :-(మార్కుక్ )

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల్ దామరకుంట గ్రామంలో బుధవారం సాయంత్రం సాయి రెడ్డి రాంరెడ్డిఆధ్వర్యంలో బిజెపి ఇంటింటి ప్రచారంలో భాగంగా కార్నర్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎల్లురామిరెడ్డి బిజెపి సీనియర్ నాయకులు అసెంబ్లీ కన్వీనర్ సాయిబాబా పాల్గొన్నారు .ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎల్లు రామిరెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ దేశంలో మరోసారి అధికారంలోకి రాబోతుందన్నారు. నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో భారతదేశంలో విశ్వ గురువుగా అభివృద్ధి చెందిందన్నారు. అదేవిధంగా భారతదేశం పచ్చగా పది కాలాలు ఉండాలంటే యువత అభివృద్ధి చెందాలంటే భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావాలన్నారు అంతే కాకుండా కరోనాకాలంలో ప్రపంచ దేశాలకు కరోనా టీకాలు అందించి విశ్వ గురువు అనిపించుకుంది అని అన్నారు అందుకే ఈ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావు ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు సాయి రెడ్డి రామిరెడ్డి, సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి సింగం సత్తయ్య, ఉపాధ్యక్షులు తాడూరి మహేష్ గౌడ్ ,కొమురయ్య యాదవ్ ప్రధాన కార్యదర్శి ఆర్కేసింగ్ ,మాజీ అధ్యక్షులు రమేష్ గుప్తా మరియు బిజెపి నాయకులు కుంట సత్యం, దామరకుంట బూత్ అధ్యక్షులు బోయిని రాజు, సిహెచ్ రాజు, ఓబీసీ మోర్చా అధ్యక్షులు గోపాల్ ,బీసీ మోర్చా అధ్యక్షులుపంజా మధు, కార్యదర్శి మహేందర్, వివిధ గ్రామాల భూత్ అధ్యక్షులు,ఎన్ వెంకటేష్ ,సిహెచ్ నరసింహులు, ఆంజనేయులు ,గుట్ట కింది మల్లేశం, %u%. రాములు, %=%. ఐ లేని %జు% బాలరాజు, శీను, పత్తి మల్లేష్బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గాలకు బ్యాలెట్ యూనిట్ల తరలింపు

## పర్యవేక్షించిన కలెక్టర్, అదనపు కలెక్టర్



అక్షర విజేత, నిజామాబాద్

ప్రతినిధి : పార్లమెంటు ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా కట్టుదిట్టమైన భద్రత నడుమ గురువారం జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోడౌన్ నుండి నిజామాబాద్ పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలోని ఆయా అసెంబ్లీ నియోజకవర్గాలకు అదనపు బ్యాలెట్ యూనిట్లు తరలించారు. రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ ల పర్యవేక్షణలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పకడ్బందీ ఏర్పాట్ల నడుమ తరలింపు ప్రక్రియ నిర్వహించారు. అంతకుముందు ఈసీఐఎల్ ఇంజినీర్ల బృందంచే బ్యాలెట్ యూనిట్ల ప్రాథమిక పరిశీలన (ఎఫ్.ఎల్.సి) ప్రక్రియ జరిపించారు. అనుబంధ ర్యాండమైజేషన్ చేపట్టి, ఆ జాబితాను అనుసరిస్తూ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాలకు బ్యాలెట్ యూనిట్లను తరలించారు. ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా ఈ.సీ సూచనలకు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా తరలింపు జరిగేలా కలెక్టర్, అదనపు కలెక్టర్ పకడ్బందీ పర్యవేక్షణ జరిపారు. కలెక్టర్ వెంట ట్రైనీ కలెక్టర్ సాకేత్, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, సాత్విక్ తదితరులు ఉన్నారు.

# ఓటరు చైతన్యంపై పాట - 'ఓటు వెయ్' -



అక్షర విజేత సిద్దిపేట

లోకసభ ఎన్నికల్లో భాగంగా జిల్లాలో ఓటింగ్ శాతం పెంచేందుకు సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ (స్వీప్ ) ప్రోగ్రామ్ కార్యకలాపాల్లో గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కలెక్టర్ చాంబర్ లో గజ్వేల్ పట్టణానికి చెందిన రాయరావు విశ్వేశ్వర రావు స్వయంగా రచన మరియు స్వర కల్పనలో రూపుదిద్దుకున్న ఓటరు చైతన్య పాట – "ఓటు వేయ్" అనే పాట ఆడియో ఆవిష్కరణ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం. మనుచౌదరి చేతుల మీదుగా జరిగింది.

కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో ఓటింగ్ శాతం పెంచేందుకు పెద్ద ఎత్తున పలు రకాల సోషల్ మీడియాలో ఈ పాటను ప్రచారం చేయ్యాలని సూచించారు. స్వీప్ కార్యకలాపాలు కూడా నైతిక ఓటింగ్‌కు సంబంధించి ఓటర్లకు అందుబాటులో ఉన్న వివిధ ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ సౌకర్యాల గురించి తెలియజేయడానికి ఉద్దేశించబడ్డాయి, ఓటు వేయడం ఎలా, ఎన్నికల సమయంలో అవినీతి పద్ధతులను నిరోధించడానికి ఎన్నికల యంత్రాంగానికి ఎలా సహాయం చేయాలి. సాధారణ ఓటర్లకు అవగాహన కోసం, స్వీప్ కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా స్వీప్ నోడల్ అధికారి జయదేవ్ ఆర్యా, జిల్లా మాస్టర్ ట్రైనర్ అయోధ్య రెడ్డి, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.అనంతరం కలెక్టరేట్ ప్రక్కన గల ఈవీఎం గోదాంలో జరుగుతున్న ఈవీఎం మీషన్ ల ఫస్ట్ లెవల్ చెకింగ్ పనులను జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి తో కలిసి జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.

## వెంకట్రాంరెడ్డి గెలుపును ఎవరు ఆపలేరు

### బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రిప్పల స్వామి ముదిరాజ్‌లి

### ముద్దాపూర్ గ్రామంలో ఇంటింటి ప్రచారం



అక్షర విజేత గజ్వేల్ :-

సిద్దిపేట జిల్లా కుకునూరు పల్లి మండలం ముద్దపుర్ గ్రామం లో బీఎస్ఆర్ పార్టీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకట్రాం రెడ్డి,మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది.మెదక్ లో జరిగిన అభివృద్ధి మొత్తం బీఆర్ఎస్ తోనే జరిగింది .గత ప్రభుత్వం చేసిన కుల సంఘాలు నూతన గ్రామ పంచాయతిలు కొత్త జిల్లాలు, మండలు క్రీడ ప్రాంగణాలు పార్కు లు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరిగినవి, కాంగ్రెస్ బీజేపీ నాయకులు చెపుతున మాటలు నమోదుఅని గడపగడపకు తిరుగుతూ కరపత్రాలను పంచుతూ ప్రచారం నిర్వహించారు.కారు గుర్తు కు ఓటు వేసి మెదక్ అభ్యర్థి ని ప్రజాప్రతినిధులు ప్రజలను కోరారు. ప్రజల నుండి మంచి స్పందన వచ్చిందని కారు గుర్తుకు ఓటు వేస్తామని ప్రజలు అన్నారని అన్నారు.ఈ కార్యక్రమని ఉద్దేశించి గ్రామ అధ్యక్షులు రిప్పల స్వామి ముదిరాజ్ మాట్లడుతూ పార్లమెంట్ రేపు జరుగబోయే ఎన్నికల లో మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకట్రాం రెడ్డి, గెలువు ఖాయంఅన్ని అన్నారు.కాంగ్రెస్ 100 అబద్ధాలు చెప్పి గద్దెనెక్కిందని,మహాలక్ష్మి పథకం ద్వారా 2500 రూపాయలు. కళ్యాణ లక్ష్మి 1 లక్ష రూ.లతో పాటు తులం బంగారం. 500 రూ.లకే..గ్యాస్ సిలిండర్. 2 లక్షలు రుణ మాఫీ. చేస్తామని చెప్పి ఇవ్వలేదుఅని అన్నారు. కాంగ్రెస్ అడుగుపెట్టగానే కరువు వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో పాస్ వైస్ చైర్మన్ అమరేందర్, మాజి ఎంపిటిసి కొల సద్గుణ చిన్న వేంకట్ రెడ్డి అదిరాములు, మంద మహేశ్, జైపాల్ రెడ్డి,గౌటి సంపత్,కొల శ్రీను, ఎంపిటిసి భూముల గౌడ్, శంకర్, గోడుగు కిషన్,గుండు నర్సింలు, సాయి,శ్రీను, చందు, శ్రీకాంత్,అరుణ్, అంజనేయులు,ప్రభాకర, నరేష్,మల్లం ఐలయ్య, స్వామి,బి ఆర్ ఎస్ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





అక్షర విజేత NEWS

SUBSCRIBE ENABLE NOTIFICATION

విజేత

శుక్రవారం మే 3,2024

హైదరాబాద్

## కాశీలో శ్రీ మహా రుద్ర యాగం నిర్వహించిన మర్కుక్ గ్రామ పురోహితులు





అక్షర విజేత గజ్వేల్:-(మార్కుక్ )
సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల కేంద్రం గ్రామ పురోహితులు బ్రహ్మ శ్రీ అప్పాల మాధవ శర్మ,దేశాయి కార్తిక్ శర్మ శ్రీ మహాలింగార్చన సేవా పరిషత్ ఆధ్వర్యంలో శ్రీ మహా రుద్ర యాగం కాశీలో నిర్వహించారు.లోక కళ్యాణాన్ని కోరుకుంటూ జగత్ కళ్యాణ కారకుడైన శ్రీ అన్నపూర్ణ విశాలాక్షి సమేత కాశీ విశ్వనాథుడి సన్నిధిలో శ్రీశ్రీశ్రీ భావానంద భారతి స్వామి వారి సంపూర్ణ ఆశీస్సులతో శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి వారి అనుగ్రహముతో శ్రీ మహా రుద్ర యాగం కార్యక్రమాన్ని 2వ తేదీ మే గురువారము ప్రారంభించినారు.ఈ కార్యక్రమము 6వ తేదీ మే సోమవారం వరకు ఐదు రోజులు వరకు నిర్వహించబడునని గ్రామ పురోహితులు బ్రహ్మశ్రీ అప్పాల మాధవ శర్మ,దేశాయి కార్తిక్ శర్మ తెలిపినారు.ఇంతటి మహదవకాశాన్ని తమకు ప్రసాదించినందుకు ఆ కాశీ విశ్వేశ్వరుడిని లోకాన్ని చల్లగా చూడమని ప్రార్థించినారు.

## ఎమ్మెల్యే కోరం కనకయ్యకు పితృవియోగం



అక్షరవిజేత బయ్యారం
ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య తండ్రి కోరం పుల్లయ్య వారి స్వగ్రామం కోయగూడెం టేకులపల్లి మండలం నందు స్వర్గస్తులైనారని తెలిసి వారి భౌతిక కాయాన్ని సందర్శించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో బయ్యారం మండల అధ్యక్షులు కంబాల ముసలయ్య,పిఎసిఎస్ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి,జిల్లా కార్యదర్శులు ములుకూరి వీరారెడ్డి,భూక్యా ప్రవీణ్,జాగత్రావ్ పేట ఎంపీటీసీ బానోత్ మోహన్,మండల ప్రధాన కార్యదర్శి గట్ల గణేష్,మాజీ వైస్ చైర్మన్ వేల్పుల శ్రీనివాస్ ఎస్టి సెల్ జిల్లా నాయకులు బానోత్ రాము నాయక్,రాసామళ్ళ నాగేశ్వర్రావ్,బయ్యారం పట్టణ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి,జిల్లా యూత్ కార్యదర్శి వెంకటపతి,పగడాల శ్రీనివాస్,భూక్య హరిరామ్,పెద్దిని వెంకటేశ్వర్లు,భూక్య రవి నాయక్ చెరుకుపల్లి నర్సయ్య,మాజీ ఉపసర్పంచ్ తొట్టి కృష్ణ,గుగులోత్ విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన నాయకులు.



అక్షర విజేత అలంపూర్
జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండల పరిధిలోని కోదండపురం గ్రామంలో బోయ పుల్లన్న మృతి చెందారు . విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ ఆదేశాల మేరకు ఆయన పార్థివ దేహానికి నివాళులు అర్పించి, కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి మృతుని కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ నాయకులు నీలి శ్రీనివాసులు. జై చంద్ర రెడ్డి, పుటాన్ దొడ్డి వెంకటేష్,కొండపేట నరసింహ, తిమ్మాపురం బలరాం,యువరాజు, పుల్లారెడ్డి,శ్రీనివాసరెడ్డి,కోదండపురం నరసింహ,బజారి నివాళులు అర్పించారు.

## పోలింగ్ నిర్వహణ తీరుతెన్నులను నిశితంగా పరిశీలన జరపాలి

## మైక్రో అబ్జర్వర్ల శిక్షణ తరగతుల్లో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : ఎన్నికలలో కీలకమైన ఓటింగ్ ప్రక్రియకు సంబంధించిన ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలన జరపాలని నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మైక్రో అబ్జర్వర్లకు సూచించారు. ఎన్నికల సంఘం నిబంధనలు తు.చ తప్పకుండా అమలయ్యేలా, ప్రశాంత వాతావరణంలో సజావుగా ఎన్నికల ప్రక్రియ జరిగేలా సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో పోలింగ్ సరళిని సూక్ష్మ స్థాయిలో పరిశీలన జరిపేందుకు వీలుగా నియమించబడిన మైక్రో అబ్జర్వర్లకు గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎలిస్ వజ్ ఆర్ శిక్షణ కార్యక్రమానికి విచ్చేసి మైక్రో అబ్జర్వర్లకు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సూక్ష్మ పరిశీలకుల ర్యాండమైజేషన్ ప్రక్రియను అనుసరిస్తూ మైక్రో అబ్జర్వర్లకు ఆయా ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాలలో పరిశీలన బాధ్యతలు కేటాయించడం జరుగుతుందన్నారు. మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ కు సంబంధించిన ప్రతి అంశంపై స్పష్టమైన అవగాహన ఏర్పర్చుకోవాలని, అప్పుడే పోలింగ్ తీరుతెన్నులను నిశితంగా పరిశీలించగల్గుతారని అన్నారు. ముఖ్యంగా పోలింగ్ కు ముందు రోజు ఉదయం 7.00 గంటల సమయానికే డిస్ట్రిబ్యూషన్ సెంటర్ కు చేరుకొని పోలింగ్ సిబ్బందికి అందించే సామాగ్రి సక్రమంగా అందినదా లేదా అన్నది పరిశీలించాలని, అనంతరం పోలింగ్ సిబ్బందితో కలిసి పోలింగ్ స్టేషన్లకు చేరుకోవాలని సూచించారు. నిబంధనలకు అనుగుణంగా మాక్ పోలింగ్ నిర్వహించారా లేదా అన్నది పరిశీలించాలని, ఏజెంట్ల సమక్షంలో ఉదయం 5.30 గంటలకే మాక్ పోల్ ప్రక్రియ ప్రారంభం అవుతుందన్నారు. ఒకవేళ ఏజెంట్లు ఎవరూ హాజరు కాని పక్షంలో 15 నిమిషాలు వేచి చుసిన మీదట మైక్రో అబ్జర్వర్ల సమక్షంలో మాక్ పోల్ నిర్వహించాల్సి ఉంటుందన్నారు. మాక్ పోల్, తదనంతరం చేపట్టే పోలింగ్ ప్రక్రియలు నిబంధనలకు అనుగుణంగా, పూర్తి పారదర్శకంగా జరుగుతున్నాయా లేదా అన్నది నిశిత పరిశీలన చేయాలని, గమనించిన అంశాలను జనరల్ అబ్జర్వర్ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలూ ఉన్నాయా లేవా అన్నది గమనించాలని, సీక్రెట్ పోలింగ్ కంపార్ట్మెంట్ సరిగానే ఏర్పాటు చేశారా అన్నది పరిశీలించాలన్నారు. ఎక్కడైనా సాంకేతిక లోపాల వల్ల ఈ.వీ.ఎం లు పనిచేయకపోతే, వాటి స్థానంలో వేరే ఈ.వీ.ఎం లను ఎలా అమరుస్తున్నారు అన్నది పరిశీలన చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్, ఇతర అధికారులు నిర్వర్తిసున్న విధులను గమనించాలని, టెండర్, ఛాలెంజ్ ఓటింగ్ లు జరిగితే వాటి వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. అయితే పోలింగ్ ప్రక్రియ తీరుతెన్నులను పరిశీలించడం వరకే మైక్రో అబ్జర్వర్ల బాధ్యత అని, ఎక్కడ కూడా పోలింగ్ విధుల్లో జోక్యం చేసుకోకూడదని కలెక్టర్ హితవు పలికారు. పోలింగ్ ప్రారంభమైనప్పటి నుండి పూర్తయ్యేంత వరకు అన్ని అంశాలను గమనిస్తూ, ఎప్పటికప్పుడు వాటిని జనరల్ అబ్జర్వర్ దృష్టికి తీసుకెళ్లాలని, ఓటింగ్ గోప్యతను కాపాడే విధంగా మైకో అబ్జర్వర్లు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ఉదయం 7.00 గంటలకు పోలింగ్ ప్రారంభమై, సాయంత్రం ఆరు గంటల వరకు కొనసాగుతుందన్నారు. ఆరు గంటల లోపు పోలింగ్ కేంద్రం లోనికి వచ్చిన ఓటర్లు ఇంకను మిగిలి ఉంటే, వారిని వరుసక్రమంలో నిలబెట్టి చివరి నుండి ముందు వరుసలో ఉన్న ఓటరు వరకు క్రమ సంఖ్య చీటీలు అందించి పోలింగ్ జరిపించాల్సి ఉంటుందన్నారు. ఈ అంశాలన్నింటినీ మైక్రో అబ్జర్వర్లు నిశితంగా పరిశీలించాలన్నారు. సమస్యాత్మక కేంద్రాలలో మరింత ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, పోలింగ్ కేంద్రం బయట, పరిసర ప్రాంతాల్లోనూ జరిగే అంశాలను గమనిస్తూ జాగరూకతతో వ్యవహరించాలని అన్నారు. ఓటు వేసేందుకు వచ్చిన ఓటర్లను అభ్యర్థులు, పోలింగ్ ఏజెంట్లు ప్రభావితం చేయకుండా నిఘా ఉంచాలని, ఎన్నికల సంఘం గుర్తింపు కార్డులు కలిగిన వారు, ఎన్నికల విధులు నిర్వర్తిస్తున్న వారు మినహా, ఇతరులెవరిని పోలింగ్ కేంద్రాల్లోకి వెళ్లేందుకు అనుమతి లేదన్నారు. పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అందిస్తున్న శిక్షణ తరగతుల్లో సూచించిన అంశాలను చక్కగా ఆకళింపు చేసుకుని సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని మైక్రో అబ్జర్వర్లకు సూచించారు. శిక్షణ తరగతుల్లో మాస్టర్ ట్రైనర్లు, మైక్రో అబ్జర్వర్లు, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.



## కళ్యాణానికి గోటి తలంబ్రాలు, భద్రాచల ముత్యాల తలంబ్రాలను అందజేసిన రామకోటి రామరాజు దంపతులను అభినందించిన ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి



అక్షర విజేత గజ్వేల్:-
గజ్వేల్ రామాలయంలో జరిగే సీతారాముల, పార్వతి పరమేశ్వరుల కళ్యాణానికి గోటి తలంబ్రాలు వాడాలని వేలాది భక్తులచే ఓలిపించి తొలిసారిగా గోటి తలంబ్రాలను, మరియు భద్రాచల ముత్యాల తలంబ్రాలను అందజేశారు శ్రీరామకోటి భక్త సమాజం అధ్యక్షులు రామకోటి రామరాజు దంపతులు, మరియు ఎమ్మెల్సీ యాదవరెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి దేవాలయ ప్రధానర్చకులు అయిన బీటుకూరి శ్రీనివాసాచార్యులు, మటం శివకుమార్, చాడ నందబాల శర్మ కు రామాలయంలో అందజేశారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్సీ యాదవరెడ్డి మాట్లాడుతూ భద్రాచల సీతరాములకు గోటి తలంబ్రాలు అందజేసి అదే ఆధ్యాత్మిక ఉత్సాహంతో గజ్వేల్ సీతారాముల, పార్వతి పరమేశ్వరుల కళ్యాణానికి కూడా గోటి తలంబ్రాలు అందించడం రామకోటి రామరాజు కృషి, పట్టుదల, అంతకుమించి రామభక్తి ఉండడం భద్రాచలం దేవస్థానం రామదాసుగా కీర్తించడం మన తెలంగాణ రాష్ట్రానికే గర్వకారణం అన్నారు. నాటి కల్యాణ చరిత్రను నేడు సకారం చేయడం సంతోషకరం అన్నారు
మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ మన పూర్వికులు భద్రాచలంలో కళ్యాణం తిలకించి ఆ కల్యాణ ముత్యాల తలంబ్రాలు తీసుకొని గజ్వేల్ కు కాలినడక వచ్చేసరికి 15 రోజులు సమయం పట్టిందని ఆ ముత్యాల తలంబ్రాలతోనే కళ్యాణం జరిపేవారన్నారు,
నేడు ముత్యాల తలంబ్రాలను అందజేసి ఆ చరిత్రను రామకోటి రామరాజు చరితార్థం చేశాడన్నాడు.సామాజిక సమరసత రాష్ట్ర అధ్యక్షులు ఆకుల నరేష్ బాబు మాట్లాడుతూ రామభక్తి ఉంటే ఏదైనా సాధించవచ్చని రామకోటి రామరాజు నిరూపించారు. ప్రతి సంవత్సరం ఇదే విధంగా భద్రాచల ముత్యాల తలాంబ్రాలు అందించాలని కోరారు.
ఈ కార్యక్రమం కమిటీ సభ్యులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకునే విధంగా అధికారులు పనిచేయాలి

## సహాయ రిటర్నింగ్ అధికారి రాహుల్ శర్మ



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
ప్రతి ఒక్కరూ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకునే విధంగా అధికారులు పనిచేయాలని వికారాబాద్ అదనపు కలెక్టర్, సహాయ రిటర్నింగ్ అధికారి రాహుల్ శర్మ తెలిపారు. గురువారం వికారాబాద్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మే 3వ తేదీ నుండి హోమ్ ఓటింగ్ కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరి ఇంటికి వెళ్లి ఓటు హక్కును సద్వినియోగం చేసుకునే విధంగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాలు కల్పించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో సెక్టోరల్, రిటర్నింగ్ , అసిస్టెంట్ రిటర్నింగ్, బూత్ స్థాయి అధికారులు, తాహసిల్దారుల ఫోన్ నంబర్లను ప్రదర్శించాలని తెలిపారు. అదనపు కలెక్టర్ తో పాటు పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి సాజిదా బేగం, వికారాబాద్ తహసిల్దార్ లక్ష్మీనారాయణ లు ఉన్నారు.



## ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని



అక్షర విజేత సిద్దిపేట
పక్షపాతం లేకుండా ఎన్నికలను పారదర్శంగా నిర్వహించాలని కేంద్ర ఎన్నికల సంఘం డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్ జిల్లా ఎన్నికల అధికారులను మరియు లోక్ సభ ఎన్నికల రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం కేంద్ర ఎన్నికల సంఘం డిప్యూటీ కమిషనర్ రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు మరియు జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి లోక్ సభ ఎన్నికల పోలింగ్ మరియు కౌంటింగ్ ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తూ లోక్ సభ ఎన్నికలలో పక్షపాతం లేకుండా పారదర్శకంగా ఎన్నికల నిర్వహణకు అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. గత ఎన్నికల్లో ఓటింగ్ శాతం తక్కువ ఉన్న ప్రాంతాలలో ఓటింగ్ పెరిగేలా ఓటర్ చైతన్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఓటరు జాబితా తయారు, ఎపిక్ కార్డులు, ఓటర్ స్లిప్పుల పంపిణీ 100% పూర్తి చేయాలని అన్నారు. పోలింగ్ అధికారుల శిక్షణ సమర్థవంతంగా నిర్వహించాలని, ఇవిఎం మిషన్ల కమిషనింగ్, పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంల సరఫరా జాగ్రత్తగా చేయాలని అన్నారు. హోమ్ ఓటింగ్ మరియు బ్యాలెట్ ఓటింగ్ పకడ్బందీగా నిర్వహించాలన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతులను కల్పించి పోలింగ్ రోజు పోలింగ్ రోజు ఎలాంటి విగాతం కలగకుండా గట్టి పోలింగ్ బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్నారు. క్రిటికల్ పోలీస్ స్టేషన్ లపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి, కమిషనర్ ఆఫ్ పోలీస్ డాక్టర్ అనురాధ పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు గణేష్ బిగాల



అక్షర విజేత, నిజామాబాద్ సిటీ : నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని 50 డివిజన్ అప్నా బజార్ నుంచి టిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ గెలుపు కోసం మాజీ శాసనసభ్యులు గణేష్ బీగాల గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, నిజామాబాద్ బీఆర్ఎస్ ఎంపి అభ్యర్తిగా బాజిరెడ్డి గోవర్ధన్ పంపించడం జరిగిందని,ఆయన్ని భారీ మెజార్టీతో గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలోనే అనేక సంక్షేమ పథకాలు అందాయని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కల్యాణ లక్ష్మి పెన్షన్లు మూలన పడ్డాయని అన్నారు. 6 గ్యారెంటీ ల పేరుతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఫ్రీ బస్ తప్ప చేసింది ఏమీ లేదని, బిజెపి ఎంపీ అరవింద్ పసుపు బోర్డు పేరు చెప్పి గెలిచి ఐదు సంవత్సరాలు జిల్లాకు ఏమి చేయలేదని మండిపడ్డారు. బిజెపి ప్రభుత్వం అబద్ధాలు చెబుతూ హిందూ ముస్లింల మధ్య విభేదాలు సృష్టించి ఓట్లు దండుకుంటుంది అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రుణమాఫీ చేస్తానని చెప్పిన రేవంత్ రెడ్డి, అధికారంలోకి రాగానే మాట మార్చడం జరిగిందని తెలిపారు. రుణమాఫీ దేవుడు ఎరుక, రైతుబంధు ఇప్పటివరకు ఇవ్వలేదని మండిపడ్డారు. ఒకవైపు నీళ్లు లేక, కరెంటు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, పట్టించుకునే నాధుడే కరువాడని ఆవేదన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మేయర్ దండు నీతూ కిరణ్ శేఖర్ ,50 డివిజన్ అధ్యక్షులు సదానంద్, ప్రభాకర్ రెడ్డి,సిర్ప రాజు, సుదాం రవిచందర్ తదితరులు పాల్గొన్నారు.



## నేటి నుండి నాలుగు రోజుల పాటు హోమ్ ఓటింగ్ ...రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో ఈ నెల 3, 4, 5, 6 తేదీలలో హోమ్ ఓటింగ్ నిర్వహించేలా అవసరమైన ఏర్పాట్లు చేశామని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. పార్లమెంటు సెగ్మెంట్ లోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో మొత్తం 1758 మంది ఓట్ ఫ్రమ్ హోమ్ సదుపాయాన్ని వినియోగించుకోనున్నారని వివరించారు. వీరిలో 85 సంవత్సరాలకు పైబడిన సీనియర్ సిటిజన్ ఓటర్లు 859 మంది ఉండగా, దివ్యంగ ఓటర్లు 899 మంది ఉన్నారని అన్నారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా చూస్తే, ఆర్మూర్ అసెంబ్లీ సెగ్మెంట్లో 181 మంది సీనియర్ సిటిజన్ ఓటర్లు, 209 మంది దివ్యంగ ఓటర్లు తమతమ ఇళ్ల వద్ద నుండే ఓటు హక్కు వినియోగించుకోనున్నారని తెలిపారు. అలాగే, బోధన్ అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో సీనియర్ సిటిజన్ ఓటర్లు 123 మంది, దివ్యంగ ఓటర్లు 111 మంది, నిజామాబాద్ అర్బన్ సెగ్మెంట్ పరిధిలో సీనియర్ సిటిజన్ ఓటర్లు 33 మంది, దివ్యంగ ఓటర్లు 26 మంది, నిజామాబాద్ రూరల్ సెగ్మెంట్ పరిధిలో సీనియర్ సిటిజన్ ఓటర్లు 109 మంది, దివ్యంగ ఓటర్లు 183 మంది, బాల్కొండ నియోజకవర్గం పరిధిలో సీనియర్ సిటిజన్ ఓటర్లు 97 మంది, దివ్యంగ ఓటర్లు 96 మంది, కోరుట్ల అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో సీనియర్ సిటిజన్ ఓటర్లు 84 మంది, దివ్యంగ ఓటర్లు 132 మంది, జగిత్యాల అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో సీనియర్ సిటిజన్ ఓటర్లు 232 మంది, దివ్యంగ ఓటర్లు 142 మంది ఇంటి వద్దనే ఓటు హక్కును వినియోగించుకోనున్నారని వివరించారు. ఈ మేరకు ప్రత్యేకంగా 50 హోమ్ ఓటింగ్ బృందాలను ఏర్పాటు చేసి, ఓటు సేకరణ ప్రక్రియపై వారికి శిక్షణ అందించడం జరిగిందన్నారు. ఒక్కో బృందంలో పీ.ఓ, ఓపీఓ, మైక్రో అబ్జర్వర్ తో పాటు వీడియో గ్రాఫర్, పోలీస్ సిబ్బంది ఉంటారని అన్నారు. ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా పూర్తి గోప్యతను పాటిస్తూ, పారదర్శకంగా హోమ్ ఓటింగ్ ప్రక్రియను నిర్వహించేలా పకడ్బందీ చర్యలు తీసుకున్నామని, ఈ ప్రక్రియ మొత్తాన్ని వీడియోగ్రఫీ చేయిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గం పరిధిలో కొనసాగే హోమ్ ఓటింగ్ కు సంబందించిన పూర్తి సమాచారాన్నిఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులతో పాటు రాజకీయ పార్టీలకు ముందస్తుగానే చేరవేశామని, హోమ్ ఓటింగ్ ప్రక్రియను వారు కూడా పరిశీలించవచ్చని కలెక్టర్ సూచించారు. హోమ్ ఓటింగ్ కోసం దరఖాస్తు చేసుకుని అర్హత పొందిన ఓటర్లు వారికి సూచించబడిన తేదీలలో ఇంటి వద్ద అందుబాటులో ఉంటూ, ఓటు హక్కును వినియోగించుకోవాలని, హోమ్ ఓటింగ్ కోసం ఇంటి వద్దకు వచ్చే బృందాలకు సహకరించాలని కోరారు. కాగా, ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న అత్యవసర విభాగాలకు చెందిన మరో 86 మంది సైతం పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని వినియోగించుకునేందుకు వీలుగా అవసరమైన ఏర్పాట్లు చేశామని కలెక్టర్ తెలిపారు.

## కారు గుర్తుకు ఓటేసి అనిల్ కుమార్ అన్న ను గెలిపించండి -బీఆర్ఎస్ మండల అధ్యక్షులు భక్తుల వీరప్ప





అక్షరవిజేత,టేక్మాల్ :
జహీరాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ గెలుపు కోసం టేక్మాల్ బీఆర్ ఎస్ మండల అధ్యక్షులు భక్తుల వీరప్ప గురువారం నాడు ఎక్లాస్పూర్ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వంలోనే అనేక సంక్షేమ పథకాలు అందాయని,కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కల్యాణ లక్ష్మి,పెన్షన్లు మూలన పడ్డాయని అన్నారు. 6 గ్యారెంటీ ల పేరుతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఫ్రీ బస్ తప్ప చేసింది ఏమీ లేదన్నారు. బిజెపి ప్రభుత్వం అబద్ధాలు చెబుతూ హిందూ ముస్లింల మధ్య విభేదాలు సృష్టించి ఓట్లు దండుకుంటుంది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రుణమాఫీ చేస్తానని చెప్పిన రేవంత్ రెడ్డి, అధికారంలోకి రాగానే మాట మార్చడం జరిగిందన్నారు. రైతుబంధు ఇప్పటివరకు ఇవ్వలేదని మండిపడ్డారు. ఒకవైపు నీళ్లు లేక, కరెంటు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పట్టించుకునే నాధుడే కరువయ్యాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అవినాష్, చింత రవి, గోవింద చారి,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లో చేరిన అర్బన్ మొదటి ఎమ్మెల్యే మనువడు నరాల హరీన్ కుమార్



అక్షర విజేత, నిజామాబాద్ సిటీ : నిజామాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ మొదటి ఎమ్మెల్యే నరాల హరి నారాయణ మనుమడు నరాల హరీన్ కుమార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం నగరంలోని గాజుల్ పేట్ లోని విజయ్ మున్నూరు కాపు సంఘంలో జరిగిన మున్నూరు కాపుల సమావేశంలో నరాల హరీన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్సీ బి.మహేష్ కుమార్ గౌడ్,రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డి,రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఛైర్మెన్ తాహెర్ బిన్ హందాన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి,నగర అధ్యక్షులు కేశ వేణు,పార్టీ సీనియర్ నాయకులు నరాల రత్నాకర్, గడుగు గంగాధర్ ల సమక్షంలో ఆయన పార్టీ తీర్పుచుకున్నారు. కాంగ్రెస్ పార్టీ కండువాను మహేష్ కుమార్ గౌడ్ హరీన్ కుమార్ కు కప్పి పార్టీలోకి స్వాగతించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ముఖ్యంగా పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డి విజయానికి ఎంతో కృషి చేస్తానని నరాల హారిన్ కుమార్ పార్టీ పెద్దలకు హామీ ఇచ్చారు. తాను కాంగ్రెస్ పార్టీలోకి చేరేందుకు సహకరించిన, తన చేరిక కార్యక్రమానికి వచ్చిన ఐదు తర్పల విజయ్ మున్నూరు కాపు సంఘం కుల పెద్దలందరికీ ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పారు.

## అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ గెలుపు కృషి చేయాలి ... మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి





అక్షర విజేత గజ్వేల్ :-
జగదేవ పూర్: మండలంలో టిఆర్ఎస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితులు లేరని పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచేది కాంగ్రెస్ పార్టీ అని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డి అన్నారు. గురువారం మండలం లోని పలుగు గడ్డ గ్రామానికి చెందిన గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పిట్టల ఎల్లైష్ తో పాటు పలువురు 30 బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీ అభ్యర్థి నీళ్ల మధు ముదిరాజ్ గెలుపుకు ప్రతి ఒక్కరు చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల ప్రభుత్వం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నరేందర్ రెడ్డి,హేమ సురేష్,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకటేష్,ఐలయ్య,రామచంద్రంఇస్త్రారి,మల్లేశం,ప్రవీణ్,కర్ణకర్,రమేష్,సుధాకర్ ,భాను,శేఖర్, ఉప్పలయ్య,గణేష్,నారాయణ, లచ్చయ్య, వెంకటేష్,అనిల్,గణేష్,నర్సింలు,లక్ష్మణ్,కృష్ణ,కనకయ్య,సురేష్,సాయి,తదితరులు పాల్గొన్నారు.
మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీ అభ్యర్థి నీళ్ల మధు ముదిరాజ్ గెలుపుకు ప్రతి ఒక్కరు చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల ప్రభుత్వం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నరేందర్ రెడ్డి,హేమ సురేష్,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకటేష్,ఐలయ్య,రామచంద్రంఇస్త్రారి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీ అభ్యర్థి నీళ్ల మధు ముదిరాజ్ గెలుపుకు ప్రతి ఒక్కరు చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల ప్రభుత్వం అని పేర్కొన్నారు.,

# వృద్ధులు , దివ్యాంగులకు ఇంటి వద్దకే ఓటింగ్ సౌకర్యం

## మే 4 నాడు హెూమ్ ఓటింగ్

## తాండూరు అసెంబ్లీ సెగ్మెంట్ చేవెళ్ల పార్లమెంట్ ఆర్డీవో ఎం. శ్రీనివాసరావులి






అక్షర విజేత, తాండూర్
తాండూర్ అసెంబ్లీ సెగ్మెంట్ కు సంబంధించిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సహా రిటర్నింగ్ అధికారి కార్యాలయం తాండూర్ యందు సమావేశం నిర్వహించడమైనది . ఈ సందర్భంగా బుధవారం ఆర్.డి.వో ఎం,శ్రీనివాసరావు మాట్లాడుతూ – పార్లమెంటు ఎన్నికలలో ఫారం 12-(%ణ%) ద్వారా దరఖాస్తు చేసుకున్న వయోవృద్ధులు, దివ్యాంగులకు ఇంటి వద్దకే ఓటింగ్ సౌకర్యం మే 4వ తేదీ నాడు గలదు.తాండూర్ నియోజకవర్గంలో 85 సంవత్సరాల పైబడిన 16 ఓటర్లు , దివ్యాంగులు 25 ఓటర్లు, మొత్తం 41 ఓటర్లు దరఖాస్తు చేసుకున్నారు. నాలుగు రూట్ల ద్వారా వీరికి ఓటింగ్ వసతి కల్పించడమైనది .ఈ కార్యక్రమంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు, తహసిల్దార్లు తారా సింగ్ , కిషన్ , వెంకటేష్, మునిరుద్దీన్,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు .

# ఎస్ఎస్సి ఫలితాల్లో సత్తా చాటిన నవజ్యోతి హై స్కూల్ విద్యార్థులు అభినందించిన ఎమ్మెల్యే



అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :- కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద ఐడిపిఎల్ లోని నవ జ్యోతి హై స్కూల్ కరస్పాండెంట్ ఇందిరా ఆధ్వర్యంలో పదవ తరగతి ఫలితాల్లో 10/10 జిపిఏతో ఉత్తమ ఫలితాలు సాధించిన 30 మంది విద్యార్థులు ఎమ్మెల్యే కేపీ వివేకానంద ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఎమ్మెల్యే కేపీ.వివేకానంద అభినందించారు.అనంతరం ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ విద్యార్థులు మార్కుల కోసమే కాకుండా సబ్జెక్టులపై పూర్తిస్థాయి పట్టును సాధించినట్లయితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చు అన్నారు. అనంతరం 10/10 జిపిఎ సాధించిన 30 మంది విద్యార్థులకు పదివేల రూపాయల నగదు ప్రోత్సాహకాన్ని ఎమ్మెల్యే చేపి వివేకానంద చేతులమీదుగా విద్యార్థులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# పసుపు బోర్డ్ ఏర్పాటుకు కృషి చేసిన ప్రధాని మోడీ





అక్షర విజేత, మోర్తాడ్ : ప్రధాని మోడీ పసుపు బోర్డ్ ఏర్పాటుకు కృషి చేసారని నిజాంబాద్ జిల్లా ఎం.పీ ధర్మపురి అరవింద్ అన్నారు .గురువారం బాల్కొండ నియోజకవర్గం ఎర్గట్ల కమ్మర్పల్లి, మోర్తాడ్ మండలంలో సభలు, సమావేశాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రధానిమోడీ ఆధ్వర్యంలో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే, అవినీతి నిర్మూలన, దేశ రక్షణ, దేశంలోని అన్ని గ్రామాల అభివృద్ధి, ప్రత్యేకంగా రైతులకు అభివృద్ధికి నిత్యం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. గతంలో కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు, పసుపు బోర్డు ఏర్పాటు చేస్తామని, చక్కెర ఫ్యాక్టరీలు తెరిపిస్తామని ఎన్నికల్లో హామీలు గుప్పించి, అధికారంలోకి వచ్చిన తర్వాత మర్చిపోయి రైతులకు, కార్మికులకు ,వ్యవసాయ కూలీలకు అన్యాయం చేసింది కాంగ్రెస్, భారత పార్టీ లేని ఆయన ఆరోపించారు. నిజాంబాద్ జిల్లాలో పసుపు బోర్డు ఏర్పాటుకు సాక్షాత్తు ప్రధానమంత్రి హామీ ఇచ్చారని. అలాగే ఈసారి బిజెపి ప్రభుత్వాన్ని భారీ మెజార్టీతో గెలిపిస్తే చక్కెర ఫ్యాక్టరీలను సైతం తెరిపిస్తామన్నారు. పసుపు బోర్డు ఏర్పాటు గనుక ప్రధాని మోడీ దే అన్నారు. పసుపు బోర్డు ఏర్పాటు చేయడం వల్ల రైతులకు ఈసారి మాదిరిగా అదే ప్రతిసారి గిట్టుబాటు ధర, ప్రతి పంటకు గిట్టుబాటు ధర వస్తుందన్నారు, పసుపు బోర్డు ఏర్పాటు చేయడం వల్ల ,యువతకు, మహిళలకు, ఉపాధి పసుపు బోర్డు ఏర్పాటు కావడంవల్ల ఇతర దేశాలకు పప్పును ప్యాకింగ్ చేసి పంపించేందుకు స్వయం సహాయక గ్రూపు మహిళలకు అవకాశం కల్పించడంలో వారు అభివృద్ధి చెందేలా ఉపయోగపడుతుందన్నా అన్నారు. కాంగ్రెస్ బారసాలు పార్టీలు చెరుకు ఫ్యాక్టరీలను తెరిపిస్తామని మరోసారి మోసం చేస్తున్నా అని అన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చక్కెర ఫ్యాక్టరీలను తెరిపించేందుకు కమిటీ వేసి, ఒకసారి ఫ్యాక్టరీలను సందర్శించి చేతులెత్తేసి చెరుకు రైతులను కార్మికులను మోసం చేసిందన్నారు. చక్కెర పార్టీలను ప్రధాని మోడీ తెరిపించేందుకు అన్ని విధాలుగా సిద్ధంగా ఉన్నారని, ప్రభుత్వం ముందుకు వచ్చి కేంద్రంతో చర్చిస్తే వెంటనే నెలలోపు చక్కర ఫ్యాక్టరీలను తెరిపించి కార్మికులకు ఉపాధి కల్పిస్తామన్నారు. దేశవ్యాప్తంగా ప్రధాని మోడీ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు ఎన్నో పథకాలను అమలు చేసినప్పటికీ, వాటినిరాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీలు మళ్లీ మోసం చేసేందుకు ఉచిత పథకాలు పేరుతో ముందుకు వస్తూ ప్రజలను మోసం చేయనున్నాయని, కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీలకు ఓటు వేయకుండా బీజేపీ పార్టీకి భారీ మెజార్టీతో ఓటు వేసి గెలిపించుకొని దేశ గ్రామాల, రైతుల అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి బిజెపిల ప్రధాని ఎంతో కృషిచేస్తున్నారని అన్నారు. బిజెపి అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తాయని తప్పుడు ప్రచారం చేస్తూ ఓట్ల కోసం ప్రజలను మోసం చేస్తుందన్నారు, ముస్లింలకు రిజర్వేషన్ కల్పించిన ఘనత ప్రధాని మోడీ దే అన్నారు. యూనిఫామ్ డ్రెస్ వల్ల ముస్లింలకు నష్టమేమీ లేదని ఎంపీ ధర్మపురి అరవింద్ పేర్కొన్నారు. ఈ సభలలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏలేటి మల్లికార్జున్రెడ్డి, కమ్మర్పల్లి, మోర్తాడ్ ,ఏర్గట్ల, మండలాల బిజెపి పార్టీ అధ్యక్షులు పుప్పల నరేష్, ఏలేటి నారాయణరెడ్డి, బిజెపి నాయకులు భోగ దేవేందర్, కుంట శ్రీనివాస్, ఖయ్యూం, భోగా దేవేందర్, జై లక్ష్మీనారాయణ, ఆయా మండలాల బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు .యువత భారీగా సభలో పాల్గొన్నారు.

# మోసపూరితంగా తప్పుడు డాక్యుమెంట్తో భూమిని కబ్జా చేయాలని చూసిన వ్యక్తి అరెస్ట్

అక్షర విజేత,చొప్పదండి:
చొప్పదండి మండలంలోని రుక్మాపూర్ గ్రామంలో సర్వేనెంబర్ 15/%ఝ% లో 35 గుంటల భూమిని రుక్మాపూర్ గ్రామానికి చెందిన ముద్దసాని రంగయ్య మరియు వంగా నరేష్ చొప్పదండి కి చెందిన గుర్రం రాజేందర్రెడ్డి గుర్రం ఇంద్రసేనారెడ్డి నలుగురు కలిసి 2017వ సంవత్సరంలో రిజిస్టర్ దస్తావేజు 24/2017 ద్వారా లంక రాజయ్య కుమారుల దగ్గర నుండి కొనుగోలు చేసుకుని రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. అట్టి భూమిపై ముద్దసాని రాజయ్య అనే వ్యక్తి ఆ భూమి తనదేనని కోర్టులో కేసు వేయడంతో పై నలుగురు వారితో లోకాదశిలో రాజీపడినారు.తర్వాత వాళ్ళ అవసరాల నిమిత్తం భూమిని అమ్ముకోవడానికి న్యాయపరమైన చిక్కులు ఉండకుండా ఏవైనా అభ్యంతరాలు ఉంటే సంప్రదించమని పేపర్ ప్రకటన ఇవ్వగా రుక్మాపూర్ గ్రామానికి చెందిన నిందితుడు ముద్దసాని కొమురయ్య అతని స్నేహితుడు లంక శేఖరు అట్టి భూమిని కాజేయాలని దురుద్దేశంతో 2013లో ముద్దసాని రాజయ్య దగ్గర నుండి కొనుగోలు చేసినట్టు ఒక తెల్ల కాగితంపై 34 లక్షలకు ఒప్పందం చేసుకొని 24 లక్షలు మొదట తరువాత మిగతా పది లక్షలు చెల్లించినట్లు సంబంధం లేని వ్యక్తుల సంతకాలు సాక్షులుగా పెట్టి ఒక సాదాభాయినామా కాగితాన్ని సృష్టించినారు తరువాత బుద్ధసాని రంగయ్య మరియు అతని అనుచరులు ఇచ్చిన పేపర్ ప్రకటనకు జవాబు ప్రకటనగా అట్టి భూమిపై హక్కులు తమకే ఉన్నాయని ఒక తప్పుడు ప్రకటన ఇచ్చి అట్టి స్థలాన్ని వివాదం చేసినారు. మరియు వాస్తవంగా పట్టాదారులైన ముద్దసాని రంగయ్య మరియు మిగతా ముగ్గురు అనుచరులను మోకాపై డిస్టర్బ్ చేస్తూ బూతులు తిడుతూ భయభ్రాంతులకు గురి చేస్తూ ఎస్సీ ఎస్టీ తప్పుడు కేసులు పెడదామని బెదిరిస్తున్నారాన్న ముద్దసాని రంగయ్య ఫిర్యాదు పై ముద్దసాని కొమరయ్య లంక శేఖర్లపై చీటింగ్ ఫోర్జరీ ఫాల్సిఫికేషన్ తదితర సెక్షన్ల కింద కేసు నమోదు చేసి నిందితుడు ముద్దసాని కొమురయ్య ను ఈరోజు అతని ఇంటి వద్ద అరెస్టు చేసి రిమాండ్కు తరలించనైనది మరో నిందితుడు ప్రస్తుతం కరీంనగర్ రూరల్ కు సంబంధించిన కేసులో జైలులో ఉన్నాడు అని వివరాలను ఒక ప్రకటనలో స్థానిక ఎస్సై ఉపేంద్ర చారి తెలిపారు

# నాగర్ కర్నూల్ ఎంపి గా మల్లురవి గెలుపు తథ్యం: చంద్రశేఖర్ యాదవ్



అక్షరవిజేత చిన్నంబావి
చిన్నంబావి మండల కేంద్రంలోని పార్టీ ఆఫీసులో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ విలేకరులతో మాట్లాడుతూ నాగర్ కర్నూల్ ఎంపీగా మల్లురవి గారి గెలుపు తథ్యమని చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ అన్నారు.పేదలకు అండగా ఉండే కాంగ్రెస్ గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.అధికారం కోసం ప్రజలకు మాయ మాటలు చెబుతూ మరోసారి మోసం చేసేందుకు వస్తున్న బీఆర్ఎస్,బీజేపీ నాయకులను నమ్మొద్దని,కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యమన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలుపాల్గొన్నారు.

## పాపన్నపేటలో టిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి

## వెంకట్రామిరెడ్డి రోడ్ షో ను విజయవంతం చేయాలి

# బిఆర్ఎస్ నాయకులు కుమ్మరి జగన్



అక్షరవిజేత, పాపన్నపేట
మండల కేంద్రమైన పాపన్నపేటలో బిఆర్ఎస్ పార్టీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి రోడ్ షో నిర్వహిస్తున్నట్లు పాపన్నపేట మండలం సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కుమ్మరి జగన్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం 6.00 గ.లకు నిర్వహించే రోడ్ షో లో మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, మెదక్ బిఆర్ఎస్ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు పద్మాదేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పి శశిధర్ రెడ్డి, మెదక్ ఇంచార్జ్ కంఠారెడ్డి తిరుపతి రెడ్డి, ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి తదితరులు హాజరవుతున్నారన్నారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున హాజరై రోడ్ షో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు కుమ్మరి జగన్ విజ్ఞప్తి చేశారు.

# తీలేరు గ్రామంలో మాజీ సర్పంచి రేవతమ్మ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చల్ల వంశియన్ రెడ్డి భారీ మెజార్టీ గెలిపించుకుందాం



అక్షర విజేత, మరికల్/ ధన్వాడ
మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి జిల్లా ఇన్చార్జి శివకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు, తీలేరు గ్రామ మాజీ సర్పంచ్ రేవతమ్మ, ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు జోరుగా నిర్వహించారు. గురువారము పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందామని మాజీ సర్పంచ్ రేవతమ్మ అన్నారు. ఆమె మాట్లాడుతూ మన జిల్లా, మండలం, గ్రామాలు,అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశం రెడ్డి గుర్తు చేతి గుర్తు ఓటు వేసి గెలిపించాలని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందామని మాజీ సర్పంచ్ రేవతమ్మ అన్నారు. ఆమె మాట్లాడుతూ మన జిల్లా, మండలం, గ్రామాలు,అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశం రెడ్డి గుర్తు చేతి గుర్తు ఓటు వేసి గెలిపించాలని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా తీలేరు గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, తిమ్మారెడ్డి, శివరాములు, బజరప్ప, పటేల్ శ్రీనివాసులు, ప్రభాకర్, తీలేర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మహిళలు, ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు.

## విద్యార్థుల చదువులు సమసమాజ అభివృద్ధి కోసం దోహదపడాలి.

## రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఎం.డి జబ్బార్.




అక్షర విజేత వనపర్తి ప్రతినిధి
ఉన్నత విద్యార్థుల ఆలోచన విధానం ఉన్నతంగా ఉండాలని,తమ చదువులు సమసమాజ అభివృద్ధి కోసం దోహదపడాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఎం.డి జబ్బార్, జేవివి రాష్ట్ర నాయకులు జితేందర్ అన్నారు.వనపర్తి జిల్లా కేంద్రంలోని విజ్ఞాన్ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ జిల్లా విద్యా,వైజ్ఞానిక శిక్షణ తలగతుల సందర్భంగా విజ్ఞాన్ జూనియర్ కళాశాల విద్యార్థులు స్టేట్ ర్యాంకులు సాధించిన గాయత్రి,కళ్యాణీలను శాలువా పూల బుకేలతో సన్మానించి అభినందించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయ సాధన దిశగా విద్యార్థులు భవిష్యత్ కార్యాచరణను రూపొందించుకోవాలన్నారు. ఉన్నత విద్యను అభ్యసించిన విద్యార్థులు ఉపాధి కల్పనతో పాటు సమాజంలో జరుగుతున్న దోపిడీ,అణచివేతకు వ్యతిరేకంగా సమసమాజా స్థాపన కోసం ఉద్యమించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎం.ఆది జిల్లా ఉపాధ్యక్షులు మల్లేష్,జిల్లా కమిటీ సభ్యులు వీరన్న నాయక్ డివైఎఫ్ఐ జిల్లా కో కన్వీనర్ మహేష్,మహిళా సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సాయి లీల, నాయకులు సాయి, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యం పట్టుదలతో చదువుకుంటే సమాజంలో గౌరవం పెరుగుతుంది

## వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ



అక్షర విజేత వనపర్తి ప్రతినిధి
19వ వార్డు కౌన్సిలర్ చంద్రకళ ఎల్ఐసి కృష్ణ యాదవ్ అన్నారు. వనపర్తి పట్టణంలోని చిట్యాల రోడ్డులో ఉన్న డబుల్ బెడ్రూం కాలనీకి చెందిన సానియా ఇంటర్ ఒకేషనల్ లో 1000/ 960 మార్కులతో వనపర్తి టౌన్ ఫస్ట్ ర్యాంకు సాధించింది. ఈ సందర్భంగా గురువారం వారు సానియాను వేరువేరుగా శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు వృత్తి విద్యను ఎంచుకోవడం ఎంతో మంచిదని, దీని వల్ల భవిష్యత్తులో ప్రభుత్వ లేదా ప్రైవేట్ ఉద్యోగం, లేదా స్వయం ఉపాధిలో స్థిరపడవచ్చని అన్నారు. ప్రత్యేక శ్రద్ధతో చదువుకొని ఎంచుకున్న రంగానికి చేరుకోవాలని, అప్పుడే చదువు నేర్పిన గురువులకు, తల్లిదండ్రులకు మంచి పేరు వస్తుందని సూచించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి నాయక్, చీర్ల గోపి, ఎడవల్లి వీరప్ప తదితరులు పాల్గొన్నారు.



# ఎర్రనేలలకు ఆలవాలమైన జహీరాబాద్ ప్రాంతంలో ఎన్నికల పోరు హెూరాహెూరీ

**పార్టీ హ్యాట్రిక్ విజయం సాధిస్తుందని గాలి అనిల్ ధీమా**

**మూడోసారి కూడాతనే గెలుస్తాననే ఆశలో బీబీ పాటిల్**

**ఈసారి కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమంటున్న షెట్కార్**

**ఈస్థానం నుంచి మొత్తం బరిలో 19 మంది అభ్యర్థులు**

**ఇప్పటికే అన్ని పార్టీల అగ్రనేతలు కదిలొచ్చి ప్రచారం**




అక్షర విజేత :-
ఎర్రనేలలకు ఆలవాలమైన జహీరాబాద్ ప్రాంతంలో ఎన్నికల పోరు హెూరాహెూరీగా సాగుతోంది. ఈ స్థానం నుంచి 19 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. ప్రధానంగా మూడు పార్టీల అభ్యర్థులే మధ్యే పోటీ కొనసాగనుంది. బీఆర్ఎస్ నుంచి గాలి అనిల్ కుమార్, బీజేపీ నుంచి బీబీ పాటిల్, కాంగ్రెస్ నుంచి సురేష్ షెట్కార్ విజయం కోసం శ్రమిస్తున్నారు. 2009లో ఏర్పడిన ఈ నియోజకవర్గంలో ఒకసారి కాంగ్రెస్ గెలవగా.. వరుసగా రెండు సార్లు కారు జోరు కొనసాగింది. బీఆర్ఎస్ నుంచి గెలిచి సిటింగ్ ఎంపీగా ఉన్న బీబీ పాటిల్ ఈసారి పార్టీ మారి బీజేపీ అభ్యర్థి అయ్యారు. తెలంగాణ ఉద్యమకారుడు గాలి అనిల్ కుమార్ కారు గుర్తుపై ఇక్కడి నుంచి పోటీకి దిగారు. జహీ రాబాద్ తొలి ఎంపీ సురేష్ షెట్కార్ మరోసారి కాంగ్రెస్ నుంచి బరిలో నిలిచారు.

**ఇప్పటికే అగ్రనేతల ప్రచారాలు!**

జహీరాబాద్ నియోజకవర్గంలో తమ అభ్యర్థుల ను గెలిపించాలంటూ ఆయా పార్టీల అగ్రనేతలు ప్రచారాలు చేశారు. మాజీ సీఎం కేసీఆర్ సుల్తాన్పూర్ లో నిర్వహించిన సభకు హాజరై గాలి అనిల్ కుమార్ ను ఆశీర్వదించి పార్లమెంటుకు పంపాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రయో జనాలు కాపాడటం బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్య మని ఆయన వివరించారు. పెద్దశంకరంపేటలో నిర్వహించిన ప్రచార సభకు సీఎం రేవంత్ రెడ్డి వచ్చారు. సురేష్ షెట్కార్ ఎంపీగా ఉన్నప్పుడు తీసుకున్న చొరవతోనే ఈ ప్రాంతం అభివృద్ధి చెందిందని ఆయన వివరించారు. రెండోసారి ఎంపీగా ఆయనను ఎన్నుకోవాలని పిలుపునిచ్చా రు. తాజాగా మంగళవారం అల్లాదుర్గంలో నిర్వ హించిన విశాలజనసభకు ప్రధాని నరేంద్రమోదీ హాజరయ్యారు. బీజేపీ అభ్యర్థులను గెలిపిస్తేనే దేశ ప్రజలకు అన్ని విధాలుగా మేలు జరుగుతుం దన్నారు. ఇలా అగ్రనేతలు ఇప్పటికే ఒక దఫా ప్రచారాలు పూర్తి చేశారు.

**ఎవరి ధీమా వారిదే!**

గతంలో రెండుసార్లు ఈ స్థానంలో బీఆర్ ఎస్ విజయం సాధించింది. తెలంగాణ ఉద్య మకారుడు గాలి అనిల్ కుమార్ కు ఈసారి అవకాశం దక్కింది. మూడోసారి గెలిచి పార్టీ హ్యాట్రిక్ విజయం సాధిస్తుందని బీఆర్ఎస్నేతలు ధీమాగా ఉన్నారు. గాలి అనిల్ కుమార్ ప్రచారంలో అదే జోరు కొనసాగిస్తున్నారు. మూడోసారి తనను గెలిపించాలని సిటింగ్ ఎంపీ బీబీ పాటిల్ కోరుతున్నారు. కేంద్రంలో మరోసారి బీజేపీ ప్రభుత్వమే వస్తుందనే ప్రచారంతో ఆయన ఓట్లడుగుతున్నారు. మూడోసారి తనకు అవకాశమివ్వాలని ప్రచారం సాగిస్తున్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉండటం ఈసారి తనకు కలిసొస్తుందని సురేష్ షెట్కార్ భావిస్తున్నారు. లింగాయత్ సమాజం ఓట్లు ఎక్కువగా తనకే వస్తాయని ఆయన ధీమాగా ఉన్నారు. దీంతో పాటు కాంగ్రెస్ గ్యారెంటీలు తనకు విజయాన్ని సాధించిపెడతాయని నమ్ముతున్నారు.

**విలక్షణ నియోజకవర్గం!**

కామారెడ్డి, సంగారెడ్డి జిల్లాల పరిధిలో విస్తరిం చిన జహీరాబాద్ విలక్షణ నియోజకవర్గం. కర్ణాటక, మహారాష్ట్రలో సరిహద్దులు పంచుకునే ఈ ప్రాంతంలో ఆచార వ్యవహారాలు, సంస్కృతీ సంప్రదాయాలు విభిన్నంగానే ఉంటాయి. లింగాయత్, మున్నూరు కాపు, గిరిజన ఓట్లు అధికంగా ఉంటాయి. ఈసారి ఈ ఎర్రనేల ఎవరికి 'జై'కొడుతుందో చూడాల్సిందే.

## కుకునూరు పల్లి లోబీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు రోడ్ షో

అక్షర విజేత కొండపాక
కుకునూర్ పల్లి మండల పరిధిలోని కుకునూర్ పల్లి చిన్నకిష్టపూర్ ,బోబ్బయిపల్లి గ్రామాలలో గురువారం బిజెపి మెదక్ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావు రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా రఘునందన్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ బిఆర్ఎస్ కలబొల్లి మాటలు నమ్మి మరోసారి మోసపోవద్దని ప్రజలను కోరారు.



రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తనను ఆశీర్వదిస్తే పార్లమెంటులో పేద బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తన వానిని వినిపిస్తానని తెలిపారు.మోడీ నాయకత్వంలో తాను పనిచేసి దేశ సేవకునిగా పనిచేస్తానని పేర్కొన్నారు. గరిబోల్ల దిక్కు కోట్లాడుతా అనిఅన్నారు.ఈకార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బిజెపికార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమమే మోదీ ప్రధాన లక్ష్యం

## ...ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ





అక్షర విజేత, నిజామాబాద్ సిటీ : అభివృద్ధి, సంక్షేమమే మోదీ ప్రధాన లక్ష్యంమని అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల మహాజన్ సంపర్క్ లో భాగంగా, నగరంలోని 15వ డివిజన్ అర్సపల్లి కేంద్రంలో ఇంటింటి ప్రచారంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే ధన్ పాల్ గారు మాట్లాడుతూ యువత కోసం నరేంద్ర మోడీ ప్రపంచ స్థాయి విద్యాసంస్థలను ఐఐటి, ఏఐఐఎంఎస్ తీసుకొచ్చారన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా మధ్యతరగతి కుటుంబాలకు సొంతింటి కల నెరవేర్చుతున్నారన్నారు.కట్టెల పొయ్యితో పేద మహిళలకు అనారోగ్య సమస్యల పాలు కాకుండా ప్రధానమంత్రి ఉజ్వల యువజన పథకం ద్వారా 20 కోట్లకుటుంబాలకు ఉచిత వంట గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేశారన్నారు.400 ఎంపీలతో నరేంద్ర మోడీ గారిని ప్రధానమంత్రిని చేస్తే మన దేశ ఆర్థిక వ్యవస్థను మూడో స్థానానికి తీసుకెళ్తారన్నారు.ఈ కార్యక్రమంలో శక్తి కేంద్ర ఇంచార్జ్ రమేష్, నవీన్,95 బూత్ అధ్యక్షులు సత్యనారాయణ,96 బూత్ అధ్యక్షులు పర్శరామ్, 97 బూత్ అధ్యక్షులు, జగన్, 98 బూత్ అధ్యక్షులు చెగంటి గంగాధర్,అధ్యక్షులు, తుటుకిరి నర్సయ్య, సాయిలు, సత్యనారాయణ, డాక్టర్ రాజన్న,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డిని గెలిపించుకుందాం



అక్షర విజేత,:మరికల్/ ధన్వాడబీ
మరికల్ మండల పరిధిలోని పార్లమెంట్ ఎన్నికల్లో పాలమూరు కాంగ్రెస్ అభ్యర్థిగా చల్లా వంశీచంద్ రెడ్డికి మద్దతుగా మరికల్ మండలం 248 బూతులో మాదాసి కురువ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జీ రాఘవేందర్, కాంగ్రెస్ ప్రచారం చల్ల వంశీచందర్ రెడ్డి గెలుపు కోసం ప్రత్యేకంగా కురువ గిరి శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయమందు చల్ల వంశీచందర్ రెడ్డి అత్యధిక మెజారిటీ గెలవాలని పూజలు నిర్వహించి, ఇంటింటి ప్రచారాన్ని కొనసాగించారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో ఉంది. మన పనులు మనం చేసుకుందాం, మన గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందాం, ఇండ్లు లేని వాళ్లకు ఇండ్లు, పెన్షన్లు, మన మండలానికి డిగ్రీ కాలేజ్, ఇంటర్ కాలేజ్ మంజూరు తెచ్చుకుని మన మండలాన్ని అభివృద్ధి చేసుకుందామని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ అభ్యర్థి వంశీచందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుందామని ఇంటింటి ప్రచారం చేశారు.ఆయన వెంబడి కస్నేనాగరాజు, యూత్ ఉపాధ్యక్షులు మహేష్, కటేప్ప, భూ సంరక్షణ కమిటీ సభ్యులు బసాయపల్లి మల్లేష్, గౌడప్ప వాళ్ళ వెంకటేష్, జోగు మల్లయ్య,లంకాల అంజి, జోగు చంద్రప్ప, బొండల మల్లేష్ ,సి మల్లేశం, మహేందర్, బీరప్ప, తదితరులు ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.


అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION




# ముదిమాణిక్యం గౌడ సంఘం అధ్యక్షులుగా ముంజ వెంకన్న ఎన్నిక



అక్షర విజేత:చిగురుమామిడి:
కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ముదిమాణిక్యం గౌడ సంఘ గ్రామ శాఖ సమావేశాన్ని గురువారం నిర్వహించారు.ఈ సమావేశంలో నూతన గ్రామ కమిటిని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ముంజ వెంకన్న గౌడ్, ఉపాధ్యక్షులుగా పచ్చిమట్ల జగన్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా పచ్చిమట్ల మధుసుధన్ గౌడ్, కార్యవర్గ సభ్యులుగా బొంగోని శ్రీనివాస్,పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్, బొంగోని రమేష్ గౌడ్,పూదరి వెంకన్న గౌడ్, పచ్చిమట్ల పర్శారాములు గౌడ్, పూదరి వెంకన్న గౌడ్, ముంజ చంద్రయ్య గౌడ్, పూదరి పర్మారాము గౌడ్ లను ఎన్నుకున్నట్లు అధ్యక్షులు ముంజ వెంకన్న తెలిపారు. నూతనంగా ఎన్నికైన ముంజ వెంకన్నను పలువురు గౌడ కులస్థులు శాలువాలు కప్పి శుభాంక్షాలు తెలిపారు. గౌడ సంఘం అభివృద్దికి అందరి సహాకారంతో తన శాయ శక్తుల కృషి చేస్తానని వెంకన్న చెప్పారు. తమ ఎన్నికకు సహాకరించిన గౌడ కుల బంధువులకు పేరుపేరున నూతన కమిటి కృతజ్ఞతలు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న నాయకులు



అక్షర విజేత వనపర్తి ప్రతినిధి
ఖిల్లా ఘనపురం రుకన్నపల్లి గ్రామం రుక్కనపల్లి తండా నుంచి బీఅర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గురువారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఖిల్లా ఘనపురం మండలం రుక్కనపల్లి తండాకు చెందిన గ్రామ బీఅర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు మాసయ్య,, మండల వైస్ ప్రెసిడెంట్ రామచంద్రయ్య జిల్లా గిరిజన వైస్ ప్రెసిడెంట్ కృష్ణ నాయక్ వార్డు మెంబర్ తౌర్యనాయక్ లతోపాటు గ్రామానికి చెందిన 30 మంది బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.
వనపర్తి పట్టణంలోని నంది హిల్స్ లో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన చేరికల కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలను కట్టి పార్టీలోకి ఆహ్వానించారు.కార్యక్రమంలో మండల నాయకుడు, సింగల్ విండో డైరెక్టర్ సాయి చరణ్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.వనపర్తి పట్టణంలోని నంది హిల్స్ లో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన చేరికల కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలను కట్టి పార్టీలోకి ఆహ్వానించారు.కార్యక్రమంలో మండల నాయకుడు, సింగల్ విండో డైరెక్టర్ సాయి చరణ్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# పేట జిల్లాలో బీజేపీ, కాంగ్రెస్ లోపాయికారి ఒప్పందం... బీఎస్పీ మహబూబ్ నగర్ పార్లమెంట్ ఇంచార్జ్ బసిరెడ్డి సంతోష్ రెడ్డి

**నాడు అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం పని చేసిన బీజేపీ నాయకులు!**

**నేటి లోక్ సభ (ఎంపీ) ఎన్నికల్లో బీజేపీ గెలుపు కోసం పని చేస్తున్న కాంగ్రెస్ నాయకులు!**



అక్షర విజేత బీమరికల్ /ధన్వాడ :
నారాయణ పేట జిల్లాలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులు లోపాయికార ఒప్పందం కుదుర్చుకున్నారని బీఎస్పీ మహబూబ్ నగర్ పార్లమెంట్ ఇంచార్జ్ బసిరెడ్డి సంతోష్ రెడ్డి ఆరోపించారు.గురువారం మరికల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం పనిచేసిన బీజేపీ నాయకుకు నేటి పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ గెలుపు కోసం కాంగ్రెస్ నాయకులు పని చేస్తున్నారని రెండు పార్టీలు ఒకే తానులో ముక్కలని ఘాటు విమర్శలు చేసారు. స్వార్థ రాజకీయాలకోసం రెండు పార్టీలు ప్రజల్ని మభ్యపెట్టే పని లో ఉన్నాయని,ఈ పార్టీల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.రెండు పార్టీ ల నాయకుల రాజకీయ ప్రయోజనాల కోసం బహుజన ప్రజల్ని మోసం చేస్తే ప్రజలే తగిన గుణపాఠం చెప్తారన్నారు. రాజ్యాంగ రక్షణ బీఎస్పీ తోనే సాధ్యమని, రాజ్యాంగ వ్యతిరేక పార్టీలను ఓడించి బీఎస్పీ అభ్యర్థీ గెలుపు కోసం బహుజనులంతా ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు చంద్రయ్య,జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బండారి చంద్ర శేఖర్, మక్తల్ అసెంబ్లీ ఇంచార్జ్ పాలెం వెంకటయ్య, బీఎస్పీ నాయకులు అశోక్, నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

# జన జాతర బహిరంగ సభను విజయవంతం చేద్దాం అలంపూర్ మాజీ శాసనసభ్యులు సంపత్ కుమార్.



అక్షర విజేత అలంపూర్
మే 5వ తేదీన జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న జన జాతర భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఏఐసిసి కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ అన్నారు.నాగర్‌కర్నూల్ పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా గద్వాల, అలంపూర్ నియోజకవర్గాలలో నిర్వహించే బారీ బహిరంగ సభకు ఇండియా కూటమి భావి భారత ప్రధాన మంత్రి అభ్యర్థి రాహుల్ గాంధీ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరవుతున్న సందర్భంగా ఎర్రవల్లి చౌరస్తాలో సభాస్థలిని నాగర్‌కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి మల్లు రవి, జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జి సరిత , ఏఐసిసి కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ పరిశీలించారు. అనంతరం సంపత్ కుమార్ మాట్లాడుతూ మే 5న జరిగే పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా బారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని, అతిరథ మహారతులు హాజరయ్యే బహిరంగ సభను విజయవంతంగా జరుపుటకు అలంపూర్, గద్వాల్ వనపర్తి,కొల్లాపూర్ నియోజవర్గాల నుంచి భారీ గా జన సమీకరణ చేయనున్నట్లు తెలిపారు. జిల్లా పరిషత్ చైర్మన్ సరిత మాట్లాడుతూ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల కోసం పాటుపడుతున్నటువంటి కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని ఆమె కోరారు. ఎంపీ అభ్యర్థి మల్లు రవి మాట్లాడుతూ భారీ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు సైనికులుగా పనిచేసి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అగుటకు ప్రతి ఒక్కరు కృషిచేసి నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గం అధిక మెజార్టీతో గెలిపించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కానుకగా ఇవ్వాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ తిరుపతయ్య, మాణిక్య రెడ్డి ,ఎర్రవల్లి మండల అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, మాజీ సర్పంచ్ జోగుల రవి, ఎంపీటీసీ భర్త నీలి శ్రీనివాస్, సాతర్ల మాజీ సర్పంచ్ జై చంద్రారెడ్డి , పెద్దదిన్నె మాజీ సర్పంచ్ శ్రీనాథ్ రెడ్డి, ధర్మవరం మాజీ సర్పంచ్ మధు నాయుడు, జింకలపల్లి విజయ భాస్కర్ రెడ్డి, తిమ్మాపురం ఉమాపతి నాయుడు, పెద్దదిన్నె మద్ధి లేటి, షేక్ పల్లె యువరాజు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# బీడి కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తాం - కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : కాంగ్రెస్ ప్రభుత్వం బీడి కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తుందని, అందులో భాగంగానే నెలకు 28 రోజుల పాటు పని కల్పించాడానికి తాను కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి తెలిపారు. నిజామాబాద్ పట్టణంలోని ప్రగతి నగర్ మున్నూర్ కాపు సంఘ భవనంలో బీడి కార్మికులకు కాంగ్రెస్ పార్టీ భరోసా సమ్మేళనంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీడీ పరిశ్రమ బలోపేతం కావాలని, 2014 కటఫ్ డేట్ తొలగిస్తామని అన్నారు. దానితో హాస్పిటల్ లో వైద్య సదుపాయాలు కలిపిస్తామని, ఆడబిడ్డకు ఆత్మ స్థైర్యాన్ని నింపి, అండగా ఉండే పార్టీ కాంగ్రెస్ పార్టీ ఉంటుందన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాలు కానీ, ఇతర రాష్ట్రాలలో కానీ బీడి పించన్ లు ఇవ్వడంలేదని కేవలం తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే పించన్లను అందిచడం జరుగుతుందన్నారు. కానీ గత ప్రభుత్వం 2014 కటఫ్ డేట్ పెట్టడంతో చాలా మందికి బీడీ పెంచన్ రావడం లేదని, రాబోయే రోజుల్లో ఎలాంటి కటఫ్ డేట్ లేకుండా 2000తో పాటు మరో 2000 కలిపి 4000 రూపాయలు బీడీ పింక్షన్ ఇవ్వబోయే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. బీడీ కార్మికులకు నెలకు 1000 బీడీలు చేస్తే 230 రూపాయలు వస్తున్నాయని, ప్రస్తుతం 1000 బీడీలు ఎవరు చేయడంలేదని, కనీసం 300 రూపాయల వేతనం చెల్లింపు చేసే విదంగా కృషి చేస్తానని, వైద్య సదుపాయాన్ని ఈఎస్ఐ హాస్పిటల్ విస్తరణను చెపడతమన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రం బీడీ పరిశ్రమలకు ఉత్తర తెలంగాణలోనే ఆయుపట్టు అని, నిజామాబాద్ జిల్లా కేంద్రం ఆడబిడ్డ ప్రసూతి డెలివరీ కొరకు ప్రావిడెంట్ ఫండ్ శాఖ ద్వారా ప్రసూతికి ఒక లక్ష రూపాయలు ఖర్చు చేయాలని బీడీ పరిశ్రమపై వేలకోట్ల ఆదాయాన్ని సమకూర్చుకుంటుందని ఆయన ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం బీడీ కార్మికుల కుటుంబాలకు ఎందుకు సహాయం చేయడం లేదని ఆయన అన్నారు. విద్య అనేది ప్రధానం బీడీ పరిశ్రమపై ఆధారపడ్డ ఆడబిడ్డల పిల్లలకు విద్య, వైద్య సదుపాయాలు సమకూర్చాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేసిన, చేయకపోయినా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని రేపు బీడీ కార్మికులకు అండగా నిలిచే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి నన్ను గెలిపించండి బీడి కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోహన్ రెడ్డి, పిసిసి ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్, నగర అధ్యక్షులు కేశ వేణు, రత్నకర్, నాయకులు పాల్గొన్నారు.

# పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కరిస్తా- మోడియం శ్రీనివాసరావు



అక్షర విజేత పోలవరం: రాష్ట్రంలో జరిగే సాధారణ ఎన్నికల్లో భాగంగా పోలవరం నియోజకవర్గం లో వివిధ పార్టీల నుండే కాకుండా స్వతంత్ర అభ్యర్థులతో కలిపి మొత్తం 12 మంది ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ పడుతున్నారు. దీనిలో భాగంగా భారత ఆదివాసి పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా మో డియం శ్రీనివాసరావు తలపడుతున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలకు సేవా దృక్పథంతో కొన్ని సంవత్సరాలుగా నిస్వార్ధంగా సేవలందించానని, ఈ నియోజకవర్గంలో దశాబ్దాల కాలంగా అభివృద్ధి కుంటుపడిందని, భారత ఆదివాసి పార్టీ ద్వారా అభివృద్ధి సాధ్యమని, రాజ్యాంగ పరిరక్షణ ఉంటుందని, తమ పార్టీ అధికారంలోకి వస్తే బీ.సీ. ల రిజర్వేషన్ల కొరకు పోరాడుతామని, ఎస్సీ సహోదరులు మాతం మారితే వారిని బీ.సీ.లుగా గుర్తిస్తున్నారని, ఇది చాలా దారుణమైన పరిణామం అని, తమ పార్టీ అధికారంలోకి వస్తే మతం మారినప్పటికీ వారిని ఎస్సిలు గానే పరిగణనిస్తామని, గతంలో పనిచేసిన ఎమ్మెల్యే పనితీరు శూన్యం అని , అందుకనే ప్రజలు మార్పు కోరుకుంటున్నారని అయన అన్నారు. ప్రచారంలో భాగంగా పార్టీ శ్రేణులతో కలిసి పలు గ్రామాల్లోని పెద్దలను,ప్రజలను, కలిశామని, ప్రజలు విశేషమైన ఆదరణ చూపిస్తున్నారని, ఈసారి గెలుపు తమదేనని ధీమా వ్యక్తం చేశారు. అందుకనే ప్రజలు మార్పు కోరుకుంటున్నారని అయన అన్నారు. ప్రచారంలో భాగంగా పార్టీ శ్రేణులతో కలిసి పలు గ్రామాల్లోని పెద్దలను,ప్రజలను, కలిశామని, ప్రజలు విశేషమైన ఆదరణ చూపిస్తున్నారని, ఈసారి గెలుపు తమదేనని ధీమా వ్యక్తం చేశారు.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
శుక్రవారం మే 3,2024
హైదరాబాద్

## బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీనుండి బిజెపిలోకి చేరిక!!

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీధర్ యాదవ్ ఆధ్వర్యంలో!



అక్షర విజేత ,శివంపేట.

శివ్వంపేట మండలంలోని గౌతోజీగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు చెందిన నాయకులు మరియు యువకులు భారీ ఎత్తున భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళి యాదవ్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీలోకి విచ్చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జ్ రమణ రావు , మండల అధ్యక్షులు పెద్దపులి రవి, మండల ప్రధాన కార్యదర్శులు అశోక్ సాదుల , సుదర్శన్ మరియు నాగరాజు, స్వామి, అనిల్, సురేష్, నరేష్, భారత్, జశ్వంత్ ఆంజనేయులు, మహేష్, పి.మహేష్, శ్రీకాంత్, నాగరాజు, సురేష్, నరేష్ పెంటేష్, విష్ణు, శ్రీకాంత్, శేఖర్, హజారుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ లో చేరిన ఎల్వర్తి గ్రామ మహిళలు.

### శంకర్ పల్లి మండలం బీజేపీ మహిళా అధ్యక్షురాలు గాయత్రి ఆధ్వర్యంలో చేరికలు.



అక్షరవిజేత, శంకర్ పల్లి

శంకర్ పల్లి మండలం ఎల్వర్తి గ్రామంలో గురువారం రోజున పలువురు మహిళలు బిజెపి శంకర్ పల్లి మహిళా మండల అధ్యక్షురాలు గాయత్రి ఆధ్వర్యంలో బీజేపీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రంలో కానీ రాష్ట్రంలో కానీ అందరూ మోడీ పాలన నచ్చి బీజేపీ లో చేరుతున్నారు అని మోడీ పాలనలో దేశం అన్ని రంగాలలో ముందుకు సాగుతుంది అని ఆమె అన్నారు. ఈ సందర్భంగా ఆమె బిజెపిలో చేరిన మహిళలతో కలిసి ఎల్వర్తి గ్రామంలో గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి రాములు కు నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు!!



అక్షర విజేత ,శివంపేట.

శివ్వంపేట్ మండలం కొంతన్ పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రాములు గుండె పోటుతో ఉదయం మరణించగా వారి మృతదేహానికి కాంగ్రెస్ పార్టీ జెండా కప్పి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి ,మాజీ జెడ్పిటిసిశ్రీనివాస్ గుప్తా, శివంపేట్ మండల అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, కర్ణాకర్ రెడ్డి, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి హాకిం, నర్సాపూర్ నియోజకవర్గ యుత్ కాంగ్రెస్ అధ్యక్షులు రియజ్, శివ్వంపేట్ మండలం యుత్ కాంగ్రెస్ అధ్యక్షులు మన్నె శ్రీనివాస్ ముదిరాజ్,ఉపాధ్యక్షులు నర్సింహ చారి,మహేష్,ఎస్టీ సెల్ అధ్యక్షులు తిరుపతి, ఎన్ ఎస్ యు ఐఅధ్యక్షులు ప్రశాంత్ మండల కాంగ్రెస్ నాయకులుతదితరులు పాల్గొన్నారు.

## స్వేచ్ఛాయుత ప్రజాపాలన కాంగ్రెస్ తోనే సాధ్యం

### జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి సురేష్ షేట్కార్ ను భారీ మెజార్టీతో గెలిపించడి :

### రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ




అక్షర విజేత , వట్పల్లి, అందోల్ :–

సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండల కేంద్రంలోని ఆర్ఎస్ గార్డెన్ లో ఆందోల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యువత విస్తృతస్థాయి సమావేశం గురువారం జరిగింది. యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్యూ ఐ, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా వారియర్స్ తో జరిగిన సమావేశంలో కేరళ రాష్ట్రంలోని కేసర్ గోడ్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎంపీ రాజ్ మోహన్, జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ కుమార్ షేట్కార్, అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ రాష్ట్రంలో గత 10 ఏండ్ల కుటుంబ పాలన పోవడానికి యువజన కాంగ్రెస్ కార్యకర్తలు సుదీర్ఘ పోరాటం చేశారన్నారు. రాష్ట్రంలో స్వేచ్ఛాయుత ప్రజాపాలనకు కాంగ్రెస్ పార్టీ శ్రీకారం చుట్టిందన్నారు.సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇచ్చిన వాగ్దానాలను, 6 గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేస్తామన్నారు. పాలన చేపట్టిన 4 నెలల్లోనే 5 గ్యారెంటీలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు. నిరుద్యోగ యువకులకు జాబ్ క్యాలెండర్ ను, ఇండ్ల స్థలాలను మంజూరు చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే ఆందోల్ నియోజకవర్గంలో సుమారు 500 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశామన్నారు. వట్పల్లిలో పెద్ద ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేశామన్నారు. వట్పల్లిని వ్యాపార కేంద్రంగా అభివృద్ధి చేయడానికి ప్రణాళికలను రూపొందిస్తున్నామన్నారు. 11 కోట్లతో వట్పల్లిలోని మార్కెట్ ను అభివృద్ధి చేస్తున్నామన్నారు. గత పది ఏళ్లలో నిర్లక్ష్యం చేసిన రోడ్లను నూతనంగా నిర్మించడానికి ఇప్పటికే టెండర్లనుపిలిచామన్నారు. త్వరలో రోడ్ల నిర్మాణం చేపడతామన్నారు. ఆందోల్నియోజకవర్గంలోని జోగిపేటలో 55 కోట్ల రూపాయలతో నర్సింగ్కళాశాలను నిర్మిస్తున్నామన్నారు. జోగిపేటను వాణిజ్యపరంగా అభివృద్ధి చేయడానికి ప్రణాళికలను రూపొందిస్తున్నామన్నారు. వచ్చే నాలుగు నెలల్లో స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయని, గత 10 సంవత్సరాలలో కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలను గుర్తించి అవకాశం కల్పిస్తామన్నారు. కార్యకర్తలు లేనిదే పార్టీలు లేవన్నారు. తెలంగాణ మాదిరిగా కేంద్రంలో పదేళ్ల పాలనను ప్రజలు మార్పు కోరుతున్నారన్నారు. నియోజకవర్గంలో త్వరలో షుగర్ ఫ్యాక్టరీ ఏర్పాటు కాబోతుందన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ , ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. రాజకీయాల్లో కార్యకర్తలు, యువత పాత్ర ఎంతో గొప్పదన్నారు.ఆందోల్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ యువత విస్తృత స్థాయి సమావేశంలో నియోజకవర్గ ముఖ్య నాయకులు రాజేంద్ర పటేల్, మున్నురు కిషన్, సంగమేశ్వర్ పటేల్, అంజయ్య, శేషారెడ్డి, దిగంబర్, రమేష్ జోషి, సుభాష్ రావు, జగన్మోహన్ రెడ్డి, నరసింహులు, శివరాజ్, యూత్ ప్రెసిడెంట్ ప్రవీణ్, శ్రీకాంత్, మహేష్, పెద్దపట్ల వినయ్ కుమార్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్, సంగమేశ్వర్ గౌడ్, రాజు, మల్లేశం, శ్రీకాంత్ రెడ్డి, బసవరాజ్, మల్లారెడ్డి, మహేష్ రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ నాయకులు అవినాష్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, ఖాజా బాయ్, బన్నీ, సోషల్ మీడియా వారియర్స్ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎస్ ఎస్ సీ 10 జి పీ ఏ, ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఘనంగా సన్మానం



అక్షరవిజేత, దేవరకొండ

దేవరకొండ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎస్ ఎస్ సీ ఫలితాలలో 10 జి పీ ఏ సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు, ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన వారికి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్, పిఎసిఎస్ తిమ్మాపురం చైర్మన్ కొండ్ర శ్రీశైలం యాదవ్, స్థానిక కౌన్సిలర్ కొండ్ర మల్లేశ్వరి పాల్గొని అత్యంత ప్రతిభావంతులైన విద్యార్థిని, విద్యార్థులను శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వెనకబడ్డ ప్రాంతంలో మధ్యతరగతి నిరుపేద కుటుంబాల నుంచి వచ్చి సాధారణ మైనటువంటి స్కూల్లో కళాశాలలో చదివి రాష్ట్రస్థాయిలో అత్యున్నత ప్రతిభ కనపరచడం గర్వకారణం అని కొనియాడారు.ముందు ముందు అనేక ఉన్నత చదువులు చదివి సమాజానికి,సంఘానికి, సమాజ శ్రేయస్సుకు, తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చి సంఘానికి, సమాజానికి ప్రతిభావంతులుగా పేరుగాంచాలని కొనియాడారు. ఇంటర్మీడియట్ విద్యార్థిని, విద్యార్థులు సన్మానం పొందిన వారిలో టి. హఫసా తబస్సుమ్ 982/1000 ( బైపిసి), వి. శ్రీ వసుద 962/1000(ఎంపీసీ), కె. తనుశ్రీ 843/1000(ఎం ఈ సీ)భవిత కాలేజ్,పీ.పూజిత 975/1000(సి ఎస్సీ) ఏ. మేఘన 944/1000(ఎంపీసీ), టి. శ్రావణి 941/1000(హెచ్ ఈ సి), జి.శివాని 927/1000(ఓ ఏ) ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల,10 జి పీ ఏ సన్మాన గ్రహీతలు ఏ. రిషిత టి ఎస్ డబ్లూ ఆర్ ఎస్ జే జి కొండమల్లేపల్లి, జి. మనస్విని, వేణు గుండబోయిన ఎస్ పి ఆర్దేవరకొండ, అయేషా సిద్ధిఖ,అయేషా అంజూమ్, పి.అక్షయ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ దేవరకొండ,ఎన్. నక్షత్ర రాథోడ్ బ్రిలియంట్ దేవరకొండ,కె.కావేరి, ఎన్. సోనియా, యం. సౌందర్య, ఎస్. స్పందన టి టీ డబ్లు యు అర్ జే సి జి సి ఓ ఈ దేవరకొండ, ఎన్. జీవన్ జడ్పీహెచ్ఎస్ స్కూల్ బాయ్స్ దేవరకొండ, ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు చోల్లేటి భాస్కరాచారి, రాచమల్ల నాగయ్య, ఎన్ వి టి, కూరెళ్ళ కృష్ణమాచారి, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం లింగయ్య, అంకం చంద్రమౌళి, యేకుల సురేష్, బుచ్చయ్య, ఇరగదిండ్ల కృష్ణ,కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ సీ.రాజ్ కుమార్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్, కళాశాల పాఠశాల సిబ్బంది, పేరెంట్స్, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు

## రైతు బిడ్డ జీవన్ రెడ్డిని గెలిపించాలి ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్




అక్షర విజేత, నిజామాబాద్ సిటి : రైతు బిడ్డ జీవన్ రెడ్డిని భారీ మెజారిటితో పార్లమెంట్ సభ్యునిగా గెలిపించాలని ఎమ్మెల్సీ మహేష్ కమార్ గౌడ్ అన్నారు. గురువారం నగరంలోని విజయ మున్నూరు కాపు కళ్యణ మండపంలో మున్నురుకాపూ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలు ఐక్యంగా ఉండాలని, బిజెపి అధికారంలోకి వస్తే బీసీల రిజర్వేషన్లు తొలగించే ప్రమాదం ఉందని అన్నారు. ఆర్ఎస్ఎస్ చీఫ్ భగవత్ మూడేళ్ల క్రితం పునాలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ రిజర్వేషన్లు సమీక్షించాలని అన్నారని గుర్తుచేశారు. అన్ని వర్గాలు సమానత్వం కోసం ఏర్పాటు చేసిన రిజర్వేషన్లు తొలగించేందుకు బిజెపి కుట్ర పన్నుతోందన్నారు. జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు అమలు చేయాలనే సంకల్పంతో రాహుల్ గాంధీ కులగణన చేపట్టాలని చూస్తే, బీజేపీ అడ్డుపడుతుందన్నారు. రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితేనే రిజర్వేషన్లు కొనసాగుతాయని, బీసీలంత ఐక్యంగా ఉండి రిజర్వేషన్లు కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి పాలనలో ఉచితంగా మహిళలకు బస్సు సౌకర్యం కల్పించామని, గృహ అవసరాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని, 10లక్షల వరకు ఉచిత వైద్య సదుపాయం కల్పించామన్నారు. స్వయంగా వ్యవసాయం చేసే రైతుబిడ్డ జీవన్ రెడ్డి అని, ప్రజలు ఆలోచించి కాంగ్రెస్ పార్టీ సంక్షేమం ఆలోచన విధానం చూసి జీవన్ రెడ్డికి ఓటు వేసి, ఎంపిగా గెలిపించాలని ఆయన కోరారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి మాట్లాడుతూ 2004 లో ఉన్న మద్దతు ధర 450 నుండి 2014 వరకు 1350 కి మూడు రేట్లు పెంచాం. బిజెపి పదేళ్ల పాలనా కాలంలో 1350 నుండి 2200 మాత్రమే కనీసం రెట్టింపు కూడా చేయలేదు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని చెప్పిన మోడీ ఎరువుల ధరలు పెంచి పెట్టుబడి రెట్టింపు చేశారు. యూరియా సంచి 50 కిలోల నుండి 45 కిలోలకు తగ్గించి ధరలు పెంచారని విమర్శించారు. పెట్రోల్ డీజిల్ ధరలు పెరగడంతో రైతులపై తీవ్ర భారం పడుతుంది. అప్పుల్లో కూరుకు పోతున్న రైతులను రుణ విక్తులను చేసేందుకు రుణమాఫీ చేయాల్సిన అవసరం ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వం 2008లో ఏక మొత్తంగా రుణమాఫీ చేశామని గుర్తు చేశారు. మోడీ రైతులకు రుణమాఫీ చేయాలంటే సాధ్యం కాదంటారని, అంబానీ ఆదాని వంటి బడా వ్యాపారవేత్తలకు లక్షల కోట్ల రుణ మాఫీ చేశారు. ప్రభుత్వమే బ్యాంకులకు పూచికతుగా ఉండి ఖరీఫ్ పంట నాటికి కొత్త రుణాలు అందిస్తామన్నారు.

## హరితహారం కల్లా నర్సరీలో చెట్లను సిద్ధం చేయాలి.

### ఎంపీడీవో వెంకయ్య గౌడ్.





అక్షరవిజేత, శంకర్ పల్లి

శంకర్ పల్లి మండల ఆలయంలో పంచాయతీ కార్యదర్శులు, ప్లాంటేషన్, ఉపాధి హామీ సిబ్బందులకి నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకయ్య మాట్లాడుతూ అన్ని గ్రామాలలో గల నర్సరీలను 100శాతం మొక్కలను పెంచే విధంగా చూడాలని రాబోయే హరితహారం లో వివిధ రకాల మొక్కలు వచ్చే విధంగా ప్రతిరోజు మొక్కలకు రెండుసార్లు నీరు అందేలా చూడాలని, షిప్పింగ్, గ్రీకింగ్ చేయాలని పిచ్చి మొక్కలను ఎప్పటికప్పుడు తొలగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో నాగభూషణం, ప్లాంటేషన్ సూపర్వైజర్ రామచందర్, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.





## బిజెపి అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు అవుతాయి
## ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ




అక్షర విజేత, నిజామాబాద్ సిటి : బిజెపి అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు అవుతాయని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ పేర్కొన్నారు. గురువారం నిజామాబాద్ మున్నూరు కాపు సంఘంలో, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ భరోసా సమ్మేళనం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా షబ్బీర్అలీ మాట్లాడుతూ రిజర్వేషన్ల రద్దైతే దళితులు పెద్ద మొత్తంలో నష్టపోతారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడే మల్లికార్జున ఖర్గే, దళితుడు మాదిగల ఆగ్రహం చవిచూస్తే ఏ రాజకీ పార్టీకైన అధికారం పగటికలే అవుతుందని అన్నారు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ హయాంలోనే దళితులకు గుర్తింపు లభించిందని, కాంగ్రెస్ పార్టీ దళితుల అభ్యున్నతికి పనిచేస్తుందన్నారు. దళితుల ఓట్ల కోసం బిజెపి నాటకమాడుతుందని, దళితులు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారని, వారికి పూర్తి అన్యాయం జరుగుతుందన్నారు. డాక్టర్ అంబేద్కర్ అంటరాని జాతులన్నీ ఐక్యతతో ఉండాలని, కలిసి పోరాటాలు చేసి ఎస్సి కులాలు విచ్ఛిన్నం కాకుండా చూడాలన్నారు. దళిత జాతి రాజకీయ అధికారంలోకి వస్తే మనువాదులు జీర్ణించుకోలేకపోతున్నారని, ఈ రోజుల్లో కూడా దళిత రాష్ట్రపతిని గుడిలో కూడా రానివ్వకుండా అవమాన పరిచిన బిజెపి, ఇప్పుడు దళితులకు ఏం న్యాయం చేస్తుందని ఆయన ప్రశ్నించారు. ప్రస్తుతం తెలంగాణ ఎన్నికల్లో మాదిగ ఓటు బ్యాంకును రాబట్టుకోవడం కోసం బీజేపీ పార్టీ ప్రధాని నరేంద్ర మోడీ ఎన్ని కుట్రలు చేసినా, దళితులు కాంగ్రెస్ తోనే ఉంటారని అన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని రూపుమాపాలని చూస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, మాజీ ఎమ్మెల్సీ రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఇంటింటి ప్రచారం



అక్షర విజేత కొండపాక

గజ్వేల్ నియోజకవర్గం కొండపాక మండల%శీ%లోని విశ్వనాథ్ పల్లి బీరవీంద్ర నగర్ దుద్దెడ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది మెదక్ ఎంపీ అభ్యర్థి పి వెంకట్రాంరెడ్డి ని ఎన్నికల్లో భారీ మెజార్టీ తో గెలిపిస్తామని ఏ ఇంటికి పోయినా ఏ గల్లికి పోయిన ఇదే మాట .కెసిఆర్ తెలంగాణకు శ్రీరామరక్ష కారు గుర్తుకే మన ఓటు అంటూ చెప్పారు ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ రోజా రాధాకృష్ణ శర్మ మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ఇంటింటి ప్రచారంలో భాగంగా కొండపాక మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నూనె కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచారంలో అనంతుల ప్రశాంత్, రాగల దుర్గయ్య, బొద్దుల కనకయ్య గోనె శ్రీనివాసు మంచాల శ్రీనివాసు కోడల మల్లేశం చిలుముల రాము, బాలాజీ, పెద్ద అంకుల్ శ్రీనివాస్ పిల్లి నాగులు దోమల ఎల్లం వివిధ గ్రామాల మాజీసర్పంచులు ఎంపీటీసీలు గ్రామ శాఖ అధ్యక్షులుసీనియర్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనిప్రచారం నిర్వహించడం జరిగింది

## ఉచిత కరాటే శిక్షణ ప్రతి విద్యార్థికి అవసరం
## జిద్దిపేట జిల్లా కరాటే అధ్యక్షుడు రాచకొండ ఆంజనేయులు

అక్షరవిజేత గజ్వేల్ :-

జగదేవపూర్ యువజన క్రీడా సాధికార సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వేసవి కరాటే శిక్షణ శిబిరం ప్రారంభించడం జరిగింది అని గురువారం నాడు సిద్దిపేట జిల్లా కరాటే అధ్యక్షుడు రాచకొండ ఆంజనేయులు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జగదేవపూర్ మండల కేంద్రంలో ని బీఎస్ ఎన్ నెల్ ప్రాంగణంలో యూత్ మరియు స్పోర్ట్స్ ఆధ్వర్యంలో వేసవి కరాటే శిక్షణ శిబిరంచడం జరిగింది అని తెలిపారు. కరాటే శిక్షణ మే 2 నుండి మే 31 వరకు ప్రతిరోజు ఉదయం 6 నుండి 8 గంటల వరకు శిక్షణ ఇవ్వబడుతుంది అని తెలిపారు .ఈ యొక్క ఉచిత శిక్షణ శిబిరాన్ని జగదేవపూర్ మండల మరియు పరిసర ప్రాంతాల గ్రామ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి అని తెలిపారు. ఈ శిబిరంలో 14 సంవత్సరాల లోపు బాల బాలికలు పాల్గొనవచ్చు అని అన్నారు. శిక్షణ ప్రతి విద్యార్థికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది కాబట్టి తల్లిదండ్రులు విద్యార్థులను శిక్షణకు పంపించి ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రానగర్ లో కాంగ్రెస్ పార్టీ ప్రచార పర్వం

**హస్తం గుర్తుకు ఓటు వేసి రంజిత్ రెడ్డి ని గెలిపించాలి**

**నాగరాజు, దొడ్ల బుచ్చయ్య**



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

ఆరు గ్యారెంటీ హామీలను కాంగ్రెస్ పార్టీ తు.చ. తప్పకుండా అమలు పరుస్తుందని కాంగ్రెస్ పార్టీ నాయకుడు నాగరాజు, దొడ్ల బుచ్చయ్య, సంయుక్తంగా తెలిపారు. గురువారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోన ఇంద్రానగర్ లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అర్థ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని గెలిపించాలని గడపగడపకు తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. కుల మతాలకు అతీతంగా అందరికీ న్యాయం చేసే ఏకైక పార్టీ అని వారు కొనియాడారు. ప్రతి ఒక్కరు హస్తం గుర్తుకు ఓటు వేసి చేవెళ్ల ఎంపీ అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డిని ఆశీర్వదించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీ అని, ప్రతి ఒక్కరిని అక్కున చేర్చుకునే వాటిని గెలిపించాలని అన్నారు ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి, చిగుళ్లపల్లి రమేష్ కుమార్,యాదగిరి, కావలి వసంత కుమార్, చాపల శ్రీనివాస్, యాదగిరి, విజయ్ కుమార్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాన్స్, కరాటే ఉచిత సమ్మర్ క్యాంపులు ప్రారంభం




అక్షరవిజేత, దేవరకొండ

దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనము నందు ఉదయం 11 గంటలకు ఉచిత సమ్మర్ క్యాంపు లను అధ్యక్షుడు ఎన్విటి, నెలవలపల్లి మాజీ సర్పంచి శ్రీనివాస్ రెడ్డి, లీగల్ అడ్వైజర్ ఉమా మహేష్,పీజే శాంసన్ మరియు సభ్యులతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ కళాకారులకు క్రీడాకారులకు ఎప్పుడు అండగా ఉంటుందని. సమాజ సేవలో ముందుంటుందని ఈ సందర్భంగా వారు చెబుతూ విద్యార్థులు మానసికంగా శారీరకంగా దృఢంగా ఉండాలంటే క్రీడలు ఎంతో అవసరమని, అలాగే ముఖ్యంగా ఆడపిల్లలకు ఆత్మ రక్షణ కోసం సెల్ఫ్ డిఫెన్స్ మార్షల్ ఆర్ట్స్ కరాటే నేర్చుకోవాల్సిన అవసరం ఎంతగానో ఉన్నదని, ఈ సందర్భంగా వారు అన్నారు. ఈరోజు దాదాపు డాన్స్ లో కరాటంలో కలిపి 80 నుంచి 90 మంది విద్యార్థులు జాయిన్ కావడం జరిగిందని తెలియజేశారు. నెల్వలపల్లి మాజీ సర్పంచి శ్రీనివాస్ రెడ్డి కరాటే కిట్టుకు 10,వేల 116 రూపాయలు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాళ్ళ శ్రీధర్ గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్, రాపోలు నిరంజన్, పంతుల నాయక్, తాళ్ల సురేష్, రాజ్ కుమార్ రెడ్డి, ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు భాస్కర్, వస్కుల కృష్ణయ్య, సలేశ్వర్ యాదవ్, రంజాన్ బేగ్, శేఖర్, జి శేఖర్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, త్రివేణి, కరాటే మాస్టర్ శ్రీను, డాన్స్ మాస్టర్ జగన్, హనుమంతు సాయి, ప్రసన్న, బాలాజీ, పవన్, సైదులు, రాజు, రఫీ, క్రీడాకారులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీతోనే అన్ని కులాలకు సమన్యాయం
## -ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ



అక్షర విజేత, నిజామాబాద్ సిటి : కాంగ్రెస్ పార్టీతోనే అన్ని కులాలకు సమన్యాయం జరుగుతుందని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ పేర్కొన్నారు. గురువారం నగరంలోని సిఎస్ఐ చర్చిలో తెలంగాణ యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తోనే మైనార్టీలకు భద్రత అని, బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు చేసి మైనార్టీలను ఇబ్బందులకు గురిచేస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అన్ని కులాలకు సమన్యాయం మీరు కలిసికట్టుగా కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపి నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి జీవన్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం కోఆర్డినేటర్ అనిల్ థామస్ తదితరులు పాల్గొన్నారు.

## బిడి కార్మికుల బతుకు పోరాటంపై కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక శ్రద్ధ
## ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

అక్షర విజేత, నిజామాబాద్ సిటి : బిడి కార్మికుల బతుకు పోరాటంపై కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక శ్రద్ధ ఉందని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు. నగరంలోని మున్నూరు కాపు సంఘం ప్రగతి నగర్ లో గురువారం బీడీ కార్మికులతో బీడీ కార్మికుల పేదరికం, ఆరోగ్య పరిస్థితి వారి ఉపాధిపై బీడీ కార్మికులతో చర్చించడం జరిగింది సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ బీడీలు చుట్టే కుటుంబాలపై జరిపిన అధ్యయనం ప్రకారం, పేద వేతనాలు, మధ్యవర్తుల దోపిడీ, సామాజిక భద్రత లేకపోవడం, ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం ఉన్నప్పటికీ, ప్రత్యామ్నాయం లేనందున కార్మికులు ఈ అనధికారిక పరిశ్రమలో కొనసాగుతున్నారని అన్నారు. గృహ ఆదాయాన్ని పెంపొందించడానికి బీడీ రోలింగ్పై ఆధారపడిన వేలాది మంది కార్మికులకు, ప్రధానంగా మహిళలకు జీవనోపాధిగా మారిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏడు లక్షల బీడీ కార్మికులు 14 బీడీ పరిశ్రమల ద్వారా ఉపాధి పొందుతున్నారని, కనీసం బీడీ కార్మికులకు ఈ జిల్లాలో ఈఎస్ఐ ఆసుపత్రి కూడా లేదు కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే మొట్టమొదటిగా వారికి ఈఎస్ఐ ఆసుపత్రి సౌకర్యం కామారెడ్డి జిల్లాలో కల్పిస్తాం. మోడీ ప్రభుత్వం బీడీ పై 28 శాతం జీఎస్టీ పెట్టి సగం బీడీ వ్యవస్థను చంపడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో తీర్మానం చేసి బీడీ రోలింగ్ వ్యవస్థను రద్దు చేసి పూర్తిగా చంపే ప్రయత్నం చేస్తే కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష పార్టీలన్నీ ఏకం చేసి ఇప్పటికైతే బీడీ వ్యవస్థను రద్దు కాకుండా ఆపగలిగాం బీడీ కార్మికుల పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందన్నారు. బీడీ కట్టలపై పుర్రె గుర్తు ముద్రణ చాలా రోజుల పాటు సంక్షోభాన్ని సృష్టించగా జీఎస్టీ విధింపుతో పరిస్థితి మరింత విషమించింది. ప్రతిరోజు 19 గంటలు బీడీలు చుట్టడం కోసం కష్టపడుతున్న బీడీ కార్మికులకు ప్రస్తుతం ఏ రోజు కూడా కడుపు నిండా తిండి లేని పరిస్థితి నెలకొంది. పొగాకు ఉత్పత్తులతో పనులవల్ల బీడీ కార్మికులు రక్తహీనత, నరాల బలహీనత, క్యాన్సర్, క్షయ, శ్వాసకోశ వ్యాధుల బారిన పడుతున్నారు. బీడీ కార్మికుల బ్రతుకు భరోసా కల్పించాలి. ఒక తెలంగాణ రాష్ట్రంలోని బీడీ పరిశ్రమ నుంచి ఏటా రు.100 కోట్లు సెస్ రూపంలో కేంద్ర ప్రభుత్వం వసూలు చేస్తున్నది. కానీ కార్మికులు కష్టాల్లో ఉంటే ఆదుకునేందుకు ఎలాంటి పథకాలు లేవు. బీడీ కార్మికుల కోసం కేంద్రం కూడా జీవన భృతి కల్పించాలి. బీడీలు చేస్తున్న కార్మికులందరికీ పీఎఫ్ కార్డులు ఇవ్వాలి. కనీస వేతన చట్టం అమలు చేసి బీడీ కార్మికుల వేతనాలు పెంచాలి. నెలలో 25 రోజులు బీడీ కార్మికులకు ఉపాధి లభించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద బీడీ కార్మికులందరికీ పక్కాగృహాలు కట్టించాలి. వారి ఆరోగ్య సంక్షేమం కోసం ప్రతి మండలం వారిగా ఈఎస్ఐ ఆసుపత్రులను కట్టిస్తం బీడీ కార్మికులందరికీ హెల్త్ కార్డులు ఇవ్వాలి. నెలకోసారి ప్రతి బీడీ కారా?నాల్లో బీడీ కార్మికులందరికీ హెల్త్ క్యాంపులు నిర్వహించాలి. బీడీలు చుట్టి చుట్టి చేతులు పడిపోతున్న బీడీ కార్మికుల బ్రతుకుల్లో సమగ్ర పథకాలు, సమర్థ కార్యాచరణ ద్వారా పాలకులు బ్రతుకు భరోసా కల్పించాలి. ఇదే సమస్యను భారత్ జోడోయాత్రలో బీడీ కార్మికులను. రాహుల్ గాంధీ గారితో కలిపిస్తే వారి సమస్యలు విని చలించి పోయారు వారితో కలిసి కూర్చుని బీడీ రోలింగ్ చేసే ప్రయత్నం చేశారు వారికి భరోసా ఇచ్చారు కాంగ్రెస్ పార్టీ వస్తే జిఎస్టి వెత్తేసి మీకు ఉపాధి భరోసా కల్పిస్తామన్నారు.

## కాంగ్రెస్ పథకాలు నచ్చి కాంగ్రెస్ లో చేరిన పలు కుల సంఘాల నాయకులు



అక్షర విజేత,చొప్పదండి: చొప్పదండి మండలంలోని దేశాయిపేట గ్రామంలో పలువురు కుల సంఘాల నాయకులు స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో చేరినారు . ఇందులో గౌడ సంఘం వైస్ ప్రెసిడెంట్ పాకాల మల్లేశం గౌడ్ డైరెక్టర్ వడ్లకొండ కొమురయ్య గౌడ్ మాజీ డైరెక్టర్ పెరుమాండ్ల రాములు గౌడ్,, మున్నూరు కాపు సంఘ నాయకులు పూరెల్ల రవీందర్, సింగిరెడ్డి ప్రకాశ్ రెడ్డి, అలాగే పద్మశాలి సంఘం నాయకులు మోర చంద్రయ్య,, దేశాయిపేట గ్రామ యువకులు పెరుమండ్ల శీను ,పెరుమండ్ల పవన్, జక్కుల మహిపాల్, పచ్చిమట్ల వెంకటేష్, సుద్దాల గణేష్, పాకాల మల్లేశం, పాకాల రవి, సుద్దాల సాయికిరణ్, కందుల రాజు, తో పలువురు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి,, కాంగ్రెస్ మండల నాయకుడు పాకాల మోహన్ గౌడ్,, పార్టీ గ్రామ శాఖ నాయకుడు కనకం కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు

## తనిఖీల్లో భారీగా నగదు పట్టివేత



అక్షర విజేత, నిజామాబాద్ క్రైం : నగరంలోని ఒకటవ టౌన్ పరిధిలో గల గంజి మార్కెట్ వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా గురువారం సాయంత్రం నేతి శ్రావణ్ వద్ద 4లక్షల రూపాయలు ఏలాంటి ఆదారాలు, పత్రాలు చూపనందున స్వాదీనం చేసుకునట్లు ఎస్.హెచ్.ఓ విజయ్ బాబు తెలిపారు.